RNI Reg-No. APTEL/2002/07373

Postal Registration No.VJ/215/2025-27

# నేటి మనదేశమ్

NETIMANADESAM TELUGU DAILY

తెలుగు దినపత్రిక

Simultaneously published from Vijayawada, Visakhapatnam, Tirupati & Hyderabad

సంపుటి :24 Vol. No.24 సంచిక : 158 Issue No. 158 విజయవాడ Vijayawada సంపాదకులు: కె.ఎస్.రంగశాయి: శనివారం 06-06-2026 Saturday, June 06 2026 పేజీలు : 8 Pages: 8 వెల: రూ.1-00 Price Rs.1-00

## మెగా డీఎస్సీలో ఎక్కడా నిబంధనలు ఉల్లంఘించలేదు

ఏపీ అధికారులు



**అమరావతి, జూన్ 5 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** మెగా డీఎస్సీని పారదర్శకంగా నిర్వహిం చామని ఏపీ ప్రభుత్వ అధికారులు స్పష్టం చేశారు. డీఎస్సీ నియామకాలపై మిగతా 2లో..

## తిరుమలలో మొక్క నాటిన కేంద్రమంత్రి

శ్రీవారిని దర్శించుకున్న పీయూష్ గోయల్



**తిరుమల, జూన్ 5 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో భాగంగా తిరుమలలోని శ్రీకృష్ణ అతిథి గృహం వద్ద కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ మొక్క నాటారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. శ్రీవారి దర్శనం అద్భుతంగా జరిగిందన్నారు. ప్రతి ఏటా జూన్ మాసంలో పుట్టినరోజు సందర్భంగా స్వామి వారిని దర్శించుకొని ఆశీస్సులు పొందుతున్నట్లు తెలిపారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం నాడు తన తల్లి పేరిట తిరుమలలో మొక్క నాటడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆదేశాల మేరకు నేడు ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలని పిలుపునిచ్చారు. చిన్న పిల్లలు కూడా తమ తల్లి పేరిట ఒక మొక్క నాటాలన్నారు. తిరుమలలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ సెంటర్ అద్భుతంగా ఉందని కేంద్ర మంత్రి కొనియాడారు. దర్శన గణంకాలతో పాటు తిరుమలలో టీటీడీ భక్తులకు కల్పిస్తున్న అన్ని సౌకర్యాలను ఇక్కడి నుంచే పర్యవేక్షించడం అద్భుతమన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి మిగతా 2లో..





## సీ-ఫుడ్ ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ రెండో స్థానం

- ఏటా 197 లక్షల మెట్రిక్ టన్నుల సీ-ఫుడ్ ఉత్పత్తి
- బ్లూ ఎకానమీ పెరిగితే దేశ ప్రగతికి దోహదపడుతుంది
- సముద్ర ఉత్పత్తులకు కేంద్రం సహకారం ఉండాలి
- నేషనల్ సీఫుడ్ ఎక్స్‌పోర్ట్స్ వర్క్‌షాపులో సిఎం చంద్రబాబు

**విశాఖపట్టణం, జూన్ 5 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** భారతదేశంలో సీ-ఫుడ్ ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ రెండో స్థానంలో ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. ప్రతి ఏటా 197 లక్షల మెట్రిక్ టన్నుల సీ-ఫుడ్ ఏపీ నుంచి ఉత్పత్తి అవుతోందని పేర్కొన్నారు. ఏపీలో బ్లూ ఎకానమీ పెరిగితే దేశ ప్రగతికి దోహదపడుతుందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. విశాఖలో సీ-ఫుడ్ ఎగుమతుల జాతీయ వర్క్‌షాప్ ఘనంగా ప్రారంభ మైంది. సీఎం చంద్రబాబు నాయుడు మిగతా 2లో..

## భాజపాకు అన్నామలై గుడ్‌బై

రాజీనామాకు ఆమోదం



**న్యూఢిల్లీ, జూన్ 5 (ఆర్ఎన్ఎ):** ఇటీవలే అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన తమిళనాడులో రాజకీయాలు మరోసారి రసవత్తరంగా మారాయి. ఈ రాష్ట్ర భాజపా మాజీ అధ్యక్షుడు కె.అన్నామలై పార్టీని వీడారు. పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఆయన రాజీనామాను భాజపా జాతీయాధ్యక్షుడు నితిన్ నబిన్ శుక్రవారం ఆమోదించారు. కొత్త పార్టీ ఏర్పాటు దిశగా అన్నామలై ప్రయత్నాలు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. 'తమిళగ మక్కల్ కళగం' లేదా 'తమిళగ మక్కల్ కట్చి' అనే పేరుతో పార్టీని స్థాపించే మిగతా 2లో..

## మేం అధికారంలో ఉన్నప్పుడు పేపర్ లీక్‌లు జరగలేదే?


ఆప్ అధినేత, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్



**న్యూఢిల్లీ, జూన్ 5 (ఆర్ఎన్ఎ):** దేశంలో తరచూ తలెత్తుతున్న ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారాలపై ఆప్ అధినేత, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ మరోసారి మండిపడ్డారు. ప్రశ్నాపత్రాల లీక్ వెనుక బిలియన్ల విలువ చేసే వ్యాపారాలు నడుస్తున్నాయని.. ఇందులో చాలా పెద్ద వ్యక్తుల హస్తం ఉందని ఆరోపించారు. భాజపా అధికారంలో ఉన్న రాష్ట్రాల్లోనే మిగతా 2లో..

## ధరిత్రి రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

తల్లి పేరుతో ఒక్కొక్కరు ఓ మొక్క నాటాలి: మూలపాడు పార్క్‌లో మొక్క నాటిన పవన్



**అమరావతి, జూన్ 5 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ధరిత్రి రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. మనం నాటే ప్రతి మొక్క మహావృక్షం కావాలని ఆయన ఆకాంక్షించారు. శుక్రవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా మూలపాడులోని బటర్‌ఫ్లై పార్క్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పవన్ కల్యాణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా తన తల్లి అంజనా దేవి పేరిట తెల్లపొణికి మొక్కను ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాటడం ద్వారా 2.5 కోట్ల సీడ్ బాల్స్ తయారీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. వర్షా కాలంలో రాష్ట్రమంతటా సీడ్ బాల్స్ చల్లడానికి మాస్టర్ ప్లాన్ సిద్ధం చేసినట్లు చెప్పారు. 'ఏక్ పేడ్ మా కే నామ్' థీమ్ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ తమ తల్లి పేరిట మొక్క నాటాల్సి ఉందన్నారు. ప్రతి చెట్టు వాతావరణ మార్పులపై రక్షణ కవచంగా నిలవాలని పేర్కొన్నారు. చెట్లు నాటడం ద్వారా రాష్ట్రాన్ని పచ్చగా మార్చి.. వాతావరణ మార్పుల నుంచి భూమిని కాపాడుకుందామని మానవాళికి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు.

## పర్యావరణ పరిక్షణ అందరి బాధ్యత

విజయవాడలో సైకిల్ తొక్కిన హోంమంత్రి



**విజయవాడ, జూన్ 5 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ప్రపంచ పర్యావరణ దినోత్సవం, నో వెహికల్ డే సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడితో సహా ప్రజా ప్రతినిధులు సైకిల్ తొక్కారు. అలానే రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత విజయవాడలో తన నివాసం నుంచి ఆటోనగర్ ఫైర్ స్టేషన్ వరకు సైకిల్ తొక్కారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. రోజూ ఓ గంట పాటు సైకిల్ తొక్కడం వల్ల ఓవైపు ఆరోగ్యం, మరోవైపు పర్యావరణం బాగుపడతాయని తెలిపారు. ప్రధాని పొదుపు మంత్రంలో భాగంగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దిశా నిర్దేశ మిగతా 2లో..

## యధాతథంగా ఆర్‌బిఐ కీలక వడ్డీరేట్లు

ద్రవ్యపరపతి విధానం ప్రకటించిన ఆర్‌బిఐ... రెపోరేటును యథాతథంగా కొనసాగిస్తూ నిర్ణయం

ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడి



**ముంబై, జూన్ 5 (ఆర్ఎన్ఎ):** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్‌బీఐ కీలక వడ్డీరేట్లను మరోసారి యథాతథంగా ఉంచింది. ఈ మేరకు ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాలను ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా శుక్రవారం వెల్లడించారు. ఈసారి రెపో రేటులో ఎలాంటి మార్పు లేదని, 5.25 శాతం వద్దే కొనసాగిస్తున్నట్లు తెలిపారు. కీలక వడ్డీరేట్లను ఆర్‌బీఐ సవరించకపోవడం వరుసగా ఇది మూడోసారి కావడం గమనార్హం. ఇంతకుముందు ఫిబ్రవరి, ఏప్రిల్ నెలల్లో జరిగిన ద్రవ్య పరపతి సమీక్షల్లోనూ రిజర్వ్ బ్యాంక్ వడ్డీరేట్లను మార్చకుండా ఇలాగే ఉంచింది. అంతర్జాతీయ మార్కెట్లో అస్థిరత, పశ్చిమాసియా సంక్షోభం కొనసాగుతున్న తరుణంలో దేశీయ ఆర్థిక వ్యవస్థను సురక్షితంగా మిగతా 2లో..

## భూకబ్జా కుట్రదారుడు బొల్లా బ్రహ్మనాయుడు అరెస్ట్

తమిళనాడు కాంచీపురంలో అరెస్ట్...హైదరాబాద్‌కు తరలింపు

వైకాపా నేతపై పలు సెక్షన్ల కింద కేసులు



**హైదరాబాద్, జూన్ 5 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** నగరంలో గండిపేట ప్రభుత్వ భూమి కబ్జా కుట్ర కేసులో ప్రధాన నిందితుడు వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడును పోలీసులు అరెస్ట్ చేశారు. తమిళనాడులోని కాంచీపురంలో అతడిని శుక్రవారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం మిగతా 2లో..

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం

విశాఖలో సైకిల్ తొక్కిన చంద్రబాబు... ఏయూ గ్రౌండ్స్ నుంచి నోవాటెల్ వరకు సైకిల్ సవారీ

ఆంధ్రా వర్సిటీలో మొక్కలు నాటిన బాబు



**విశాఖపట్నం, జూన్ 5 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా తెలుగుదేశం నేతలు ఉత్సాహంగా సైకిలెక్కారు. చంద్రబాబు సహా నేతలంతా సైకిల్ తొక్కి పర్యావరణాన్ని ప్రచారం చేశారు. విశాఖలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉత్సాహంగా సైకిల్ తొక్కారు. ఐదున్నర కిలో మీటర్ల దూరాన్ని 21 నిమిషాల 18 సెకండ్లలో చేరుకున్నారు. విశాఖ ఏయూ గ్రౌండ్స్ నుంచి నోవాటెల్ వరకు సీఎం సైకిల్ సవారీ చేశారు. త్రీ టౌన్ పోలీస్ స్టేషన్, పోలమాంబ గుడి, వాల్తేరు, బీచ్ రోడ్ మీదుగా నోవాటెల్‌కు ముఖ్యమంత్రి చేరుకున్నారు. ఎర్రటి ఎండ కాస్తున్నా ఉత్సాహంగా సైకిల్ తొక్కారు. సైకిల్ తొక్కుతూ ప్రజలకు అభివాదం చేసుకుంటూ సీఎం సైకిల్ ప్రయాణం సాగింది. సైకిల్ ర్యాలీలో సీఎం చంద్రబాబు వెంట జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక ప్రజలు ఉన్నారు. శ్రీకాకుళంలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, విజయవాడలో హోంమంత్రి అనిత కూడా సైకిలెక్కారు. విశాఖ ఏయూ గ్రౌండ్స్‌లో నిర్వహించిన ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయిలు

# తిరుమలలో మొక్క నాటిన కేంద్రమంత్రి

లోకేశ్ ఆదేశాలతో అత్యాధునాతన కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను100 రోజుల్లోనే టీటీడీ ఏర్పాటు చేయడం హర్షణీయమని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ పేర్కొన్నారు. ఈరోజు(శుక్రవారం) ఉదయం కేంద్ర మంత్రి తిరుమల శ్రీవారి అభిషేక సేవలో పాల్గొని స్వావి ఎవారిని దర్శించుకున్నారు.

# పర్యావరణంతో సంబంధం లేదని అనలేం



కాపాడొచ్చున్నారు. భవిష్యత్తులో వర్షాలు రాకుండా ఉండే పరిస్థితి ఏర్పడుతుందని.. అందరూ నీటిని ఆదా చేయాలని సూచించారు. బోర్లు వేస్తే నీరు వచ్చే పరిస్థితులు లేవన్నారు. ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని, ప్రతి ఇంట్లో మొక్కలు నాటుకోవాలని కోరారు. ప్లాలాస్టిక్‌ను నియంత్రించాలని అన్నారు. భూమిలో కలిసి పోయే వ్యర్థాలను వాడితే మంచిదని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్, హైదరాబాద్ కలెక్టర్ ప్రియాంక ఆలా, జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్, ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ అధికారులు పాల్గొన్నారు.

# భాజపాకు అన్నామలై గుడ్‌బై

అవకాశాలున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆయన 'వియ్ లీడర్స్' అనే ట్రస్టును నిర్వహిస్తున్నారు. దీన్ని మరింత విస్తరించి రాజకీయ ఉద్యమంగా మార్చే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. కర్ణాటక క్యాడర్ ఐపీఎస్ అధికారిగా ఉన్న అన్నామలై.. 2019లో ఉద్యోగానికి రాజీనామా చేసి, మోదీ పాలన స్ఫూర్తితో 2020లో భాజపాలో చేరారు. అప్పటినుంచి తమిళనాడులో పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా, అధ్యక్షుడిగా సేవలందించారు. పాదయాత్ర చేసి పార్టీ విస్తరణకు కృషి చేశారు. అయితే, ఇటీవల జరిగిన ఎన్నికల్లో భాజపా.. అన్నాడీఎంకేతో పొత్తు పెట్టుకున్న సంగతి తెలిసిందే. దీనిపై అన్నామలై అసంతృప్తి వ్యక్తంచేసినట్లు సమాచారం. ఈ క్రమంలోనే అసెంబ్లీ ఎన్నికల ముందు ఆయనను పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి తప్పించడం, ఎన్నికల్లో టికెట్ ఇవ్వకపోవడం రాజీనామాకు కారణమైనట్లు సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి.

# భూకబ్జా కుట్రదారుడు బొల్లా బ్రహ్మానాయుడు అరెస్ట్

అతడిని హైదరాబాద్ తీసుకువచ్చారు. నిందితుడిని పోలీసులు కోర్టులో హాజరుపర్చ నున్నారు. నార్సింగి పోలీసులు, సైబరాబాద్ ఈవోడబ్ల్యూ సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో బొల్లా బ్రహ్మానాయుడును అరెస్ట్ చేశారు. ఈ మేరకు సైబరాబాద్ పోలీసులు ఒక ప్రకటన విడుదల చేశారు. నకిలీ పత్రాల తయారీ, ఆర్థిక లావాదేవీలు, సంతకాల దుర్వినియోగం తోపాటు ఈ కేసులో ఇతర కుట్రదారుల పాత్రపై దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు పేర్కొన్నారు. హైదరాబాద్ గండిపేటలో సర్వే నెం.18లోని సుమారు10 ఎకరాల విలువైన ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు బ్రహ్మ నాయుడు కుట్రపన్నారు. అందుకోసం నకిలీ జీవోలు, తప్పుడు రెవెన్యూ రికార్డులు, నకిలీ ప్రభుత్వ పత్రాలు సృష్టించారు. ఈ విషయాన్ని గుర్తించిన తహసీల్దార్ నార్సింగ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో నార్సింగ్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నెం.990/2026గా కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఇప్పటికే నిందితులుగా ఉన్న రాధాకృష్ణ, డ్రైవర్ ప్రవీణ్ కుమార్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. బొల్లా బ్రహ్మానాయుడు, బొల్లా రమేష్, రాధాకృష్ణ, నిమ్మల కుటుంబ సభ్యులు కలిసి ఈ కుట్ర పన్నినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. ఈ భూమి కబ్జా కోసం రూ.12 కోట్ల మేర ఆర్థిక లావాదేవీలు జరిగినట్లు పోలీసులు గుర్తించారు. నిమ్మల కుటుంబానికి రూ.4 కోట్లు, రాధాకృష్ణకు రూ.4 కోట్లు, ఇతరులకు మరో రూ.4 కోట్లు చెల్లించినట్లు సమాచారం. నకిలీ పత్రాలు, ప్రభుత్వ అనుమతుల ద్వారా భూమిపై అక్రమ హక్కులు సృష్టించే ప్రయత్నం చేసినట్లు ఈ కేసు విచారణలో వెల్లడైంది. అయితే ఈ కేసులో ముందస్తు బెయిల్ కోసం బ్రహ్మానాయుడు హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసు తీవ్రతను పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు మధ్యంతర బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించింది. దీంతో బ్రహ్మానాయుడు తీవ్ర నిరాశ చెందారు. మరో వైపు భూమి వ్యవహారంలో తనపై కేసు నమోదు కావడంతో బ్రహ్మానాయుడు పరారీలో ఉన్నారు. అతడి కోసం పోలీస్ బృందాలు ముమ్మర గాలింపు చర్యలు చేపట్టాయి. చివరకు బ్రహ్మానాయుడు కాంచీపురంలో ఉన్నట్లు పోలీసులు గుర్తించి.. అతడిని అరెస్ట్ చేశారు.

# పర్యావరణ పరిక్షణ అందరి బాధ్యత

మేరకు ప్రతి శుక్రవారం నో వెహికల్ డే పాటిస్తున్నామని ఆమె వెల్లడించారు. 'సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్‌తో పాటు మంత్రులందరం కాన్వాయ్ వెహికల్‌లను తగ్గించాం. అవకాశం ఉంటే పోలీసులంతా ఒకే వెహికల్లో వెళ్లే యోచన కూడా చేస్తాం. పర్యావరణాన్ని రక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంటుంది. అందుకే ప్రజా ప్రతినిధులంతా బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ సైకిళ్లు తొక్కుతున్నాం' అని ఆమె తెలిపారు. పెట్రోల్, డీజిల్, బంగారం లాంటివి కొనుగోలు తగ్గించడం వల్ల విదేశీ మారక నిల్వలు పెరుగుతాయి. డాలర్‌తో రూపాయి విలువ తగ్గుతుంది. ఈ విషయాలను ప్రజలందరూ గమనించి పెట్రోల్, డీజిల్ వాడకాలు తగ్గించాలి. సైకిల్ తొక్కాలి అందరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి' అని హోం మంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు.

# సీ-ఫుడ్ ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ రెండో స్థానం

(మొదటి పేజీ తరువాయి)

జ్యోతి ప్రజ్వలన చేసి వర్క్‌షాప్‌ను ప్రారంభించారు. రాష్ట్రంలో అంతర్జాతీయ ప్రమాణాలతో ఆక్వా ఉత్పత్తుల నాణ్యతను పెంచుతామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. దేశంలోని మత్స్యసంపదలో 28 శాతం ఏపీ నుంచే వస్తోందని చెప్పారు. విశాఖపట్నంలో 'నేషనల్ సీఫుడ్ ఎక్స్‌పోర్ట్స్'పై నిర్వహించిన వర్క్‌షాప్‌లో కేంద్రమంత్రి పీయూష్ గోయల్‌తో కలిసి సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడారు. సముద్ర ఉత్పత్తుల ఎగుమతులను పెంచడమే లక్ష్యంగా పెట్టుకున్నాం. పదేళ్లలో 5 శాతం నుంచి 70 శాతం పెరుగుదల కనిపించింది. తక్కువ వ్యవధిలో ఎక్కువ ఉత్పత్తులను ఎగుమతి చేసే స్థాయికి వెళ్లాం. ఆక్వా ఉత్పత్తుల ఎగుమతిలో దేశంలో ఏపీదే అగ్రస్థానం. రొయ్యల ఉత్పత్తిలో 66 శాతం, సీఫుడ్ ఆదాయంలో 38 శాతం మన రాష్ట్రం నుంచే వస్తోంది. రాష్ట్రంలో ఆక్వా ఉత్పత్తులు పెరిగేందుకు కేంద్రం అండగా నిలబడాలి. రొయ్యల ఉత్పత్తి మరింత పెరిగేందుకు ఏపీ అన్నివిధాలా అనుకూలం. విశాఖపట్నం, భీమవరం, కాకినాడ, నెల్లూరు, కృష్ణపట్నం ప్రాంతాలు ఆక్వా ఉత్పత్తి కేంద్రాలుగా ఉన్నాయి. రైతులు పొలాల్లో తీసిన కుంటలు కూడా సంపద సృష్టిస్తున్నాయి. రాష్ట్రంలో పారిశ్రామికవేత్తలకు ఎప్పుడూ డోర్లు తెరిచే ఉంటాయి. వారు ఎప్పుడైనా నన్ను కలవొచ్చు.. ఫోన్ చేసి రావొచ్చని చంద్రబాబు అన్నారు. ఈ సందర్భంగా కాకినాడ పోర్టును



ఆధునికీకరణ చేస్తామని కేంద్ర మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ ప్రకటించడంపై ముఖ్యమంత్రి హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర మత్స్యశాఖ ప్రాంతీయ కార్యాలయానికి అవసరమైన స్థలాన్ని 15 రోజుల్లో ఇస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. 'భారతదేశంలో మొత్తం చేపల ఉత్పత్తిలో ఏపీ వాటా 28 శాతంగా, రొయ్యల ఉత్పత్తిలో 66 శాతంగా ఉంది. దేశ సముద్రపు ఆహార ఎగుమతుల్లో ఏపీ నుంచే కేంద్రానికి దాదాపు 38 శాతం ఆదాయం వస్తోంది. సంవత్సరానికి రూ.28,000 కోట్లకు పైగా సీ-ఫుడ్ ఎగుమతులు ఏపీ నుంచే జరుగుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందితే భారతదేశ సముద్ర ఆహార ఎగుమతులూ అభివృద్ధి చెందుతాయి. ఆక్వా రంగంలో ఏపీ ఆవిష్కరణలు చేస్తే భారతదేశ బ్లూ ఎకానమీ నిస్సందేహంగా ముందుకు సాగుతుంది. ప్రపంచవ్యాప్తంగా జరిగే సీ-ఫుడ్ బిజినెస్‌లో భారత్ వాటా కేవలం 5 శాతం మాత్రమే. ఈ రంగంలో దేశానికి పెద్దఎత్తున అవకాశాలు ఉన్నాయి. బ్లూ ఎకానమీ ద్వారా ఆర్థిక వృద్ధి సాధ్యం. నీరు ఉన్న చోట నాగరికతలు విలసిల్లుతాయి. ఏపీలో గోదావరి, కృష్ణ వంటి జీవనదులు ఉన్నాయి. భవిష్యత్ అంతా బ్లూ ఎకానమీదే' అని పేర్కొన్నారు. ఈగా, ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబుతో పాటు కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, చిరాగ్ పాశ్వాన్, రాజీవ్ రంజన్ సింగ్, మంత్రులు అచ్చెన్నాయుడు, డోలా బాల వీరాంజనేయస్వామి, ఎంపీ బీద మస్తాన్ రావు పాల్గొన్నారు.

# యధాతథంగా ఆర్‌బిఐ కీలక వడ్డీరేట్లు

(మొదటి పేజీ తరువాయి)

ఉంచేందుకే ఆర్‌బీఐ ఈ నిర్ణయం తీసుకున్నట్టు ప్రకటించింది. ఈసారి రెపో రేటులో ఎలాంటి మార్పు లేదని, 5.25 శాతం వద్దే కొనసాగిస్తు న్నట్లు తెలిపారు. కీలక వడ్డీరేట్లను ఆర్‌బీఐ సవరించకపోవడం వరుసగా ఇది మూడోసారి కావడం గమనార్హం. ఈ ఏడాది ఫిబ్రవరి, ఏప్రిల్‌లో జరిగిన సమీక్షల్లోనూ ఈ వడ్డీరేట్లను రిజర్వ్ బ్యాంక్ యధాతథంగా ఉంచిన సంగతి తెలిసిందే. అయితే, గతేడాది మాత్రం వీటిని పలుమార్లు సవరించింది. 2025 ఫిబ్రవరి, ఏప్రిల్‌లో కీలక వడ్డీ రేట్లను 25 బేసిస్ పాయింట్ల మేర తగ్గించిన ఆర్‌బీఐ.. జూన్ సమీక్షలో ఏకంగా 50 బేసిస్ పాయింట్లు కోత పెట్టింది. ఆ తర్వాత డిసెంబరులో మరో పావుశాతం తగ్గించింది. దీంతో గతేడాది మొత్తంగా రెపో రేటు 1.25 శాతం వరకు దిగొచ్చింది. సవాళ్ల నడుమ ప్రపంచ ఆర్థికవ్యవస్థ అనిశ్చితిలో కొనసాగుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో మనకు ఎదురయ్యే ఆటుపోట్లను తక్కువ నష్టంతో తట్టుకోగలమని విశ్వాసంతో ఉన్నాం. ఇంధన ధరలు అధికంగా ఉండటంతో వృద్ధి నెమ్మదించింది. ద్రవ్యోల్బణం పెరుగుతోంది. దీనికి తోడు ఈ ఏడాది వర్షపాతం సాధారణం కన్నా తక్కువ ఉండటం కూడా ప్రభావం చూపించనుంది. అయితే, ఆహార నిల్వలు సరిపడా ఉండటం ఊరటనిచ్చే అంశం. అంతర్జాతీయంగా బలహీన డిమాండ్, రవాణా ఖర్చులు పెరగడం వంటివి ఎగుమతులకు సవాల్‌గా మారాయి. అయితే, దేశీయ ఆర్థిక కార్యకలాపాలు మాత్రం చాలావరకు స్థిరంగా ఉన్నాయి. 2026-27 ఆర్థిక సంవత్సరానికి జీడీపీ వృద్ధి రేటు అంచనాలను 6.9శాతం నుంచి 6.6శాతానికి తగ్గిస్తున్నాం. రిటైల్ ద్రవ్యోల్బణం అంచనాలను కూడా 4.6 శాతం నుంచి 5.1శాతానికి పెంచుతున్నాం. విదేశీ పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రభుత్వ సెక్యూరిటీల్లో విదేశీ పోర్ట్‌ఫోలియో మదుపర్లకు నిబంధనలను సరళీకరించాం. ఈక్విటీ మార్కెట్‌లో ఎన్‌ఆర్‌ఐలు, ఓవర్సీస్ సిటిజన్స్ పెట్టుబడుల పరిమితిని పెంచాం. ఎక్స్ఛేంజ్ రేట్‌పై ఆర్‌బీఐ విధానాల్లో ఎలాంటి మార్పు లేదు. మన దేశీయ కరెన్సీ రూపాయికి నిర్దిష్టమైన రేటును నిర్ణయించాలనుకోవడం లేదు. పశ్చిమాసియా యుద్ధం నేపథ్యంలో ఆర్థికంగా ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కొనేందుకు ఆర్‌బీఐ సిద్ధంగా, అప్రమత్తంగా ఉంది.

# మేం అధికారంలో ఉన్నప్పుడు పేపర్ లీక్‌లు జరగలేదే?

(మొదటి పేజీ తరువాయి)

ప్రతి మూడేళ్లకు ఒకసారి పేపర్ లీక్‌లు ఎందుకు అవుతున్నాయని ప్రశ్నించారు. పంజాబ్‌లో ఆప్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగేళ్లైనా ఒక్క లీక్ కూడా జరగలేదన్నారు. తమ పార్టీ దిల్లీలో అధికారంలో ఉన్న పదేళ్లపాటు అక్కడ కూడా ఎటువంటి లీక్‌లు చోటుచేసుకోలేదని తెలిపారు. భాజపా అధికారంలోకి రాగానే ఈ లీక్‌లు మొదలయ్యాయని ఆక్షేపించారు. పరీక్షల్లో అవకతవకల నేపథ్యంలో గతంలో తెలంగాణలో బ్యాన్ చేసిన కోఎంప్ట్ ( గ్లోబరీనా) కంపెనీకే కేంద్రం సీబీఎస్ఈ 12వ తరగతి ఆన్-స్క్రీన్ మార్కింగ్ (ఓఎస్ఎం) విధానాన్ని కాంట్రాక్ట్ ఇచ్చిందని కేజ్రీవాల్ మండిపడ్డారు. ఆ కంపెనీ తెలంగాణలో సృష్టించిన సమస్యల వల్ల 20మందికి పైగా విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారన్నారు. అటువంటి కంపెనీకి ఇంత పెద్ద సీబీఎస్ఈ కాంట్రాక్ట్‌ను ఇవ్వడం వెనుక ఏదో కుట్ర ఉందని అనుమానం వ్యక్తం చేశారు. ఈ చర్య వల్ల దేశంలో లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత జరిగినా ఆ కంపెనీపై ఎందుకు చర్యలు తీసుకోవట్లేదని కేంద్రాన్ని ప్రశ్నించారు. ఇటువంటి అక్రమాలకు వ్యతిరేకంగా నిరసన చేపట్టాలని దేశ యువతకు కేజ్రీవాల్ పిలుపునిచ్చారు. పేపర్ లీక్‌లను అరికట్టడానికి నిర్ణయాత్మక చర్యలు తీసుకునేలా విద్యార్థులు, పౌరులు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురానంత వరకు ఈ సమస్య కొనసాగుతూనే ఉంటుందన్నారు. రేపటి తరం భవిష్యత్తు కోసం ప్రజలు పెద్ద ఎత్తున వీధుల్లోకి రావాలని విజ్ఞప్తి చేశారు. నీట్, సీబీఎస్ఈ పేపర్ వివాదాలకు బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

# మెగా డీఎస్సీలో ఎక్కడా నిబంధనలు ఉల్లంఘించలేదు

(మొదటి పేజీ తరువాయి)

వస్తున్న ఆరోపణల నేపథ్యంలో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్ రావత్, పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ మీడియాతో మాట్లాడుతూ వివరణ ఇచ్చారు. డీఎస్సీ ప్రక్రియలో నియమ, నిబంధలన్నీ పాటించినట్లు చెప్పారు. సుప్రీంకోర్టు తీర్పు మేరకు వర్టికల్ రిజర్వేషన్ విధానాన్ని క్రమపద్ధతిలో అమలు చేశామని తెలిపారు. ఏ కేటగిరీకి ఆ కేటగిరీలోనే పోస్టులు ఇచ్చామని, మెరిట్‌లిస్ట్ ప్రకారమే నియామకాలు జరిగాయని చెప్పారు. వివిధ విభాగాల్లో పోస్టుల భర్తీకి స్థిరమైన రోస్టర్ పాయింట్ లేదన్నారు. వర్టికల్, హారిజాంటల్ రిజర్వేషన్ విధానం వల్లే విమర్శలు వస్తున్నాయని చెప్పారు. "జీవో 77పై అనేక విమర్శలు వచ్చాయి. డీఎస్సీపై ఇటీవల అన్ని వివరాలతో ప్రకటన కూడా ఇచ్చాం. డీఎస్సీలో ఎక్కడా నిబంధనలు ఉల్లంఘించలేదు. వర్టికల్, హారిజాంటల్ రిజర్వేషన్ల గురించి అందరూ తెలుసుకోవాలి. గతంలో నోటిఫికేషన్ ఇచ్చినప్పుడే ఏ పోస్టు ఎవరికో చెప్పేవారు. సుప్రీంకోర్టు తీర్పు తర్వాత కొన్ని మార్పులు వచ్చాయి. ఎంపికైనవారు సరిగానే సెలక్ట్ అయ్యారా? లేదా? అనేదే చూడాలి. హారిజాంటల్ రిజర్వేషన్ పద్ధతిపై సుప్రీంకోర్టు స్పష్టంగా చెప్పింది. ఎవరికైనా అసంతృప్తి ఉంటే ఉద్యోగం ఎందుకు రాలేదో స్పష్టంగా తెలుసుకోవాలి. స్పోర్ట్స్, దివ్యాంగుల కోటాపై రోస్టర్ పాయింట్లు ఉంటాయి. స్పోర్ట్స్ కోటాలో గతంలో సెపరేట్ పాయింట్ ఉండేది.. ఇప్పుడు లేదు. ముందుగానే నోటిపై చేసే పద్ధతి కూడా లేదు. ఎవరు ఏ కేటగిరీ నుంచి వచ్చారో అందులోనే పోస్టు భర్తీ చేస్తాం. కాల్ లెటర్ వచ్చినా సెలెక్ట్ కాకపోయేందుకు కారణాలు ఉంటాయి. వచ్చింది వెరిఫికేషన్ కాల్ లెటర్ మాత్రమే. ఎవరైనా రెండు, మూడు చోట్ల ఎంపికైనా ఒక్కచోటే తీసుకుంటారు. ఉద్యోగం ఇచ్చే విషయంలో ఒక్క తప్పు కూడా జరగలేదు" అని అధికారులు వివరించారు.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవం

(మొదటి పేజీ తరువాయి)

చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించాలంటూ మొక్కని నాటారు. తిరుమలలో గ్రీనరీ త్వరలో 90 శాతానికి చేరుకోబోతోందని ఈ సందర్భంగా సీఎం అన్నారు. విశాఖ ఏయూలో మాత్రం కేవలం 25 శాతం మాత్రమే గ్రీనరీ ఉందని.. గ్రీనరీ పెంచేలా చర్యలు తీసుకోవాలని ఏయూ వీసీకి ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. మొక్కలు బాగా పెంచిన వాళ్లకే వచ్చే ఎన్నికల్లో టిక్కెట్లంటూ చంద్రబాబు సరదా వ్యాఖ్యానించారు. ఆంధ్రా యూనివర్సిటీని ఆదర్శంగా తయారు చేయాలని అన్నారు. చరిత్ర గల యూనివర్సిటీ.. ఎంతోమంది నాయకులు, విద్యావేత్తలు, ప్రముఖులను అందించిందని తెలిపారు. నెట్ జీరో కాన్సెప్ట్‌ను ఏయూలో ప్రవేశపెడుతున్నట్లు సీఎం చెప్పారు. వాతావరణ మార్పులపై అందరూ దృష్టి సారించాలన్నారు. యూనివర్సిటీకి కావాల్సిన 100శాతం విద్యుత్ ఇక్కడి నుంచే ఉత్పత్తి చేయాలన్నారు. యూనివర్సిటీ క్యాంపస్‌లో చెట్లను పెంచాలన్నారు. పిల్లలకు ఎక్స్‌పీరియన్స్ సెంటర్లుగా యూనివర్సిటీలను మార్చాలన్నారు. ఆంధ్రా యూనివర్సిటీలో కమిటీ ఆఫ్ ప్రొఫెసర్స్‌ను పెట్టి ఇన్‌హౌస్ నాలెడ్జ్‌ని అభివృద్ధి చేయాలని అన్నారు. ఆంధ్రా యూనివర్సిటీ అన్ని ఇతర కాలేజీలను గైడ్ చేయాలన్నారు. యూనివర్సిటీ అభివృద్ధికి బ్లూ ప్రింట్ తయారుచేస్తామని తెలిపారు. యాక్షన్ ఎ÷-లాన్‌లో విద్యార్థులు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. లెక్చరర్స్, స్టూడెంట్స్ అందరూ ఇందులో భాగస్వామ్యం కావాలన్నారు. పర్యావరణ దినోత్సవం సందర్భంగా తాను కూడా సైకిల్ మీద వెళ్తున్నట్లు ముఖ్యమంత్రి చెప్పారు. ఫొటోల కోసం కాదని.. ఒక అలవాటు కావాలనే ఉద్దేశంతోనే సైకిల్‌పై వెళ్తున్నట్లు తెలిపారు. సైకిల్ తొక్కడం వలన ఎక్సర్సైజ్, ఫిట్నెస్ రెండూ అవుతాయన్నారు. ఏపీలో 33శాతం గ్రీన్ కవర్ ఉందని.. దీన్ని 50 శాతానికి పెంచడమే లక్ష్యమన్నారు.

## ఏపిలో పలువురు నాన్ కేడర్ ఎస్పీల బదిలీ

**అమరావతి, జూన్ 5 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పలువురు నాన్ క్యాడర్ ఎస్పీ అధికారులను బదిలీ చేసింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. తాజా ఉత్తర్వుల ప్రకారం ఓ. దిలీప్ కిరణ్‌ను ఇంటెలిజెన్స్ విభాగానికి నియమించారు. టీ.టి. ప్రభాకర్‌బాబును సీఐడీ మహిళా రక్షణ సెల్‌కు పోస్టింగ్ ఇచ్చారు. డాక్టర్ వి.బి.ఆర్ రాజ్ కమల్‌ను కూడా ఇంటెలిజెన్స్ విభాగంలో నియమించారు. అదేవిధంగా కె. శ్రావణిని మెరైన్ విభాగానికి నియమించగా, డి. శ్రీ భవాని హర్షను పీఆర్ అండ్ ఆర్‌డీ శాఖ సీవోవోగా కొనసాగించాలని ప్రభుత్వం ఆదేశించింది. కె. శ్రీలక్ష్మికి సీఐడీ యూఆర్‌సీసీ విభాగంలో కొత్త బాధ్యతలు అప్పగించారు. జే. రమేష్ రెడ్డిని సైబర్ క్రైమ్ విభాగానికి నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే గ్రేహౌండ్స్ గ్రూప్ కమాండర్ పోస్టును మార్పు చేసి సైబర్ క్రైమ్ విభాగానికి కేటాయించారు. ఈ బదిలీలకు సంబంధించి తదుపరి చర్యలు తీసుకోవాలని డీజీపీకి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

## కాంచీపురం నారాయణి సిల్క్ షోరూం ప్రారంభం

ముఖ్యఅతిథిగా యాంకర్ అనసూయ



**కాకినాడ, జూన్ 5 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** కాకినాడ మెయిన్ రోడ్లో నూతనంగా ఏర్పాటు చేసిన కాంచీపురం నారాయణి సిల్క్ షోరూమ్ సినీ నటి అనసూయ ముఖ్యఅతిథిగా విచ్చేసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కలంకారి పట్టు,మేరాకరి పట్టు, ఆరుని పట్టు, వింటేజ్ కలెక్షన్ వంపి అద్భుతమైన చీరలు ఈ నారాయణ సిల్క్ లో లభిస్తాయని తెలిపారు. పండుగలకు, పెళ్లి, ఇతర శుభకార్యాలకు సరసమైన ధరలలో నారాయణి వస్త్రాలను అందిస్తుందన్నారు. పట్టు, సిల్క్ చీరలు నారాయణిలో వివిధ రకాలలో ఉన్నాయని ఆమె చెప్పారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ పన్నెండు వందల రూపాయలు నుండి 50 వేల రూపాయలు వరకు పట్టు వస్త్రాలు తమ షాపులో లభిస్తాయని తెలిపారు. అంతేకాకుండా వివిధ రకాలైన ఫ్యాన్సీ చీరలు కూడా తమ షాపులో లభిస్తాయి అని తెలిపారు. ఇక కార్యక్రమంలో నారాయణి సిల్క్స్ షోరూం యాజమానులు కేశవ గుప్తా, సురేష్, ఉదయ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.


**ట్రూహోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**
**(మునుపటి పేరు: శ్రీరామ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్)**

Truhome FINANCE

రిజిస్టర్డ్ కార్యాలయం: శ్రీనివాస టవర్, 1వ అంతస్తు, డోర్ నం.5, పాత నం.11, 2వ లేన్, సెనోటాఫ్ రోడ్, ఆల్వార్పేట్, చెన్నై – 600018
హెడ్ ఆఫీస్: లెవెల్ 3, వోక్హార్డ్ టవర్స్, ఈస్ట్ వింగ్ C-2 బ్లాక్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (ఈస్ట్), ముంబై – 400051 వెబ్‌సైట్: WWW.TRUHOMEFINANCE.IN

**లాంఛనప్రాయ స్వాధీనత నోటీస్**

ఈ క్రింద పేర్కొన్న ట్రూహూమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇదివరలో శ్రీరామ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్) అధీకృత అధికారి గారు సెక్యూరిటీకరణ మరియు ఆర్థిక ఆస్తులు పునర్నిర్మాణం మరియు భద్రతా వడ్డీ చట్టం, 2002 (పేర్కొన్న చట్టం) మరియు సదరు చట్టంలో ఇవ్వబడిన సెక్షన్ 13(12)లోని అధికారాలతో నియమం 3 సెక్యూరిటీవడ్డీ (ఎన్ఫోర్స్మెంట్) చట్టం 2002లో పేర్కొన్న నియమాలను అనుసరించి, ఈ క్రింద పట్టికలో ఉదహరించిన రుణగ్రహీతలకు రుణంతిరిగి చెల్లించుట కొరకు డిమాండ్ నోటీసు జారీ చేసినారు. ఆ తరువాత రుణగ్రహీతలు రుణం చెల్లించుటలో విఫలమైనారు, కావున రుణ గ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు తెలియచేయునది ఏమనగా సదరు (చట్టం) లోని సెక్షన్ 13(4) రూలు 8 పేర్కొన్న చట్టం ప్రకారము ఈ దిగువ ట్రూహెహామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇదివరలో శ్రీరామ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్) సంతకందారు తేది 03-06-2026న దిగువ వివరించిన తనఖా ఆస్తిని లాంఛనప్రాయంగా స్వాధీన పరచుకున్నారు.
ఈ నోటీసు ద్వారా రుణగ్రహీతలకు, సాధారణ ప్రజలకు తెలియచేయునది ఏమనగా ట్రూహెహామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇదివరలో శ్రీరామ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్) కంపెనీ వారు స్వాధీన పరుచుకున్న దిగువ పేర్కొన్న స్థిర ఆస్తిని యేవిధమైన లావాదేవీలు చేసిన యెడల కంపెనీకి కట్టవలసిన బాకీ మరియు వడ్డీకి లోబడి ఉండును.
చట్టం యొక్క సెక్షన్ 13 సబ్-సెక్షన్ (8) ప్రకారం సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేయడానికి నిర్ణీత సమయాన్ని రుణగ్రహీతల దృష్టికి తీసుకురావటమైనది.

**రుణగ్రహీత పేరు మరియు చిరునామా**

1.శ్రీమతి రమణమ్మ అప్పాడి, భర్త: నాగభూషణం
2.శ్రీ జలరామయ్య అప్పాడి, తండ్రి: నాగభూషణం
ఇద్దరూ నివాసం: డోర్ నెం. 5-287, పాత పోస్టాఫీస్ వీధి, సింగరాయకొండ, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్, భారతదేశం.

**డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం**

డిమాండ్ నోటీసు తేదీ - 15-12-2026
డిమాండ్ నోటీసు మొత్తం రూ. 1569030/- (పదిహేను లక్షల అరవై తొమ్మిది వేల ముప్పై మాత్రమే) 28-02-2026 నాటికి లోన్ ఖాతా నెం. SHLHNELR0000104 సూచన క్రింద

**తనఖా ఆస్తి వివరాలు**

ప్రకాశం జిల్లా రిజిస్ట్రేషన్ - సింగరయకొండ సబ్-రిజిస్ట్రార్, సింగరయకొండ మండలం, సోమరాజుపల్లి గ్రామం, సింగరయకొండ ఆర్ గ్రామ పంచాయతీ బ్లాక్ నెం: 12, రోస్ట్ ఆఫీస్‌కు వెళ్లే రోడ్డుకు ఉత్తర దిశలో ఉన్న ఈ షెడ్యూల్ ఆస్తికి తూర్పున: ముప్పళ్ల వెంకయ్య స్థలం, దక్షిణాన: పంచాయతీ బజార్, పడమరన: మల్లక్క ట్యాంక్ కాలువ, ఉత్తరాన: మల్లక్క ట్యాంక్ కాలువ సరిహద్దులుగా ఉన్నాయి. ఈ సరిహద్దుల లోపల 141.96 చదరపు మీటర్ల స్థలం ఉంది.
షెడ్యూల్-ఎ
ప్రకాశం జిల్లా రిజిస్ట్రేషన్ - సింగరయకొండ సబ్-రిజిస్ట్రార్, సోమరాజుపల్లి గ్రామ పంచాయతీ సర్వే నెం: 605/A2A, తూర్పు వైపు డోర్ నెం: 10-68-ఈ షెడ్యూల్ ఆస్తికి తూర్పున: ప్రహరీ గోడ మరియు విక్రేతకు చెందిన స్థలం - 51 అడుగులు, దక్షిణాన: పంచాయతీ బజార్ - 22 అడుగులు, పడమరన: ఐటమ్ నెం: 1 దరఖాస్తుదారునికి చెందిన ఆస్తి. -51- అడుగులు, ఉత్తరం :మల్లక్కా ట్యాంక్ కాలువ - 22 అడుగులు, సరిహద్దుల లోపల 125 చదరపు గజాల స్థలం.:

**రుణగ్రహీత పేరు మరియు చిరునామా**

1.శ్రీ రొంపిచర్ల రాజు, తండ్రి పేరు దాసు రొంపిచర్ల
చిరునామా: డోర్ నెం. 1-394/2, అగిరిపల్లి గ్రామం మరియు మండలం, కృష్ణా జిల్లా, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదురుగా, అగిరిపల్లి, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ – 521211.
2.శ్రీమతి శైలజ జంగం, భర్త పేరు శ్రీ రొంపిచర్ల రాజు
చిరునామా: డోర్ నెం. 1-394/2, అగిరిపల్లి గ్రామం మరియు మండలం,కృష్ణా జిల్లా, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదురుగా, అగిరిపల్లి, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ – 521211.

**డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం**

డిమాండ్ నోటీసు తేదీ - 02-02-2026.
లోన్ ఖాతా నెం. SHLHVIWA0000269 రిఫరెన్స్ క్రింద 31-01-2026 నాటికి రూ. 1335884/- (పదమూడు లక్షల ముప్పై ఐదు వేల ఎనిమిది వందల ఎనభై నాలుగు మాత్రమే) మొత్తానికి డిమాండ్ నోటీసు.

**తనఖా ఆస్తి వివరాలు**

కృష్ణా జిల్లా, నుజివీడు సబ్ రిజిస్ట్రార్, అగిరిపల్లె రెవెన్యూ మండలం, పిన్నమ్మరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ ప్రాంతం, పిన్నమ్మరెడ్డిపల్లి గ్రామం పరిధిలోని సర్వే నెం 135లో ఉన్న 0.03 సెంట్లు లేదా 145.2 చదరపు గజాలు లేదా 121.38 చదరపు మీటర్ల భూమి మరియు భవనం, అసెస్మెంట్ నెం 186లో, పాత డోర్ నెం 4-46 మరియు కొత్త డోర్ నెం C-1331-1 కలిగి, నిర్మించిన RCC పైకప్పుతో మరియు దీనికి సరిహద్దులుగా ఉన్నవి:
తూర్పు: అగిరిపల్లె నుండి సింహాద్రి అప్పారావు పీఠం వరకు ఉన్న R మరియు B రోడ్డు
ఉత్తరం: రొంపిచెర్ల జయరాజు ఆస్తి
పడమర: రొంపిచెర్ల జయరాజు ఆస్తి
దక్షిణం : ఆగిరిపల్లె నుండి సింహాద్రి అప్పారావు పేట వరకు R మరియు B రోడ్డు

**రుణగ్రహీత పేరు మరియు చిరునామా**

1.శ్రీ కలపాల మధు బాబు, తండ్రి పేరు శ్రీ రాంపండు
2.శ్రీమతి కలపాల విజయరాణి, భర్త పేరు శ్రీ రాంపండు
చిరునామా: డోర్ నెం. 7-45, కునపా రెడ్డి నగర్, 7వ వార్డు, మెయిన్ రోడ్, వుయ్యూరు, ఆంధ్రప్రదేశ్, భారతదేశం – 521165.

**డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం**

డిమాండ్ నోటీసు తేదీ - 11-07-2025
డిమాండ్ నోటీసు మొత్తం రూ.877274/-(ఎనిమిది లక్షల డెబ్బై ఏడు వేల రెండు వందల డెబ్బై నాలుగు మాత్రమే) 31-07-2025 నాటికి లోన్ ఖాతా నెం. SILHVIWA0000647 సూచన క్రింద

**తనఖా ఆస్తి వివరాలు**

140 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఆస్తి. YDS, బేరింగ్ హౌస్ నెం.7-45 సర్వే నంబర్ 675/1లో ఉంది, వుయ్యూరు గ్రామంలో సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా సరిహద్దులో ఉంది: తూర్పు: పంచాయితీ రోడ్డు పశ్చిమం: మిక్కిలి సువర్ణ రాజు ఆస్తి, ఉత్తరం: గోవాడ సువర్ణ బాబు ఆస్తి, ఉత్తరం: గోవాడ సువర్ణ బాబు ఆస్తి, ఈ సరిహద్దులో 1 పంచాయితీ పరిధిలోని 1. అన్ని నిర్మాణాలతో సహా SQ.YDS నివాస గ్రౌండ్ ఫ్లోర్ RCC దాబా హౌస్.:

**రుణగ్రహీత పేరు మరియు చిరునామా**

శ్రీ తుమతి మరియాదాసు, యసయ్య గారి భార్య, శ్రీమతి తుమతి మధులత దేవి, శ్రీ తుమతి మరియాదాసు గారి భార్య, శ్రీ తుమతి రాజ్ కిరణ్, శ్రీ తుమతి మరియాదాసు గారి కుమారుడు, ఇంటి నెం:: 1-10-2 సుమంగళి ఫ్లాట్స్, బాపులపాడు, వైఎస్ఆర్ కాలనీ, కృష్ణా, ఆంధ్రప్రదేశ్, ఇండియా 521105. అందువలన, లోన్ అకౌంట్ నెం. SMLHELUR0000122 క్రింద, 28-02-2026 నాటికి రూ.1160773/-(పదకొండు లక్షల అరవై వేల ఏడు వందల డెబ్బై మూడు మాత్రమే) మీ బాధ్యతలను పూర్తిగా తిరిగి చెల్లించి, తీర్చవలసిందిగా మీ అందరికీ ఇందుమూలముగా తెలియజేయడమైనది.

**డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం**

డిమాండ్ నోటీసు తేదీ - 15-02-2026
డిమాండ్ నోటీసు మొత్తం రూ.1160773/-(పదకొండు లక్షల అరవై వేల ఏడు వందల డెబ్బై మూడు మాత్రమే) 28-02-2026 నాటికి లోన్ ఖాతా నెం. SMLHELUR0000122 సూచన క్రింద.

**తనఖా ఆస్తి వివరాలు**

కృష్ణా జిల్లా, బాపులపాడు మండలం, బాపులపాడు గ్రామం మరియు గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వే నెం. 15/3లో గల, ఇంటి నెం. 1-10/2 మరియు అసెస్మెంట్ నెం. 4047 కలిగిన 195 చదరపు గజాల విస్తీర్ణం గల ఆస్తి, ఈ క్రింది ఉప-రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలో ఉంది: తూర్పు: 21 అడుగుల వెడల్పు గల పంచాయతీ బజార్ 61 లింకులు
దక్షిణం: ప్లాట్ నెం. 81 ఎ సైట్ 61 లింకులు
పడమర: ప్లాట్ నెం. 90 తోట పూర్ణ చంద్ర రావు సైట్ 66 లింకులు
ఉత్తరం: వీరవరపు సత్యనారాయణ ఆస్తి 66 లింకులు
కనుమోలు ఉప-రిజిస్ట్రేషన్ జిల్లా మరియు కృష్ణా రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలో ఉంది.

స్థలం: సింగరాయకొండ /ఒంగోలు ఆగిరిపల్లి, వేయూరు, ఏలూరు / నూజివాడు
తేదీ: 03-06-2026

సం/- అధికృత అధికారి – ట్రూహెహామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (మునుపటి పేరు శ్రీరామ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్)

## నేటి మనదేశమ్ సంపాదకీయం

# ఏటేటా పెరుగుతున్న పర్యావరణ విధ్వంసం!

ఏటా పర్యావరణ దినోత్సవం జరుపుకుంటున్నా..మన వాతావరణంలో మార్పులు రావడం లేదు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఏటా జూన్ 5న మొక్కలు నాటడం, ఫోటలకు పోజులు ఇవ్వడం, సైకిల్ తొక్కడం వంటివన్నీ చేస్తున్న పాలకులు చిత్తశుద్ధితో పర్యావరణ పరిరక్షణ చర్యలకు పూనుకోవడం లేదు. పర్యావరణ విధ్వంసాన్ని ఆపేందుకు ఉపక్రమించకపోవడం వల్ల ఎల్‌నినో లాంటి సమస్యలు ఉత్పాతంలా వచ్చి పడుతున్నాయి. ఈ యేడు కూడా నైరుతి ఆలస్యంగా ప్రవేశించింది. ఇంకా ఎండల తీవ్రత కొనసాగుతోంది. ఒకప్పుడు జూన్ మాసం వచ్చే వరకు జోరు వర్షాలు పడేవి. కానీ ఆ పరిస్థితి ఇప్పుడు ఎక్కడా కానరావడం లేదు. పెరుగుతన్న జనాభే పర్యావరణ విధ్వంసానికి మొదటి చేటుగా గుర్తించాలి. పెరిగన జనాభా తమ అవసరాల కోసం పర్యవరణ విధ్వంసానికి పాల్పడుతోంది. దీనికి పాలకులే బాధ్యత వహించాలి. ఊరూరా చెరువులను మింగేస్తున్నారు. ఇసుకను,మట్టిని తోడస్తున్నారు. చెట్లను ఎడాపెడా నరికేస్తున్నారు. అడవులను ధ్వంసం చేస్తున్నారు. కొండలను ఆనవాళ్లు లేకుండా చేసేస్తున్నారు. నదీ, సముద్ర జలాలను కలుషితం చేస్తున్నారు. నాలాలను ఆక్రమిస్తున్నారు. ఇవన్నీ కూడా పర్యావరణ విధ్వంసానికి పరాకాష్ఠగా చూడాలి. పర్యావరణం అంటే భూమి, నీరు, గాలి, చెట్లు, జీవ జంతు జాతుల రూపంలో మన చుట్టూ ఉన్నది ప్రకృతి అని అర్థం చేసుకోలేక పోతున్నాం. అడవుల విధ్వంసం వల్ల చిరుతలు, పెద్దపులుల జానావాసాల్లోకి వచ్చి పడుతున్నాయి. పంచభూతాలను రక్షించుకోవడం అన్నది మానవ మనుగడకు, అభివృద్ధికి అత్యంత ఆవశ్యకం. మన చుట్టూ ఉన్న బాహ్య పర్యావరణం, రెండవది అంతర్గత పర్యావరణం. ఈ రెండింటినీ కూడా భగవంతుడే సృష్టించాడు. ఈ రెండింటి మధ్య సంబంధం ఉంది. దానిని మనం అర్థం చేసుకోవడం లేదు. పర్యావరణంలో జీవనానికి హాని కలిగించే భౌతిక, రసాయనిక, జీవ సంబంధమైన పదార్థాలు అవసరానికి మించిన పరిమాణంలో పోగయ్యాయి. దీనివల్ల ప్రతీ చోట వీటి సాంద్రత పెరిగి, పర్యావరణంలో అసమతుల్యత ఏర్పడి కాలుష్యం సంభవిస్తోంది. అందుకే నేడు ఈ పర్యావరణానికి నష్టం వాటిల్లుతోంది, దీనికి కారణం కాలుష్యం. హోలీ, దీపావళి, శరత్ పూర్ణిమ, వైశాఖి, మకర సంక్రాంతి, జన్మాష్టమి,రామ నవమి వంటి పర్వదినాలు ఆయా ఋతువులను అనుసరించి ప్రకృతి గొప్పతనాన్ని, సౌందర్యాన్ని మనకు తెలియ చేస్తున్నాయి. భారతీయ మహర్షులు యావత్ ప్రకృతిని, ప్రాకృతిక శక్తులను దైవ స్వరూపాలుగా ఆరాధించారు. సౌరశక్తిని సూర్యదేవునిగా కొలిచారు. భారతీయ సంస్కృతిలో జలాన్ని కూడా దేవీ స్వరూపం గా భావించారు. నదులను జీవనదాయిని అయిన మాతలుగా భావించారు. అందుచేతనే ప్రాచీన సంస్కృతి నదీ తీరాల వెంబడి ఉద్భవించి ముందుకు కొనసాగింది. భారతీయ సంస్కృతిలో అరటి, రావి, మర్రి, తులసి, మామిడి మొదలైన చెట్లను పూజిస్తారు. వీటిని రక్షించుకోవడం కోసమే వీటిని పూజించేవారు. చెట్టు జాతులను ఇలా పూజించి రక్షించుకోవడం మన సంస్కృతికి మూలాధారం. పర్యావరణం అంటే మనల్నీ, మనపరిసరాలనూ, చెట్టూ,పుట్టా, గాలీ, నీరు, కొండాకోనా, వాగూవంకా,పిట్టాపిచికా, అన్నిటినీ రక్షించుకోవడం అన్న అర్థంలో చెప్పారు. అయితే కాలక్రమేణా మనమే మన పరిసరాలను దెబ్బతీసు కుంటూ వస్తున్నారు. ఏది చేసినా ఆలోచన చేయడం లేదు. పాలకుల విధ్వంసకర విధానాలవల్ల భారతదేశంలో పర్యావరణం దెబ్బతింటోందనడంలో సందేహం లేదు. పర్యావరణ పరిరక్షణలో కఠిన చట్టాలు ఉండాల్సిందే. వాటిని అమలు చేయాల్సిందే. కానీ అలా జరగడం లేదు. జూన్ 5న విశ్వవ్యాప్తంగా పర్యావరణ దినోత్సవం జరుపుకుంటారు. దీన్ని పురస్కరించుకొని ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ పర్యావరణ కార్యక్రమాలు నిర్వహిస్తూ జాగృతపరిచే ప్రయత్నాలు చేస్తుంది. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఐక్యరాజ్యసమితి 1972లో ప్రారంభించింది. ఈ సందర్భంగా ఐక్యరాజ్యసమితి ప్రపంచ సమ్మేళనం ఒకటి నిర్వహించింది. అన్ని దేశాలను ఆహ్వానించింది. స్వీడన్ లో నిర్వహించిన ఈ సమ్మేళనంలో సుమారు 119 దేశాలు పాల్గొన్నాయి. అలా ప్రతి సంవత్సరం జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం జరుపుకుంటున్నాం. ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం ప్రజలకు పర్యావరణం పట్ల అవగాహన కలిగించడం అని వేరుగా చెప్పాల్సిన అవసరం లేదు. భూగోళంపై 80శాతం జలం విస్తరించి ఉంది. అయినప్పటికీ తాగడానికి ఉపయోగపడే శుద్ధమైన నీరు దొరకడం లేదు. స్వచ్ఛమైన నీటి లభ్యత మూడు శాతం కంటే తక్కువగా ఉంది. ఎక్కువ శాతం నీరు కలుషితమై లేదా ఉప్పు నీటి రూపంలో ఉంది. లభించే కొద్దిపాటి శుద్ధజలం మానవ చర్యలవల్ల పనికిరాకుండా పోతోంది. దీనివల్ల కేవలం మనుషులేకాక సమస్త ప్రాణికోటి, ముఖ్యంగా జలచరాలు తీవ్రంగా ప్రభావితం అవుతున్నాయి. భూగర్భజల కాలుష్యాన్ని ఆపడానికి మనం తీవ్రంగా ప్రయత్నం చేయాల్సి ఉంటుంది. ఎందుకంటే వ్యవసాయానికి, త్రాగడానికి స్వచ్ఛమైన నీరు అత్యంత ఆవశ్యకం. జలాన్ని సంరక్షించడం, పరిశుభ్రంగా ఉంచడం మనందరి నైతిక బాధ్యత. మన సంస్కృతిలో నదులను మాతగా పూజిస్తారు. కానీ తల్లిగా భావించే గంగ, యమున, గోదావరి వంటి నదుల పరిస్థితి ఎంత దారుణంగా ఉందో చూడవచ్చు.నివాస ప్రాంతాల నుంచి వచ్చే వ్యర్థాలు, చెత్త చెదారం, పరిశ్రమల నుండి వచ్చే విషతుల్య రసాయనాలు నదులలో కలుస్తున్నా, పాలకులు పట్టించుకోవడంలేదు. ప్రజలు అంతకు మించి అన్నట్లు మిన్నకుంటున్నారు. దీని పర్యవసానంగా దేశంలో ఉన్న ప్రముఖ నదులన్నీ పెద్ద మురికి కాలువలుగా మారిపోయాయి. కాబట్టి నదులను కాపాడుకోవడానికి మనమంతా సంకల్పబద్ధులం కావాలి. వృక్షాలను నిర్దాక్షిణ్యంగా నరికి వేయడం కారణంగా నీటిని సంరక్షించే వృక్షజాతులు తరిగిపోయి అనావృష్టి సమస్య ఉత్పన్నమవుతుంది. కాబట్టి పట్టణాలలో పెద్ద ఎత్తున మొక్కలు నాటాలి. నదుల కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ వాటిని సంరక్షించుకోవాలి. ప్రస్తుతం పెరుగుతున్న పట్టణీకరణ, వాహనాల నుండి వచ్చే పొగతో వాయు కాలుష్యం పెరిగిపోతోంది. మానవ ప్రేరిత చర్యల వల్ల వాతావరణంలో కొన్ని విషపూరితమైన వాయువులు చేరి, ప్రాణవాయువు తగ్గిపోతోంది. మనకు జీవితాన్ని ప్రసాదించి, జీవనం కోసం ఉపయోగ పడుతున్న భూమిని తన స్వార్థ ప్రయోజనాలు, సుఖభోగాల కోసం అనేక రకాలుగా నష్టపరుస్తున్నాడు. ఆహారం, జీవనాన్ని ఇచ్చే భూమిని నాశనం చేస్తున్నాడు. గృహ వ్యర్థాలు, చెత్తాచెదారం వల్ల భూసారం దెబ్బ తింటోంది. మన దేశంలో ప్రతి రోజూ 15 వేల టన్నుల కంటే ఎక్కువగా చెత్త ఉత్పత్తి అవుతోంది. వివిధ రకాల ప్లాస్టిక్ వ్యర్థాలు కొన్ని వందల సంవత్సరాల వరకు భూమిలో నాశనం కాకుండా నిల్వ ఉండి భూమి ఉత్పాదక శక్తిని తగ్గిస్తున్నాయి. పశుపక్ష్యాదులు వీటిని తినడం వల్ల చనిపోతున్నాయి. పెరుగుతున్న జనాభా, తరుగుతున్న ఉత్పాదకత మానవ జాతి మనుగడకే ప్రమాదం. దీని ప్రభావం పర్యావరణంపై పడుతుంది. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని పర్యావరణ పరిరక్షణకు పాలుపడాల్సిన అవసరం ఉంది.

# స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు

## 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,55,730

**న్యూఢిల్లీ,జూన్5(ఆర్ఎన్ఎ):** భారత్‌లో బంగారం ధరల్లో పతనం కొనసాగుతోంది. గత రెండు రోజులుగా తగ్గిన బంగారం ధరలో శుక్రవారం కూడా స్వల్ప స్థాయిలో కోత పడింది. అయితే, కొన్ని రోజులుగా స్థిరంగా ఉంటున్న వెండి ధర మాత్రం తగ్గింది. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, ఉదయం 10.30 గంటల సమయంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,55,730కు పడిపోయింది. నిన్నటి ముగింపుతో పోలిస్తే ధరలో రూ.380ల మేర కోత పడింది. ఇక 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర కూడా రూ.350ల మేర తగ్గి రూ.1,42,750కు చేరుకుంది. ఇక నగరంలో కిలో వెండి ధరలో రూ.5 వేల మేర కోత పడింది. ప్రస్తుతం కిలో వెండి రూ.2.8 లక్షలుగా ఉంది. విజయవాడలో కూడా దాదాపు ఇవే రేట్స్ ఉన్నాయి. ఇక దేశవ్యాప్తంగా 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర సగటున రూ.350ల మేర తగ్గింది. చెన్నైలో ప్రస్తుతం 24 క్యారెట్ల పసిడి ధర రూ.1,57,960గా ఉంది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,44,300గా ఉంది. ముంబైలో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,55,730గా, 22 క్యారెట్ల



పసిడి ధర రూ.1,42,750గా ఉంది. దేశరాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.1,55,880గా, 10 గ్రాముల ఆర్నమెంటల్ పసిడి ధర రూ.1,42,900గా ఉంది. అంతర్జాతీయ మార్కెట్‌లో ప్రస్తుతం ఔన్స్ (31.10 గ్రాములు) 24 క్యారెట్ల పసిడి ధర 4,444 డాలర్ల వద్ద, ఔన్స్ వెండి ధర 72 డాలర్ల వద్ద కొనసాగుతోంది.పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు, విదేశీ సంస్థాగత పెట్టుబడుల నిరవధిక ఉపసంహరణ నేపథ్యంలో కొత్త పెట్టుబడుల విషయంలో మదుపరులు వేచి చూసే ధోరణిని ప్రదర్శిస్తున్నారని మార్కెట్ వర్గాలు పేర్కొన్నాయి. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు బుధవారం రూ.5,616.56 కోట్లు, గురువారం రూ.4,447.06 కోట్ల నికర విక్రయాలు జరిపారు. డాలర్‌తో రూపాయి మారకం విలువ 2 పైసలు పెరిగి రూ.95.74 వద్ద ముగిసింది. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ ముడి చమురు పీపా ధర ఒకదశలో 2.5 శాతానికి పైగా తగ్గి 95.33 డాలర్లకు దిగివచ్చింది. ఢిల్లీ మార్కెట్లో 10 గ్రాముల మేలిమి బంగారం ధర రూ.700 పెరిగి రూ.1,60,300 పలకగా.. కిలో వెండి రూ.3,800 తగ్గుదలతో రూ.2,65,700కు దిగివచ్చింది. ఇంటర్నేషనల్ మార్కెట్లో ఔన్స్ (31.10 గ్రాములు) బంగారం ధర 4,472 డాలర్లు, సిల్వర్ 73.56 డాలర్ల స్థాయిలో ట్రేడయ్యాయి.

# వైభవంగా శ్రీకళ్యావణ వేంకటేశ్వరుడి బ్రహ్మోత్సవాలు

## శాస్త్రోక్తంగా చక్రస్నానం నిర్వహణ



**తిరుపతి,జూన్5(ఆర్ఎన్ఎ):** తిరుపతి సమీపంలోని నారాయణవనంలోని శ్రీ పద్మావతి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో చివరి రోజైన శుక్రవారం చక్రస్నానం వైభవోపేతంగా, శాస్త్రోక్త్రంగా నిర్వహించారు. ఈ దివ్య ఘట్టాన్ని దర్శించేందుకు పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు భక్తి పారవశ్యంలో పుణ్యస్నానాలు ఆచరించి స్వామివారి అనుగ్రహాన్ని పొందారు. అంతకుముందు ఉదయం 7 గంటల నుండి 8.15 గంటల వరకు స్వామి, అమ్మవార్లకు పల్లకీ ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. అనంతరం పుష్కరిణి సమీపంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారికి, శ్రీ సుదర్శన చక్రత్తాళ్వార్లకు స్నపన తిరుమంజనం ఘనంగా నిర్వహించారు. ఉదయం 9.15 గంటల నుండి 10.30 గంటల వరకు పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంతో అభిషేకాలు నిర్వహించి విశేష పూజలు చేశారు. అనంతరం ఉదయం 10.30 గంటలకు శ్రీ సుదర్శన చక్రత్తాళ్వార్లకు చక్రస్నానం ఘనంగా నిర్వహించారు. తొమ్మిది రోజుల పాటు నిర్వహించిన బ్రహ్మోత్సవాల్లో జరిగిన అన్ని సేవలు సఫలమై, లోకక్షేమం, సకాల వర్షాలు, ప్రజల సుఖశాంతులు, ఆయురారోగ్యాల కోసం చక్రస్నానం నిర్వహించినట్లు ఆగమ పండితులు తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో పాల్గొని చక్రస్నానాన్ని దర్శించిన భక్తులు సమస్త పాప విముక్తులై, ఐశ్వర్యాలు, ధనధాన్య సమృద్ధిని పొందుతారని విశ్వాసం. రాత్రి 7 గంటల నుండి 8 గంటల వరకు ధ్వజావరోహణం నిర్వహించి తొమ్మిది రోజుల పాటు వైభవంగా సాగిన బ్రహ్మోత్సవాలకు పూర్ణాహుతి పలుకనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో నాగరత్న, సూపరింటెండెంట్ శ్రీనివాసులు రెడ్డి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు నాగరాజు, చెంగల్రాయులు, అర్చకులు, అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# మాజీ ప్రియురాలి దారుణ హత్య

- కత్తితో పొడిచి దారుణంగా హత్య చేసిన దుండగుడు
- అనంతరం అదే కత్తితో పొడుచుకున్న దుర్మార్గుడు
- యువతి మృతి..యువకుడి పరిస్థితి విషమం

**చండీఘడ్,జూన్5(ఆర్ఎన్ఎ):** పంజాబ్‌లో దారుణం చోటుచేసుకుంది. ఓ యువతి మాజీ ప్రియుడి చేతిలో దారుణ హత్యకు గురైంది. మాజీ ప్రియుడు ఆ యువతిని 20 సార్లు కత్తితో పొడిచి చంపాడు. యువతిని చంపిన తర్వాత అదే కత్తితో తనను తాను పొడుచుకుని ఆత్మహత్యకు యత్నించాడు. గురువారం రాత్రి ఈ సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల్లోకి వెళితే.. మొహాలికి చెందిన హర్విందర్ మన్ అలియాస్ హ్యారీ, డింపుల్ మూడేళ్ల క్రితం ఓ కంపెనీలో కలిసి పని చేశారు. ఈ నేపథ్యంలోనే ఇద్దరి మధ్యా పరిచయం ఏర్పడింది. పరిచయం ప్రేమగా మారింది. కొన్ని నెలల క్రితం ఇద్దరూ కొత్త కంపెనీలో చేరారు. కొత్త కంపెనీలో చేరిన కొంతకాలం వీరి బంధం సజావుగానే సాగింది. తర్వాత నుంచి గొడవలు మొదలయ్యాయి. కొద్దిరోజుల క్రితం ఇద్దరూ విడిపోయారు. డింపుల్‌తో విడిపోవటం హ్యారీకి ఇష్టం లేదు. మళ్లీ ఆమెతో ఒక్కడవ్వడానికి ప్రయత్నాలు చేస్తున్నాడు. డింపుల్ ఇందుకు ఒప్పుకోవటం లేదు. దీంతో అతడు డిప్రెషన్‌లోకి వెళ్లిపోయాడు. గురువారం డింపుల్ డ్యూటీలో ఉండగా.. రాత్రి 7.40 గంటల ప్రాంతంలో హ్యారీ ఆఫీస్‌కు వచ్చాడు. ఆమెతో గొడవ పెట్టుకున్నాడు. ఈ నేపథ్యంలోనే కత్తితో డింపుల్‌ను 20 సార్లు అతి కిరాతకంగా పొడిచాడు. తర్వాత అదే కత్తితో తన గొంతులో 30 సార్లు పొడుచుకుని ఆత్మహత్యకు యత్నించాడు. రక్తపు మడుగులో పడి ఉన్న ఇద్దరినీ సహోద్యోగులు ఆస్పత్రికి తరలించారు. పోలీసులకు సమాచారం అందించారు. డింపుల్‌ను పరీక్షించిన వైద్యులు ఆమె చనిపోయినట్లు ధ్రువీకరించారు. హ్యారీ పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. హత్యకు గల కారణాలను అన్వేషిస్తున్నారు.

# మమత పార్టీకి మరో షాక్

## బిధ్నానగర్ మేయర్ కృష్ణాచక్రవర్తి రాజీనామా

**కోల్‌కతా,జూన్5(ఆర్ఎన్ఎ):** పశ్చిమ బెంగాల్‌లో అధికార తృణమూల్ కాంగ్రెస్‌కు మరో ఎదురుదెబ్బ తగిలింది. బిధాన్నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కృష్ణా చక్రవర్తి.. గురువారం తన పదవికి రాజీనామా చేశారు. వ్యక్తిగత కారణాల వల్లే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారామె. రాజీనామా అనంతరం ఆమె మాట్లాడుతూ.. 'ఇది పూర్తిగా నా వ్యక్తిగత నిర్ణయం. 16 ఏళ్లుగా నేనీ బాధ్యతలు నిర్వర్తిస్తున్నాను. ఎవరి పట్లా నాకే అసంతృప్తి లేదు. నిబంధనల ప్రకారమే రాజీనామా చేశా. నాకు నేను కొంత సమయం కేటాయించాలి అనుకుంటున్నాను. కౌన్సిలర్‌గా కొనసాగుతూ ప్రజలకు సేవ చేయదలచుకున్నాను' అని చెప్పారు. టీఎంసీ అధినేత్రి, మాజీ సీఎం మమతా బెనర్జీకి సన్నిహితురాలిగా ఉన్న కృష్ణా చక్రవర్తి తన రాజీనామా లేఖను మున్సిపల్ కమిషనర్‌కు అందజేశారు. స్థానిక కార్పొరేషన్ అధికారులూ ఆమె రాజీనామా లేఖ అందిన విషయాన్ని ధ్రువీకరించారు. అలాగే రాష్ట్ర పురపాలక వ్యవహారాల శాఖ మంత్రి, అదనపు ప్రధాన కార్యదర్శికి కూడా లేఖ ప్రతులను పంపినట్లు అధికారులు తెలిపారు. ఆమె రాజీనామా ఆమోద పక్రియ ప్రభుత్వ నిబంధనల ప్రకారం జరుగుతుందని స్పష్టం చేశారు.

# పోలీసుల అదుపులో నేపాలీ గ్యాంగ్

## మల్కాజిగిరి చోరీ కేసులో పట్టివేత

**హైదరాబాద్,జూన్5(ఆర్ఎన్ఎ):** రాష్ట్రంలో సంచలనం సృష్టించిన మల్కాజిగిరి చోరీ కేసులో నేపాలీ గ్యాంగ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గత నెలలో మల్కాజిగిరి పరిధిలోని రిటైర్డ్ ప్రొఫెసర్ నివాసంలో నేపాలీ ముఠా భారీ చోరీకి తెగబడింది. ఇప్పటికే ఈ కేసులో ఇద్దరు కీలక సూత్రధారులను పోలీసులు అరెస్ట్ చేశారు. తాజాగా మరో నలుగురిని పుణెలో అదుపులోకి తీసుకున్నారు. మొత్తం ఆరుగురు సభ్యులు పోలీసు కస్టడీలో ఉన్నారు. వీరిని ప్రస్తుతం పుణె నుంచి హైదరాబాద్‌కు తరలిస్తున్నట్లు మల్కాజిగిరి పోలీసులు తెలిపారు. రిటైర్డ్ ప్రొఫెసర్ ఇంట్లో రాత్రి సమయంలో చొరబడిన నేపాలీ గ్యాంగ్.. లక్షల రూపాయల విలువైన నగలు, నగదు, ఇతర వస్తువులను అపహరించింది. ఈ చోరీ హైదరాబాద్‌లో తీవ్ర చర్చనీయాంశమైంది. వెంటనే కేసు నమోదు చేసిన మల్కాజిగిరి పోలీసులు.. సీసీటీవీ ఫుటేజ్‌లు, సెల్‌ఫోన్ లొకేషన్ డేటా ఆధారంగా గ్యాంగ్‌ను ట్రాక్ చేశారు. నేపాలీ ముఠా దేశంలోని వివిధ నగరాల్లో చోరీలకు పాల్పడినట్లు పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో తేలింది.

# పాలన చేతగాక పోతే రాజీనామా చేయండి

## ధాన్యం కొనుగోళ్లకు ప్రణాళిక లేకుంటే ఎలా... కేంద్రాన్ని తిడుతూ సమస్యలను దాటవేస్తారా... సిఎం రేవంత్‌పై మండిపడ్డ ఎంపి అర్వింద్

**హైదరాబాద్,జూన్5(ఆర్ఎన్ఎ):** పాలన చేతకాకపోతే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్.. సీఎం రేవంత్ రెడ్డిపై విమర్శలు గుప్పించారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ధాన్యం కొనుగోలు విషయంలో కేంద్ర ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తూ, బీజేపీ నేతల ఇళ్ల ముందు ధాన్యం పోస్తామని సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యంగా ఉన్నాయని అన్నారు. రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి రైతుల సమస్యలను పరిష్కరించాల్సింది పోయి రాజకీయాలు చేయడం తగదని అరవింద్ వ్యాఖ్యానించారు. ఇది సిఎంగా ఆయన వైఫల్యానికి నిదర్శనమని అన్నారు. వరికోతలు ప్రారంభమయ్యే ముందే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో విఫలమై కేంద్రంపై నెపం మోపడం సరికాదని విమర్శించారు. రాష్ట్రంలో ఎంత పంట ఉత్పత్తి అవుతుందో ముందుగానే అంచనా వేసి ప్రణాళికలు రూపొందించకుండా కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు



చేయడం సరికాదని అరవింద్ వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలన చేతకాకపోతే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.దొంగ ఇసుక, మొరం రవాణా కోసం ట్రాక్టర్లు, లారీలు అందుబాటులో ఉంటే, రైతుల ధాన్యాన్ని తరలించేందుకు మాత్రం కొరత వస్తుందా? అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎఫ్‌సీఐకి లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం బకాయిలు చెల్లించాల్సి ఉందని పేర్కొన్నారు. ధాన్యాన్ని ఇళ్ల ముందు కుమ్మరిస్తామనడం రైతులను అవమానించడమేనని అన్నారు. అలాగే ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టుపైనా విమర్శలు చేసిన ఆయన, ప్రస్తుతం ఉన్న నగర సమస్యలను పరిష్కరించకుండా కొత్త నగరాల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. నిరుద్యోగ భృతి, గ్రామీణ అభివృద్ధి, సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణ వంటి అంశాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. తెలంగాణ ప్రయోజనాలకు అనుకూలంగా ముఖ్యమంత్రి ఇప్పటివరకు కేంద్రం ముందు బలమైన వాదన వినిపించలేదని అరవింద్ విమర్శించారు. కాంగ్రెస్ నాయకత్వం, రాష్ట్ర ప్రభుత్వ పనితీరుపై పలు ప్రశ్నలు లేవనెత్తుతూ, ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

# రాత్రి భోజనం తర్వాత అరటిపండు తినడం మంచిదేనా!



అరటిపండ్లు ఈ భూమి మీద అత్యంత ప్రాచుర్యం పొందిన పండ్లలో ఒకటి. వీటిని ప్రపంచమంతటా తింటారు మరియు రకరకాల వంటలలో ఉపయోగిస్తారు. రాత్రిపూట అరటిపండు తినడాన్ని నిరుత్సాహపరిచే కొన్ని ఔషధ పద్ధతులు ఉన్నాయి. అనారోగ్యాన్ని ప్రేరేపించడానికి ఇది గొప్ప మార్గం అని కొందరు నమ్ముతారు. అది నిజమా అబద్ధమా చూద్దాం. రాత్రిపూట అరటిపండ్లు తినడం గురించి సహజంగా తప్పు లేదా అసురక్షితంగా ఏమీ లేదని పరిశోధనలో తేలింది. మీరు ఖచ్చితంగా నిద్రించడానికి ముందు మీ అద్భుతమైన రుచిని కలిగిన అరటిని తినాలనుకుంటే నిరభ్యంతరంగా మీరు ముందుకు వెళ్లి ఆనందించవచ్చు. కానీ రాత్రిపూట దీనిని నివారించడానికి కారణాలు కూడా ఉన్నాయి. రాత్రిపూట అరటిపండ్లు తినడం వల్ల ముందుగా ఉన్న జలుబు మరియు దగ్గుతో సంబంధం ఉంటుంది, కానీ అరటి ఒక పెద్ద పండు. దీని అర్థం జీర్ణం కావడానికి చాలా సమయం పడుతుంది. మీరు సాయంత్రం ఒకదాన్ని ఆస్వాదించవలసి వస్తే నిద్రించడానికి కొన్ని గంటల ముందు తప్పకుండా తినవచ్చను నిపుణుల అభిప్రాయం.

**ఆయుర్వేదం ఇదే చెబుతుంది**

ఆయుర్వేదం ప్రకారం, రాత్రి అరటిని తినడం సురక్షితం కాదు. అరటిని రాత్రిపూట తినకూడదు. ఎందుకంటే ఇది దగ్గు మరియు జలుబు కలిగిస్తుంది. జీర్ణం కావడానికి చాలా సమయం పడుతుంది.

**పోషకాహార నిపుణులు ఏమి చెబుతారు?**

ఫిట్‌నెస్, న్యూట్రిషన్ నిపుణుడు శశాంక్ రాజన్ ప్రకారం అరటి చాలా ఆరోగ్యకరమైనది మరియు ఇది శరీరానికి శక్తిని ఇస్తుంది. కానీ దగ్గు మరియు జలుబు, ఉబ్బసం లేదా సైనస్‌తో బాధపడేవారు రాత్రి అరటి తినడం మానుకోవాలి. వ్యాయామం తర్వాత అరటి తినడానికి ఉత్తమ మార్గం సాయంత్రం.

**కడుపు ఆమ్లాన్ని నియంత్రిస్తుంది**

అధ్యయనాల ప్రకారం, స్ట్రీట్ ఫుడ్స్ ఎక్కువ ఆహారం తీసుకునే వారికి అరటి మంచి ఎంపిక. రాత్రి అరటిపండు తినడం వల్ల గుండెల్లో మంట, కడుపు పూతల తగ్గుతాయి.

**రాత్రి మంచిగా నిద్ర వస్తుంది**

రోజంతా మీ అలసట తర్వాత అరటిపండు తినడం వల్ల దానిలోని పొటాషియం కండరాల నుండి ఉపశమనం



లభిస్తుంది. మీరు సాయంత్రం ఒకటి లేదా రెండు అరటిపండ్లు తింటే మీకు రాత్రి మంచిగా నిద్ర వస్తుంది. ఒక పెద్ద అరటి పండులో 487 ఎంజి పొటాషియం ఉంది అని శశాంక్ చెప్పారు. పెద్దవారి శరీరానికి పొటాషియం కన్నా ఒక శాతం ఎక్కువ అవసరం. పొటాషియం సుమారు 10 శాతం ఎక్కువ.

**బరువు పెరగరు**

ఒక అరటిలో 105 కేలరీలు మాత్రమే ఉన్నాయి. మీరు విందులో 500 కేలరీల కన్నా తక్కువ కావాలనుకుంటే, మీకు రెండు అరటిపండ్లు మరియు ఒక కప్పు వెన్న తీసిన పాలు తీసుకోవచ్చు.

**కోరికను తొలగిస్తుంది**

మీరు అర్ధరాత్రి డెజర్ట్ తినాలనుకుంటే, మీరు అరటిపండు తినవచ్చు. ఎందుకంటే ఇందులో ఎక్కువ చక్కెర, అధిక కేలరీలు ఉంటాయి. తీపి తినాలనే కోరికను తీర్చడానికి అరటి ఉత్తమం. అదేవిధంగా, శరీరానికి ఎక్కువ విటమిన్లు మరియు ఫైబర్ లభిస్తుంది.

**అనేక వ్యాధులకు అద్భుతమైన సంరక్షణను**

అరటిపండ్లు వివిధ వ్యాధులకు మంచి సంరక్షణ. పురుగు కాటు, దురద, చర్మం ఎర్రబడినప్పుడు అరటి నిమిషాల్లో ఉపశమనం పొందుతుంది. టైప్ -2 డయాబెటిస్‌ను నియంత్రిస్తుంది, బరువు తగ్గించే ప్రయత్నాలకు దోహదం చేస్తుంది మరియు నాడీ వ్యవస్థను నిర్వహించడానికి సహాయపడుతుంది. విటమిన్ బి -6 రక్తంలో తెల్ల రక్త కణాల సంఖ్యను పెంచడం ద్వారా రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడుతుంది. మంచి ఐరన్ కంటెంట్ రక్తహీనతతో బాధ పడుతున్నవారిని పోషించడానికి సహాయపడుతుంది.

**ఆహారం నుండి ఇతర పోషకాలను గ్రహించడంలో సహాయపడుతుంది**

అరటిలోని కరిగే ఫైబర్ కడుపులో కరిగి జీర్ణక్రియకు అవసరమైన కొన్ని మంచి బ్యాక్టీరియా పెరుగుదలకు సహాయపడుతుంది. ప్రీబయోటిక్ అని పిలువబడే ఈ దృగ్విషయం, ఇతర ఆహారాల ద్వారా సులభంగా జీర్ణమయ్యే ఆహారాన్ని జీర్ణం చేయడానికి ఈ బ్యాక్టీరియా సహాయపడుతుంది. జీర్ణక్రియకు సహాయపడే ఇతర ఎంజైమ్‌లను కూడా ఉత్పత్తి చేస్తుంది. ఈ ఎంజైములు అధిక ప్రోటీన్ చక్కెర ఆహారాలను (ఉదా. మాంసం) జీర్ణం చేయడానికి అవసరం.

**ముగింపు:** అరటిలో చాలా పోషకాలు ఉన్నాయి మరియు ఇది నిద్రించడానికి సహాయపడుతుంది. రాత్రి అరటిని విస్మరించడం మంచిది కాదు. కానీ ఉబ్బసం, సైనస్ మరియు జలుబు ఉన్నవారు రాత్రి అరటిని విస్మరించవచ్చు.

# రోజూ 2 లవంగాలు.. అద్భుతం జరుగుతుంది.. మీకు తెలుసా?



అత్యంత ప్రాచుర్యం పొందిన సుగంధ ద్రవ్యాలలో ఒకటి మొగ్గ ఆకారపు లవంగం. ఇది వంటలో మంచి వాసన, రుచిని ఇస్తుంది. అదనంగా, ఈ పదార్థం అనేక ఔషధ లక్షణాలతో సమృద్ధిగా ఉంటుంది. పంటి నొప్పి నుండి ఉపశమనం పొందవచ్చని అందులో తెలుసుకున్నాము. ఇది కాకుండా ఇది శరీరంలో చాలా మాయాజాలాలను కలిగిస్తుందని మీకు తెలుసా? రోజూ లవంగం తింటే శరీరానికి చాలా ప్రయోజనాలు ఉన్నాయి. లవంగాలు కొద్దిగా ఆల్కలీన్ అయినప్పటికీ, వాటిలో యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇది యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ సెప్టిక్, యాంటీ వైరల్, యాంటీ మైక్రోబియల్ లక్షణాలతో నిండి ఉంటుంది. రోజూ ఇలాంటి లవంగాలని నమలడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటో చూద్దాం. రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది రోగనిరోధక వ్యవస్థకు తోడ్పడటానికి మనం తినే ఉత్తమమైన ఆహారాలలో లవంగం ఒకటి. ఎందుకంటే ఇవి శరీరంలో తెల్ల రక్త కణాల సంఖ్యను పెంచుతాయి. ఇది ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి కూడా సహాయ పడుతుంది. వాటిలో విటమిన్ సి కూడా ఉంటుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది జీర్ణ సమస్యల నుండి ఉపశమనం పొందటానికి లవంగం పురాతన కాలం నుండి ఉపయోగించబడింది, ఎందుకంటే ఇది జీర్ణ ఎంజైమ్‌ల ఉత్పత్తిని పెంచుతుంది. లవంగం కూడా వికారం తగ్గిస్తుంది. లవంగంలోలో ఫైబర్ అధికంగా ఉంటుంది, ఇది జీర్ణ ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది. మలబద్దకాన్ని నివారిస్తుంది. జీర్ణ సమస్యలకు చికిత్స చేయడానికి, మీరు లవంగాన్ని నమలవచ్చు లేదా లవంగా పొడిని తేనెతో కలిపి తినవచ్చు. పంటి నొప్పి నుండి ఉపశమనం లవంగాలలో అనాల్జేసిక్ లక్షణాలను కలిగి ఉంది. మీకు తీవ్రమైన పంటి నొప్పి ఉంటే, మీరు వైద్యుడి వద్దకు వెళ్ళే వరకు బాధాకరమైన ప్రదేశంలో లవంగం కొరికి పట్టండి. పంటి నొప్పి వల్ల కలిగే అసౌకర్యాలను వదిలించుకోవచ్చు. ఆరోగ్యకరమైన కాలేయం మనం తీసుకునే ఔషధాల జీవక్రియ , నిర్విషీకరణకు కాలేయం కారణం. రోజూ 2 లవంగాలను నమలడం ద్వారా యూజీనాల్ కాలేయ పనితీరును మెరుగుపరుస్తుంది, కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. తలనొప్పిని తగ్గిస్తుంది లవంగాలలోని యూజీనాల్ అనాల్జేసిక్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను ఇస్తుంది. మీరు తలనొప్పిని అనుభవిస్తే, లవంగం తీసుకొని దాన్ని వదిలించుకోవచ్చు. మీరు లవంగాలు రెండు విధాలుగా ఉపయోగించవచ్చు. మీరు అందులో లవంగాలు తీసుకోవచ్చు లేదా లవంగా నూనెను ప్రభావిత ప్రాంతంపై వేయవచ్చు. మీరు లవంగాలు తింటుంటే, మీరు లవంగా పొడి, రాళ్ళ ఉప్పును ఒక టంబ్లర్ పాలలో కలపవచ్చు, నొప్పి నుండి బయటపడటానికి త్రాగవచ్చు. మీరు దీన్ని సమయోచితంగాఉపయోగించాలనుకుంటే, లవంగాలను కొబ్బరి నూనెలో నానబెట్టి, నుదిటిపై నూనెను మసాజ్ చేయండి. ఎముకలు, కీళ్ళకు మంచిది ఫ్లేవనాయిడ్లు, మాంగనీస్, యూజీనాల్ వంటి తిమ్మిరిలోని కొన్ని పదార్థాలు ఎముక,ఉమ్మడి ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తాయి. ఈ పదార్థాలు ఎముక సాంద్రతను పెంచుతాయి.

ఎముక కణజాలం ఏర్పడటానికి, ఆరోగ్యకరమైన ఖనిజాలను ఎముకలకు బదిలీ చేయడానికి సహాయపడతాయి. దుర్వాసనను నివారిస్తుంది ఈ రోజు చాలా మంది ఎదుర్కొంటున్న నోటి సమస్యలలో దుర్వాసన ఒకటి. మీరు ఈ దుర్వాసనను అంతం చేయాలనుకుంటే, రోజూ 2 లవంగాలు తినండి. ఇది యాంటీ బాక్టీరి యల్ లక్షణాలను కలిగి ఉంటుంది,చెడు శ్వాసను కలిగించే బ్యాక్టీరియాను చంపుతుంది.

# 1000 ఏండ్ల నాటి ఆలయం.. ఆ గుడిలో ఒక్క సీన్ తీసినా సినిమా హిట్టే



మన దేశంలో ఉన్న ఒక్కో ఆలయానికి ఒక్క ప్రత్యేకత ఉంటుంది. వాటిలో కొన్ని చారిత్రకంగా గుర్తింపు పొందితే, మరి కొన్ని స్థలపురాణం వల్ల ప్రసిద్ధి పొందాయి. మరికొన్ని ఆలయాలు శిల్పకళ వల్ల గుర్తింపు పొందాయి. కానీ ఓ ఆలయం మాత్రం సినిమా షూటింగులతో చాలా ఫేమస్ అయ్యింది. ఇంతకీ ఆలయం ఎక్కడుంది అనుకుంటున్నారా.. అదేనండి తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కు అతి సమీపంలో ఉన్న అమ్మపల్లి సీతారామాలయం. ఈ ఆలయం సినిమా షూటింగులు, పెళ్లిళ్లు జరిగే స్పాట్‌గా చాలా పాపులర్ అయ్యింది. ఈ ఆలయం హైదరాబాద్ నుంచి సుమారు 30 కిలోమీటర్లు, శంషాబాద్ బస్‌స్టాప్ నుంచి 5 కిలోమీటర్లు దూరంలో ఉంటుంది. ఈ గుడిని 13వ శతాబ్దంలో వేంగి రాజులు కట్టించారని పురాణాలు చెబుతున్నాయి. గర్భగుడిలో ఉన్న శ్రీరాముడి విగ్రహం దాదాపు వెయ్యేళ్ల పాతదట. ఈ గుడికి 7 అంతస్తుల గోపురం, గోపురం పై భాగంలో శేషతల్పసాయిగా విరాజిల్లే విష్ణుమూర్తి విగ్రహం, చుట్టూ పెద్ద కారిడార్, మకర తోరణాలు ఇవన్నీ చూడడానికి అద్భుతంగా ఉంటాయంటున్నారు అక్కడికి వెళ్లే భక్తులు. ఇక మరో విషయం ఏంటంటే సాధారణంగా రాములవారి గర్భగుడిలో హనుమంతుడు కూడా ఉంటాడు. కానీ ఇక్కడ మాత్రం హనుమంతుడు గర్భగుడిలో కాకుండా బయట ధ్వజస్తంభం దగ్గర దర్శనమిస్తాడు. ఆలయం చుట్టూ పచ్చని కొబ్బరి తోటలు, పాత కోనేరు ఉంటాయి. మొత్తం గుడి దాదాపు 9 ఎకరాల విస్తీర్ణంలో ఉంది. ఇక్కడ సీతమ్మవారు కొలువై ఉండడంతో ఈ ఊరికి అమ్మపల్లి అని పేరు వచ్చిందట. ఇక్కడి రాములు కళ్యాణ రాముడిగా, సీతమ్మవారు సంతాన ప్రసాదినిగా భక్తుల పూజలు అందుకుంటున్నారు. పెళ్లి కావాలనుకునే వాళ్లు, సంతానం కోసం ప్రార్థించే వాళ్లు ఇక్కడికి వచ్చి మొక్కితే చాలు తీరిపోతుందంటున్నారు భక్తులు. ఈ ఆలయంలోని రాముడు కుడి చేతిలో బాణాలు, ఎడమచేతిలో విల్లు పట్టుకుని కోదండ రాముడిగా కనిపిస్తాడు. ఆలయం ముఖమంటపంలో కూర్మం విగ్రహం ఉండడం వల్ల గుడి దర్శనం మోక్షం ఇస్తుందన్న నమ్మకం ఉంది. గరుత్మంతుడు విగ్రహం కూడా ఇక్కడే ఉంటుంది. ఇక ఈ ఆలయంలో మరో విశేషం గురించి చెప్పాలంటే ఇక్కడ షూటింగ్ చేసిన సినిమాలు కచ్చితంగా హిట్టవుతాయన్న నమ్మకం సినిమా వర్గాల్లో బలంగా ఉంది. ముఖ్యంగా 'మురారి' సినిమా ఇక్కడ షూట్ చేసి సూపర్ హిట్ అవడంతో, తర్వాత చాలాసినిమాలు ఇక్కడే కొన్ని సన్నివేశాలు తీశారట. కనీసం ఒక్క సీన్ అయినా ఇక్కడ తీస్తే సినిమా సక్సెస్ అవుతుందన్న నమ్మకం కూడా ఉంది. అలాగే ఇక్కడ వివాహాలు కూడా ఎక్కువగా జరుగుతుంటాయి. ఇక్కడ పెళ్లి చేసుకుంటే పుణ్యం కలుగుతుందని భావిస్తారు. అలా చారిత్రాత్మకంగా, పౌరాణికంగా, సినిమాల వల్ల అన్నీ కలిపి ఈ అమ్మపల్లి సీతారామాలయంకి ఓ ప్రత్యేకమైన స్థానం, గుర్తింపు వచ్చింది.

# అభిజిత్ దిప్కేలను అడ్డుకుంటే అల్లర్లు

### సోషల్ మీడియాలో అమిత్ కుమార్ వీడియో వైరల్

**న్యూఢిల్లీ,జూన్5(ఆర్ఎన్ఎ):** ఈ నెల 6న ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిర్వహించనున్న నిరసన కార్యక్రమానికి ముందు కాక్రోచ్ జనతా పార్టీకి చెందిన ఓ వీడియో తీవ్ర దుమారం రేపుతోంది. సీజేపీకి మద్దతుదారుడిగా ఉన్న ఓ వ్యక్తి చేసిన వ్యాఖ్యలు.. సోషల్ మీడియాలో వైరల్ కావడంతో చర్చనీయాంశమైంది. ఈ వైరల్ వీడియోలో అమిత్ కుమార్ సింధ్ అనే వ్యక్తి నిరసనలో పాల్గొనే వారినుద్దేశించి మాట్లాడుతూ.. 'ఉద్యమ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కేను విమానాశ్రయంలో ఇమ్మిగ్రేషన్ అధికారులు అడ్డుకుంటే అక్కడే అల్లర్లు చెలరేగుతాయి' అని చెప్పినట్టు తెలుస్తోంది. అంతేకాకుండా.. నిరసనకారులు తమ రక్షణ కోసం పెప్పర్ స్ప్రేలు, కర్రలు వంటి వాటిని వెంట తెచ్చుకోవాలని సూచించినట్లూ ఆ వీడియోలో ఉంది. పోలీసులు నిరసనను అడ్డుకునే అవకాశముందని, ఎలాంటి పరిస్థితులెదురైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని పేర్కొన్నట్లు తెలుస్తోంది. ఆ వీడియోలోని అత్యంత వివాదాస్పద భాగంలో.. 'ఇప్పటివరకు చాలా భరించాం. ఈసారి హద్దులు దాటుతాం. నేపాల్‌ను నిర్మిస్తాం' అని వ్యాఖ్యానించినట్లు సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. ఈ వ్యాఖ్యలపై పలువురు నెటిజన్లు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా.. సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే ఈనెల 6న భారత్‌కు రానున్నట్లు సమాచారం. అనంతరం పార్లమెంట్ స్ట్రీట్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి.. జంతర్‌మంతర్ వద్ద నిరసన చేపట్టేందుకు అనుమతులు కోరనున్నట్లు తెలుస్తోంది. ఈ వీడియోపై వివాదం చెలరేగినప్పటికీ.. తమ ఉద్యమం పూర్తిగా శాంతియుతంగానే సాగుతుందని అభిజీత్ దీప్కే అన్నారు. రాజ్యాంగంపై తనకు పూర్తి విశ్వాసముందని, ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడికి తమ అభిప్రాయాన్ని వ్యక్తపరిచే హక్కు ఉందని ఆయన పేర్కొన్నారు. ఏది ఏమైనా.. జూన్ 6కు సమయం సమీపిస్తున్న నేపథ్యంలో.. నిరసన కార్యక్రమం శాంతియుతంగా, చట్టబద్ధమైన పరిమితుల్లోనే కొనసాగుతుందా అన్నది ఆసక్తికరంగా మారింది. పరీక్షల ప్రశ్నపత్రాల లీకులు, ఉద్యోగ నియామకాల్లో అవకతవకల అంశాలపై చేపట్టిన ప్రచారాలతో.. సీజేపీకి మద్దతు పెరిగింది. నీట్, సీబీఎస్ఈ, సీయూఈటీ, ఎస్ఎస్‌సీ జీడీ వంటి పరీక్షలకు సంబంధించిన వివాదాల వల్ల దేశవ్యాప్తంగా సుమారు 95 లక్షల మంది యువత ప్రభావితమయ్యారని ఆ సంస్థ పేర్కొంటోంది.

# ట్రెక్కింగ్‌కు వెళ్లిన యువతి అదృశ్యం

### స్నేహితులను అరెస్ట్ చేసి విచారణ

**డెహ్రాడూన్,జూన్5(ఆర్ఎన్ఎ):** స్నేహితులతో కలిసి ట్రెక్కింగ్‌కు వెళ్లిన ఓ యువతి కనిపించకుండా పోయింది. 6 రోజులు గడుస్తున్నా ఆమె ఆచూకీ దొరకలేదు. పోలీసులు ఆమె స్నేహితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఉత్తరాఖండ్‌లోని నైనితాల్‌కు చెందిన బబితా పాండే అనే యువతి ఎంబీఏ చేస్తోంది. వారం రోజుల క్రితం ఆమె తన స్నేహితులు హర్మన్‌పాల్ సింగ్, హర్మన్ ప్రీత్ సింగ్‌లతో కలిసి టూర్‌కు వెళ్లింది. మే 25వ తేదీన వారు హర్సిల్, గంగోత్రితో పాటు చుట్టుపక్కల ఉన్న పర్యాటక ప్రదేశాల్లో తిరిగారు. ముగ్గురూ మే 28వ తేదీన రైతాల్ గ్రామానికి వెళ్లారు. ఆ రోజు అక్కడే ఉన్నారు. మరుసటి రోజు రైతాల్ నుంచి దయారా బుగ్యాల్‌కు ట్రెక్కింగ్ మొదలెట్టారు. ఆ రాత్రి గోయ్ బేస్ క్యాంప్‌లో బస చేశారు. అర్ధరాత్రి నుంచి బబిత కనిపించకుండాపోయింది. బబిత స్నేహితులు ఆమె కోసం వెతికారు. ఆమె ఎక్కడా కనిపించకపోవటంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఆర్మీ, ఇండో – టిబెటన్ బోర్డర్ పోలీస్, స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్, నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్, పోలీస్, ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌కు చెందిన 150 మంది ఆమె కోసం వెతుకుతున్నారు.

# రాష్ట్రంలో తగ్గని ఎండల తీవ్రత

- అంగన్‌వాడీ కేంద్రాలకు 14 వరకు సెలవులు
- 15న తిరిగి ప్రారంభించాలని ఆదేశాలు

**హైదరాబాద్ ,జూన్5(ఆర్ఎన్ఎ):** రాష్ట్రంలో భానుడి భగభగలకు జనం అల్లాడిపోతున్నారు. మునుపెన్నడూ లేని విధంగా మే నెల ముగిసినా ఎండల తీవ్రత, వడగాల్పుల ప్రభావం ఏమాత్రం తగ్గడం లేదు. ఈ నేపథ్యంలో చిన్న పిల్లలు, విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలకు వేసవి సెలవులను పొడిగించింది. మంత్రి సీతక్క ఆదేశాల మేరకు మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ శృతి ఓఝు వేసవి సెలవులను జూన్ 13 వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. జూన్ 14వ తేదీన ఆదివారం కావునా.. జూన్ 15 నుండి ఈ కేంద్రాలు యథావిధిగా తిరిగి పనిచేయడం ప్రారంభిస్తాయి. నిజానికి ముందస్తు ప్రణాళిక ప్రకారం జూన్ 2వ తేదీ నుంచే అంగన్‌వాడీ కేంద్రాలను, పాఠశాలలను పునఃప్రారంభించాలని ప్రభుత్వం భావించింది. అయితే, జూన్ మొదటి వారంలో కూడా ఉష్ణోగ్రతలు 40 నుండి 45 డిగ్రీల సెల్సియస్ దాటుతుండటం, మధ్యాహ్నం వేళల్లో తీవ్రమైన ఉష్ణగాలులు వీస్తుండటంతో తల్లిదండ్రుల నుంచి ఆందోళన వ్యక్తమైంది. చిన్న పిల్లలు ఎండ దెబ్బకు గురయ్యే ప్రమాదం ఉండటంతో ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకుంది. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలకు సైతం ఎండల తీవ్రత కారణంగా వేసవి సెలవులను పొడిగించిన సంగతి తెలిసిందే. పాఠశాలల మాదిరిగానే అంగన్‌వాడీ కేంద్రాలను కూడా జూన్ 14 వరకు మూసి ఉంచాలని, విద్యాసంస్థలతో పాటే జూన్ 15న ఒకేసారి తెరవాలని ప్రభుత్వం భావిస్తోంది. అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే వారు 3 నుండి 6 సంవత్సరాల లోపు పిల్లలు కావడంతో వారికి రోగనిరోధక శక్తి తక్కువగా ఉంటుంది. ఇలాంటి వాతావరణంలో వారు బయటకు వస్తే వడదెబ్బ తగిలి డీహైడ్రేషన్, జ్వరం బారిన పడే అవకాశం ఉంది. అందుకే వైద్య ఆరోగ్య శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖల సమన్వయంతో ప్రభుత్వం ఈ పొడిగింపు నిర్ణయం తీసుకుంది. సెలవుల పొడిగింపు కేవలం చిన్న పిల్లల రాకకు మాత్రమే వర్తిస్తుంది. అయితే అంగన్‌వాడీల ద్వారా గర్భిణులు, బాలింతలకు అందే పౌష్టికాహారం పంపిణీకి ఎలాంటి ఆటంకం కలగకుండా అధికారులు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టనున్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల అంగన్‌వాడీ సిబ్బందితో పాటు, చిన్నారుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఢిల్లీ అగ్నిప్రమాద ఘటనలో మరో విషాదం

### ఒకే కుటుంబానికి చెందిన 8మంది దుర్మరణం

**న్యూఢిల్లీ,జూన్5(ఆర్ఎన్ఎ):** దక్షిణ ఢిల్లీలోని మాలవీయ నగర్‌లో గల ఫ్లోరిష్ స్టే రెస్టారెంట్‌లో బుధవారం ఉదయం జరిగిన ఘోర అగ్ని ప్రమాదం ఘటనలో 21 మంది ప్రాణాలు కోల్పోగా.. పలువురు గాయపడ్డారు. ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన 8 మంది మృతిచెందడం తీవ్ర విషాదాన్ని నింపింది. గురుగ్రామ్‌లోని సెక్టార్ 46కు చెందిన వివేక్ అగర్వాల్ అనే చార్టర్డ్ అకౌంటెంట్.. మ్యాక్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న తన తండ్రిని పరామర్శించేందుకు ఢిల్లీ వెళ్లారు. ఆయనతో పాటు తల్లి ప్రేమ్ లత, భార్య తర్జనీ అగర్వాల్, ఇద్దరు కుమార్తెలు జివిషా, వారియా, మరో ముగ్గురు బంధువులూ ఉన్నారు. వీరంతా బస చేసేందుకు.. ప్రమాదానికి గురైన ఫ్లోరిష్ స్టే బెడ్ అండ్ బ్రేక్‌ఫాస్ట్‌లో 2 గదులను బుక్ చేసుకున్నారు. వీరు అల్పాహారం తీసుకుంటుండగా ఒక్కసారిగా ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో మొత్తం 8 మంది ప్రాణాలు కోల్పోయారు. ఆ కుటుంబంలో ప్రాణాలతో మిగిలిన ఏకైక వ్యక్తి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వివేక్ అగర్వాల్ తండ్రి రాధేశ్యామ్ అగర్వాల్(80) మాత్రమే. ఒకే కుటుంబంలోని 8 మంది మరణించడంతో గురుగ్రామ్‌లో విషాద ఛాయలు అలుముకున్నాయి. కాగా.. డీఎన్ఏ టెస్టుల అనంతరం బంధువులకు మృతదేహాలను అప్పగిస్తామని అధికారులు పేర్కొన్నారు. బుధవారం ఉదయం 8:30 గంటలకు ఆ రెస్టారెంట్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఇరుకైన భవనం కావడంతో వేగంగా మంటలు వ్యాపించాయి. ఎంట్రీ, ఎగ్జిట్ ఒకేచోట ఉండటంతో అందులో ఉన్నవారు తప్పించుకునేందుకు వీలులేకుండా పోయింది. ప్రమాద సమయంలో అందులో సుమారు 40 మంది ఉన్నట్టు సమాచారం. వారిలో 21 మంది చనిపోగా.. కొందరు ప్రాణాలు కాపాడుకునేందుకు కిటికీలు, భవనం పైనుంచి దూకి తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో విదేశీయులే ఎక్కువ మంది ఉన్నట్టు తెలుస్తోంది. వీరంతా సెంట్రల్ ఆసియా, ఆఫ్రికా నుంచి చికిత్స కోసం అక్కడికి వచ్చినట్లు అధికారులు తెలిపారు. కాగా.. ఢిల్లీ ప్రభుత్వం బెడ్ అండ్ బ్రేక్‌ఫాస్ట్ పథకం కింద ఆ హోటల్‌కు లైసెన్స్ మంజూరు చేసింది. దీని ప్రకారం.. ఆ ప్రాపర్టీలో 6 గదులకే అనుమతి ఉండగా.. బేస్‌మెంట్‌లోని కొన్ని గదులతోపాటు మొత్తం 25 గదులతో ఆ రెస్టారెంట్‌ను నిర్వహిస్తున్నట్టు తెలుస్తోంది.

ఢిల్లీ అగ్నిప్రమాద ఘటన

# హోటల్ యజమాని అరెస్ట్

**న్యూఢిల్లీ,జూన్5(ఆర్ఎన్ఎ):** ఢిల్లీలోని మాల్వీయ నగర్‌లోని ఓ హోటల్‌లో బుధవారం జరిగిన అగ్నిప్రమాదంలో 21 మంది మృతిచెందిన ఘటనలో ఆ హోటల్ ఓనర్ లవ్‌కేశ్ బజాజ్‌ను నాలుగు రోజుల పోలీసు కస్టడీకి పంపిస్తూ ఢిల్లీ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. జుడిషియల్ మెజిస్ట్రేట్ భాను ప్రతాప్ సింగ్ ఈ ఆదేశాలు ఇచ్చారు. దర్యాప్తు కోసం కస్టడీలోకి తీసుకోవాలని ఢిల్లీ పోలీసులు అభ్యర్థించారు. అగ్నిప్రమాదం వేళ నిర్లక్ష్యం కింద కేసు బుక్ చేశారు. ఫ్లోరిష్ స్టే బీ అండ్ బీలో జరిగిన అగ్నిప్రమాదంలో మృతిచెందిన వారిలో ఎక్కువ శాతం మంది విదేశీయులు ఉన్నారు. సమీప ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న వారి బంధువులే ఆ మృతుల్లో ఉన్నారు. అయితే ఏ కారణం చేత మంటలు వ్యాపించాయో ఇంకా స్పష్టంగా తెలియలేదు. ఎ÷–లోరిష్ స్టే హోటల్ కోసం బెడ్ అండ్ బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్ కింద హోటల్ ఓనర్ బజాజ్ లైసెన్సు తీసుకున్నారు. కానీ ఆ లైసెన్సు ప్రకారం అతిథులకు కేవలం ఆరు రూమ్‌లు మాత్రమే ఉంటాయి. కానీ ప్రాథమిక విచారణ ప్రకారం.. ఎ÷–లోరిష్ స్టేలో 25 రూమ్‌లు ఆపరేటింగ్‌లో ఉన్నట్లు తెలిసింది. బేస్మెంట్‌లో ఉన్న అకామిడేషన్‌ను కూడా వాడుతున్నారు. ఆ ప్రాపర్టీకి మొత్తం ఓనర్ బజాజ్ ఒక్కడే. జై మిశ్రా అనే వ్యక్తికి మేనేజ్మెంట్ అప్పగించినట్లు ఆయన చెప్పారు. అయితే మిశ్రా కోసం ప్రస్తుతం పోలీసులు గాలిస్తున్నారు. అతను పరారీలో ఉన్నాడు.

# అక్రమ నిల్వలపై అధికారుల దర్యాప్తు...



**నందిగామ జూన్05 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** చందర్లపాడు మండలం కోనాయిపాలెం గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్ని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు గ్రామంలోని ఓ గోడౌన్‌పై అధికారులు ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. తనిఖీల్లో ప్రభుత్వానికి చెందిన సంచుల్లో నిల్వ ఉంచిన 165 క్వింటాళ్ల రేషన్ బియ్యం బయటపడింది. మొత్తం 330 బస్తాల బియ్యాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పేదలకు పంపిణీ చేయాల్సిన ప్రజాపంపిణీ వ్యవస్థ (రేషన్) బియ్యాన్ని అక్రమంగా సేకరించి నిల్వ ఉంచినట్లు ప్రాథమిక విచారణలో తేలినట్లు సమాచారం. స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని నందిగామ మండలం మునగచర్లలోని బాయిలర్ మిల్లుకు తరలించి భద్రపరిచారు. ఈ వ్యవహారంలో బియ్యం ఎక్కడి నుంచి సేకరించారు, దీనికి బాధ్యులు ఎవరు అనే కోణాల్లో అధికారులు లోతుగా విచారణ చేపట్టారు. ప్రభుత్వ రేషన్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేయడం, నిల్వ చేయడం, తరలించడం వంటి చర్యలపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. పూర్తి స్థాయి విచారణ అనంతరం బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

# పెనుగంచిప్రోలు( మ)శనగపాడులో చీకట్లు...!



**నందిగామ జూన్05 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** పెనుగంచిప్రోలు మండలం శనగపాడు గ్రామంలో గురువారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన వర్షం కురవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఒక్కసారిగా వీచిన బలమైన గాలుల ప్రభావంతో గ్రామ ప్రధాన రహదారిపై ఉన్న విద్యుత్ స్తంభం విరిగిపడి రోడ్డుపై అడ్డంగా పడిపోయింది. దీంతో గ్రామంలో విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోయి చీకట్లు అలుముకున్నాయి. విద్యుత్ స్తంభం కూలిన సమయంలో రహదారిపై వాహనాలు లేదా ప్రజలు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని గ్రామస్థులు తెలిపారు. అయితే స్తంభం రోడ్డుపై పడిపోవడంతో కొంతసేపు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడి ట్రాఫిక్ జామ్ నెలకొంది. వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలను ఆశ్రయించాల్సి వచ్చింది. సమాచారం అందుకున్న విద్యుత్ శాఖ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. దెబ్బతిన్న విద్యుత్ స్తంభాన్ని తొలగించి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించేందుకు చర్యలు చేపట్టారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో గ్రామాల్లో పాత విద్యుత్ స్తంభాలు, తీగలను పరిశీలించి ముందస్తు చర్యలు తీసుకోవాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు. ఇటీవల వర్షాలు, ఈదురుగాలుల కారణంగా విద్యుత్ వ్యవస్థకు నష్టం కలుగుతున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ఈ ఘటనతో గ్రామస్థులు కొంతసేపు ఆందోళనకు గురయ్యారు.

# నందిగామలో మెరుపులు, ఉరుములతో భారీ వర్షం..



**నందిగామ జూన్05 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** నందిగామ పట్టణంలో గురువారం రాత్రి 9 గంటల సమయంలో మెరుపులు, ఉరుములతో కూడిన భారీ వర్షం కురిసింది. సాయంత్రం వరకు భానుడి భగభగలు, ఉక్కపోతతో అల్లాడిన ప్రజలకు ఈ వర్షం ఊరట కలిగించింది. ఒక్కసారిగా ఆకాశం మేఘావృతమై గాలులతో పాటు కుండపోతగా వర్షం కురవడంతో ప్రధాన రహదారులు జలమయమయ్యాయి. లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వర్షం సమయంలో మెరుపులు మెరవడం, ఉరుములు మోగడంతో చిన్నారులు, వృద్ధులు భయాందోళనకు గురయ్యారు. రాత్రి వేళ కావడంతో వాహనదారులు అప్రమత్తంగా ప్రయాణించారు. కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు స్వల్ప అంతరాయం ఏర్పడినట్లు తెలిసింది. అయితే ఎలాంటి ప్రాణనష్టం లేదా ఆస్తి నష్టం జరగలేదని సమాచారం కొన్ని రోజులుగా కొనసాగుతున్న ఎండల తీవ్రతకు ఈ వర్షం ఉపశమనం కలిగించడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. వర్షంతో వాతావరణం పూర్తిగా చల్లబడగా, పట్టణంలో ఆహ్లాదకరమైన పరిస్థితులు నెలకొన్నాయి. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో ప్రజలు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



**కమలానగర్ జూన్05 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** పర్యావరణాన్ని రక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందని అనంతపురం జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని అనంతపురంలో జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సైకిల్ ర్యాలీతోపాటు పాదయాత్ర చేపట్టారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి ఆర్డీటీ ఏఎఫ్ టెక్నాలజీ సెంటర్ వరకు ఈ కార్యక్రమం కొనసాగింది. ఈ అవగాహన ర్యాలీలో ప్రభుత్వ శాఖల అధికారులు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు పాల్గొన్నారు. భవిష్యత్ తరాల కోసం పర్యావరణాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. పర్యావరణాన్ని రక్షించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపుమేరకు ప్రతి ఒక్కరూ ఈ–సైకిల్ వాహనాలను వినియోగించాలని కోరారు. అనంతపురం జిల్లాలో కోటి మొక్కలు నాటడమే లక్ష్యమన్నారు. ఇవాళ నగరంలోని పలు ప్రాంతాల్లో పదివేల మొక్కలు నాటనున్నట్లు తెలిపారు.

# ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన మరో లారీ



**మేదరమెట్ల జూన్05 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** రోడ్డు పక్కన ఆగి ఉన్న లారీని వెనుక నుంచి మరో లారీ ఢీకొట్టింది. ఈ ఘటన శుక్రవారం కొరిసపాడు మండలం మేదరమెట్ల గ్రామ సమీపంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కోళ్ల దాణా లోడుతో విజయవాడ నుంచి ఒంగోలు వైపునకు వెళుతున్న లారీని డ్రైవర్ మేదరమెట్ల సమీపంలో జాతీయ రహదారి పక్కన నిలిపివేశారు. అదే సమయంలో అటుగా వస్తున్న మరో లారీ.. ఆగి ఉన్న లారీని వెనుక నుంచి ఢీకొట్టింది. ప్రమాదంలో ఎవరికి గాయాలు కాలేదు. సమాచారం అందుకున్న హైవే రక్షణ సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని రోడ్డుకు అడ్డంగా ఉన్న వాహనాలను పక్కకు తొలగించి ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చర్యలు చేపట్టారు.

# కీసరలో అక్రమ ఇసుక దందాపై పోలీసుల దాడులు...



**నందిగామ జూన్05 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** కంచికచర్ల మండలం కీసర గ్రామ సమీపంలో అక్రమంగా ఇసుక తవ్వకం, రవాణా జరుగుతున్నట్లు అందిన సమాచారంతో పోలీసులు ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. కంచికచర్ల సీఐ వై.వి.ఎల్. నాయుడు, ఎస్సై ఆధ్వర్యంలో చేపట్టిన తనిఖీల్లో జేసీబీ సహాయంతో లారీల్లో ఇసుకను లోడ్ చేస్తున్న దృశ్యాలను గుర్తించారు అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్నట్లు ప్రాథమిక విచారణలో తేలడంతో జేసీబీతో పాటు ఇసుక లోడింగ్‌కు ఉపయోగిస్తున్న లారీలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అక్రమ ఇసుక రవాణాపై ప్రభుత్వం కఠిన వైఖరి అవలంబిస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఇసుక తవ్వకం, రవాణాకు సంబంధించిన పత్రాలను పరిశీలించిన అనంతరం నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు గుర్తించిన పోలీసులు బాధ్యులపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అక్రమంగా ఇసుక తవ్వకం, నిల్వలు, రవాణాకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ ఘటనతో అక్రమ ఇసుక దందాపై స్థానికంగా చర్చ సాగుతోంది.

# వీరులపాడు క్రాస్‌రోడ్ వద్ద 2.2 కిలోల గంజాయి పట్టివేత...



**నందిగామ జూన్05 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** వీరులపాడు మండలం పొన్నవరం క్రాస్‌రోడ్ వద్ద పోలీసులు నిర్వహించిన వాహన తనిఖీల్లో 2.2 కిలోల గంజాయి పట్టుబడింది. ఎస్ఐ అభిమన్యు నాయక్ ఆధ్వర్యంలో చేపట్టిన తనిఖీల సందర్భంగా అనుమానాస్పదంగా వెళ్తున్న ఓ ఆటోను ఆపి పరిశీలించారు. ఈ క్రమంలో ఆటోలో ప్రయాణిస్తున్న యర్రంశెట్టి చరణ్ విగ్నేశ్ (24) అనే యువకుడి బ్యాగును తనిఖీ చేయగా అందులో 2.2 కిలోల గంజాయి ఉన్నట్లు గుర్తించారు. వెంటనే గంజాయిని స్వాధీనం చేసుకున్న పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారించారు. మాదక ద్రవ్యాలను అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించి అతడిపై సంబంధిత చట్టాల కింద కేసు నమోదు చేశారు. అనంతరం నిందితుడిని తహశీల్దార్ ఎదుట హాజరుపరిచి బైండోవర్ చేసినట్లు ఎస్ఐ అభిమన్యు నాయక్ తెలిపారు. మాదక ద్రవ్యాల రవాణా, విక్రయాలపై ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నామని, యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని పోలీసులు సూచించారు. అనుమానాస్పద కార్యకలాపాలపై ప్రజలు సమాచారం అందించాలని కోరారు. అక్రమ మాదక ద్రవ్యాల వ్యాపారంపై కఠిన చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు.

# ఎమ్మెల్యే ఎం మాజీ ఎమ్మెల్యే హైడ్రామా



**నరసరావుపేట జూన్05 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** నరసరావుపేట అభివృద్ధిపై చర్చలో భాగంగా ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు, మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి చేసుకున్న సవాళ్లు, ప్రతి సవాళు ఉత్తర కుమార ప్రగల్భాలని తెలుగు తమ్ముళ్లు తేల్చి పారేశారు. శుక్రవారం నరసరావుపేటలో హైడ్రామా నడిచింది. సవాళ్ల పర్వం నేపథ్యంలో బహిరంగ చర్చకు ఎలాంటి అనుమతులు లేవని ముందస్తు చర్యల్లో భాగంగా పోలీసులు ఇరువురు నేతలను గృహనిర్బంధం చేశారు. ఈ సందర్భంగా ఇరువురు నేతలు సోషల్ మీడియా వేదికగా తమ పార్టీలు చేసిన అభివృద్ధి పై ఏకరు పెట్టుకున్నారు. అనంతరం వ్యక్తిగత విమర్శలకు దిగి తమ అవినీతిపై ఎదురు దాడి చేసుకున్నారు. ఇరువురు నేతల కార్యాలయాల వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు పరిస్థితిని అదుపులోకి తీసుకున్నారు.

# పది రోజులుగా విద్యుత్ కరెంట్ కష్టాలు..!



**నందిగామ జూన్05 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** జగ్గయ్యపేట పట్టణంలో కొనసాగుతున్న విద్యుత్ సమస్యలు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. దాదాపు పది రోజుల క్రితం కురిసిన గాలివాన కారణంగా పలు ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలు, తీగలు దెబ్బతిన్నాయి. వాటి మరమ్మతుల పనులు చేపడుతున్నామని విద్యుత్ శాఖ అధికారులు చెబుతున్నప్పటికీ, రోజూ గంటల తరబడి విద్యుత్ సరఫరాను నిలిపివేయడం ప్రజల్లో అసంతృప్తికి దారితీస్తోంది. ఉదయం నుంచి సాయంత్రం వరకు వివిధ ప్రాంతాల్లో తరచూ విద్యుత్ కోతలు విధించడంతో గృహిణులు, వ్యాపారులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న ఈ సమయంలో విద్యుత్ లేకపోవడంతో చిన్నారులు, వృద్ధులు మరింత అవస్థలు ఎదుర్కొంటున్నారు. వ్యాపార కార్యకలాపాలు కూడా ప్రభావితమవుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ కోతల ప్రభావం ప్రభుత్వ కార్యాలయాలపై కూడా పడుతోంది. ముఖ్యంగా సబ్–రిజిస్ట్రార్ కార్యాలయంలో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో రిజిస్ట్రేషన్ ప్రక్రియకు అంతరాయం కలుగుతోంది. రిజిస్ట్రేషన్ల కోసం దూర ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని, దీంతో సమయం, ధనం వృథా అవుతున్నాయని పలువురు వాపోతున్నారు. మరమ్మతుల పనులు వేగంగా పూర్తి చేసి విద్యుత్ సరఫరాను సాధారణ స్థితికి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు. ముందస్తు సమాచారం లేకుండా విద్యుత్ కోతలు విధించడం వల్ల ఇబ్బందులు మరింత పెరుగుతున్నాయని పేర్కొంటున్నారు. విద్యుత్ శాఖ అధికారులు స్పందించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఉద్యోగాల పేరుతో మహిళకు రూ.4.5 లక్షల టోకరా.. ఇద్దరిపై కేసు నమోదు




**విజయవాడ , జూన్05 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** మాచవరం (విజయవాడ): ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మించి ఒక మహిళను నిలువునా ముంచిన ఇద్దరు ఘరానా మోసగాళ్లపై విజయవాడ మాచవరం పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. అంగన్వాడీ ఉపాధ్యాయురాలైన రుక్సానా బేగాన్‌కు నిందితులు వల వేశారు.వారిలో గణేశ్ అనే వ్యక్తి నూజివీడులో ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి ఆమె వద్ద నుంచి రూ.1 లక్ష వసూలు చేశాడు. అంతటితో ఆగకుండా, ప్రతాప్ అనే మరో వ్యక్తి రైల్వేలో టీసీ (టికెట్ కలెక్టర్) ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మబలికి విడతల వారీగా రూ.3.5 లక్షలు కాజేశాడు.మొత్తం దోపిడీ రూ.4,50,000నెలలు గడుస్తున్నా ఉద్యోగాలు రాకపోవడం, ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వకపోవడంతో తాను మోసపోయానని బాధితురాలు ఆలస్యంగా గ్రహించింది. దీనిపై ఆమె మాచవరం పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు నిందితులు గణేశ్, ప్రతాప్‌లపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నిరుద్యోగులు ఇటువంటి నకిలీ ఏజెంట్ల మాటలు నమ్మి మోసపోవద్దని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

# వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అరెస్టు..!



**నందిగామ జూన్05 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** గండిపేటలో ప్రభుత్వ భూముల కబ్జాకు యత్నించిన కేసులో సైబరాబాద్ పోలీసులు శుక్రవారం తమిళనాడు రాష్ట్రం కాంచీపురం లో బ్రహ్మనాయుడును అరెస్టు చేశారు. ప్రభుత్వ అధికారుల ఫోర్జరీ సంతకాలతో కూడిన ఫేక్ జీవోలతో, ప్రభుత్వ భూముల కబ్జాకు యత్నించిన బొల్లా బ్రహ్మనాయుడు సహా మరికొందరు నిందితులు.

# సింగరాయకొండ వద్ద జీటీ ఎక్స్‌ప్రెస్‌పై రాళ్లదాడి..

## లోకో పైలట్‌కు తీవ్ర గాయాలు!



**విజయవాడ , జూన్05 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** గురువారం తెల్లవారుజామున సింగరాయకొండ రైల్వే స్టేషన్ సమీపంలో ఘోర ప్రమాదం తప్పింది. వేగంగా వెళ్తున్న 12616 జీటీ (గ్రాండ్ ట్రంక్) ఎక్స్‌ప్రెస్ రైలు ఇంజిన్‌పై గుర్తు తెలియని దుండగులు రాళ్లతో దాడికి తెగబడ్డారు. ఈ దాడిలో ఒక భారీ రాయి ఇంజిన్ ముందు వైపు అద్దాన్ని (విండ్‌షీల్డ్) బద్దలు కొట్టుకుంటూ లోపలికి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో డ్యూటీలో ఉన్న లోకో పైలట్ జయరామ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. రాయి బలంగా తగలడంతో ఆయనకు తల, ముఖంపై తీవ్ర రక్తస్రావమైంది. గమనించిన రైల్వే సిబ్బంది వెంటనే ఆయనకు ప్రాథమిక చికిత్స అందించి, మెరుగైన వైద్యం కోసం విజయవాడ రైల్వే ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన ప్రాణాపాయం నుండి బయటపడ్డారని, కోలుకుంటున్నారని వైద్యులు తెలిపారు. పోలీసుల యాక్షన్: ఆర్పీఎఫ్ (రైల్వే రక్షణ దళం) పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి, నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. రైల్వే ఉన్నతాధికారులు, కార్మిక సంఘాల నాయకులు ఆసుపత్రిలో బాధితుడిని పరామర్శించారు. రాత్రి వేళల్లో రైళ్లపై ఇలాంటి దాడులకు పాల్పడే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# జమ్మలమడుగులో విషాదం..

## వైద్యం వికటించి తల్లీబిడ్డ మృతి



**జమ్మలమడుగు జూన్05 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** కడప జిల్లా జమ్మలమడుగులో విషాదకర ఘటన చోటుచేసుకుంది. వైద్యం వికటించి తల్లితోపాటు నవజాత శిశువు చనిపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. వివరాల్లోకి వెళ్తే.. జమ్మలమడుగు పట్టణం గడ్డ వీధికి చెందిన పఠాన్ రుక్సానా(28)ను మూడు రోజుల క్రితం డెలివరీ కోసం పట్టణంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించారు. శుక్రవారం ఉదయం రుక్సానాకు పురిటి నొప్పులు రావడంతో వైద్యులు చికిత్స అందించారు. చికిత్స అనంతరం.. ఆమె పరిస్థితి విషమంగా ఉంది.. ప్రొద్దుటూరు ఆసుపత్రికి తీసుకెళ్లాలని ఆస్పత్రి వైద్యులు భర్త అసిఫ్‌కు సూచించారు. భార్య బతికే ఉందని భావించిన భర్త ఆసిఫ్.. ఆమెను ప్రొద్దుటూరుకు తరలించారు. అక్కడ బాలింతను పరిశీలించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధరించారు. దీంతో తిరిగి అదే ప్రైవేటు ఆస్పత్రికి తీసుకొచ్చారు. వైద్యుల నిర్లక్ష్యం వల్లే తల్లి, బిడ్డ మృతి చెందారని కుటుంబ సభ్యులు ఆరోపించారు. తమకు న్యాయం చేయాలంటూ ఆసుపత్రి ఎదుట మృతదేహంతో నిరసనకు దిగారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆందోళన చేస్తున్న వారికి పోలీసులు సర్దిచెప్పే ప్రయత్నం చేసినా ఫలితం లేకుండాపోయింది. పోలీసులతో వారు వాగ్వాదానికి దిగారు. తమకు న్యాయం జరిగేంతవరకు మృతదేహాన్ని తీయమంటూ కుటుంబ సభ్యులు అక్కడే బైఠాయించారు.

# దూత మీద నమ్మకం నిర్మాతను చేసింది



హీరోలు నిర్మాతలు కావడం కొత్తేమి కాదు. చిరంజీవి పీక్స్ లో ఉన్నప్పుడే అంజనా ప్రొడక్షన్స్ స్థాపించారు. కార్డు నాగబాబు పేరు మీద కనిపించినా వెనక ఉన్నది మెగాస్టారన్నది ఓపెన్ సీక్రెట్. ఏఎన్ఆర్ ఉన్నప్పుడే నాగార్జున అన్నపూర్ణ స్టూడియోస్ వ్యవహారాలు చూసుకునేవారు. వెంకటేష్ కు నేరుగా కాకపోయినా అన్నయ్య సురేష్ బాబు రూపంలో నిర్మాణం మీద ముందు నుంచి పట్టుంది. బాలకృష్ణ తన తండ్రి బయోపిక్ లో పార్ట్ నర్ గా ఉన్న విషయం తెలిసిందే. ఇప్పటి జనరేషన్ లో ఇలా రిస్కు చేస్తున్న హీరోలు తక్కువే. వాల్ పోస్టర్ బ్యానర్ పెట్టిన మెల్లగా న్యాచురల్ స్టార్ నాని దాని రేంజ్ పెంచే పనిలో ఉన్నాడు. మహేష్ బాబు జిఎంబి పేరు మీద మేజర్ లాంటి ప్రాజెక్టు చేశారు. కిరణ్ అబ్బవరం ఇటీవలే ప్రొడ్యూసర్ రోల్ లోకి వచ్చేశాడు. నాగ శౌర్య లాంటి వాళ్లకు ఫ్యామిలీ బ్యానర్ అండదండలు ఎలాగూ ఉన్నాయి. ఇప్పుడీ లిస్టులో నాగచైతన్య చేరబోతున్నాడు. అమెజాన్ ప్రైమ్ లో మూడేళ్ళ క్రితం వచ్చిన దూత వెబ్ సిరీస్ సీజన్ 2తో నిర్మాతగా కొత్త పాత్రలోకి ప్రవేశించబోతున్నాడు. ఈ మేరకు ఇవాళ పూజా కార్యక్రమాలతో ఓపెనింగ్ చేశారు. గెస్టుగా నాగార్జున కూడా వచ్చారు. విక్రమ్ కుమార్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ హారర్ థ్రిల్లర్ వచ్చే ఏడాది స్ట్రీమింగ్ కు రావొచ్చు. ఎందుకంటే చైతు ప్రస్తుతం వృషకర్మలో బిజీగా ఉన్నాడు. అది రిలీజయ్యాక దూత 2 సెట్స్ లో అడుగు పెట్టొచ్చు. ప్రియా భవాని శంకర్ హీరోయిన్ గా నటిస్తుండగా మొదటి భాగంలో నటించిన కొందరు కీలక ఆర్టిస్టులు ఇందులో పాలు పంచుకోబోతున్నారు. చైతు చేయబోతున్న ఈ కొత్త ప్రయాణం ఎలా ఉండబోతోందో చూడాలి. శోభితని పెళ్లి చేసుకున్నాక కెరీర్ పరంగా రూటు మారుస్తున్నట్టు కనిపిస్తోంది. ఇవి ఫలితాలు ఇస్తే మంచిదే. నిర్మాతగా తన ముద్ర ఎలా ఉండబోతోందనేది దూత 2తో బయట పడనుంది. ఇదే కాదు త్వరలో సినిమా నిర్మాణంలోకి కూడా నాగచైతన్య అడుగు పెట్టబోతున్నట్టు సమాచారం. తండ్రి నాగ్, తమ్ముడు అఖిల్. మామ వెంకటేష్ తో పాటు రానా తదితరులంతా ఫ్యామిలీలోనే ఉన్నారు. సో లైనప్ బాగా ప్లాన్ చేసుకోవచ్చు.

## గ్లామర్ కోసమే జాన్వీ పాత్రలు సృష్టిస్తున్నారా



అతిలోకసుందరిగా దేశవ్యాప్తంగా ప్రేక్షకుల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న శ్రీదేవి అంటే ఎప్పటికీ చెక్కుచెదరని పేరు. అలాంటి గొప్ప నటికి వారసురాలిగా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన జాన్వీ కపూర్ హిందీలో పెర్ఫార్మన్స్ అవకాశం ఉన్న పాత్రలు చాలానే చేసింది. గుంజన్ సక్సేనా, గుడ్ లక్ జెర్రీ, మిలి, బవల్, ఉలజ్ లాంటి ఎన్నో అవకాశాలు సంపాదించింది. వీటి కమర్షియల్ లెక్కలు, హిట్టు ఫ్లాపు పక్కన పెడితే నటిగా తన సత్తా చాటినవే. ఇక మన తెలుగుకు వద్దాం. జాన్వీ ఇప్పటిదాకా చేసిన సినిమాలు రెండు. దేవరలో సెకండాఫ్ కే పరిమితం చేసిన దర్శకుడు కొరటాల శివ ఆమెను గ్లామర్ షోకు వాడుకోవడం తప్ప ఏమీ చేయలేకపోయారు. రెండు సాంగ్స్ తప్ప జాన్వీకి వ్యక్తిగతంగా ఒరిగిందేమి లేదు. బ్లాక్ బస్టర్ లో భాగమయ్యానన్న ఆనందం తప్ప. ఇప్పుడు పెద్ది వంతు వచ్చింది. స్టోరీ మళ్ళీ రిపీట్ అయ్యింది. అచ్చియమ్మగా పైట గాల్లోనే ఉంచేసే పాత్రలో దర్శకుడు బుచ్చిబాబు చేయమన్నది పొల్లు పోకుండా చేసి చూపించింది.

## ఆర్టిస్టులను ఇంకొంచెం వాడుకుని ఉంటే



పెద్దిలో అందరూ రామ్ చరణ్, జగపతిబాబు, శివరాజ్ కుమార్ పెర్ఫార్మన్స్ గురించి మాట్లాడుత ున్నారు. అందులో ఆశ్చర్యం ఏమి లేదు. దర్శకుడు బుచ్చిబాబు ఈ క్యారెక్టర్లను తీర్చిదిద్దిన విధానం అలా కుదిరింది. అయితే కొంత మిక్స్ టాక్ రావడం వెనుక క్యాస్టింగ్ ని సరిగా వాడుకోలేదనే కామెంట్స్ కూడా అభిమానుల నుంచి వినిపిస్తున్నాయి. ముఖ్యంగా ఫస్ట్ హాఫ్ లో ఎక్కువ కనిపించిన విలన్ దివ్యేందు శర్మ రెండో సగం క్లైమాక్స్ లో తప్ప మళ్ళీ ఎక్కడా కనిపించడు. రావు రమేష్ ఉన్నాడని ఫలానా సీన్ గుర్తు చేస్తే తప్ప సామాన్య ప్రేక్షకులకు ఫ్లాష్ కానంత తక్కువ నిడివి ఆయనకు పెట్టారు. పుష్పలో కూడా లెన్త్ ఎక్కువ లేకపోయినా మంత్రి, సిఎం క్యారెక్టర్ ద్వారా సుకుమార్ ఎలా వాడుకున్నారో తెలిసిందే. శ్రీకాంత్ అయ్యంగార్, జాన్ విజయ్ తదితరులకు గెటప్స్ ఘనంగా ఇచ్చారు కానీ పట్టుమని రెండు డైలాగులు లేవు. కమెడియన్ సత్య మాట్లాడేది కూడా చాలా తక్కువ. ఇలా ఎంతో మందిని బుచ్చిబాబు అలా టచ్ చేసి వదిలేశారనే మాట గట్టిగానే ఉంది. కేవలం రామ్ చరణ్ మీదే ఫోకస్ పెట్టకుండా మరికొన్ని థ్రెడ్స్ ద్వారా అందరినీ వాడుకునేలా కొన్ని మార్పులు చేసి ఉంటే టెంపో పెరిగేదన్న అభిప్రాయాన్ని కొట్టి పారేయలేం. జాన్వీ కపూర్ సైతం ఇంటర్వెల్ తర్వాత చాలా సేపు కనిపించదు. ఇదంతా కథానుసారం చేశామని టీమ్ చెప్పుకున్నా ప్రాముఖ్యత కలిగిన ఆర్టిస్టులు అంత సేపు స్క్రీన్ మీద కనిపించకుండా పోతే కనెక్టివిటీ తగ్గిపోతుంది. పెద్దికొచ్చిన సమస్యల్లో ఇదీ ఒకటని చెప్పక తప్పదు. దీని వల్ల పెద్ది ఎంతవరకు ప్రభావితం చెందిందనేది ఇప్పుడప్పుడే తేలదు. కనీసం వారం పది రోజులు వెయిట్ చేయాల్సి ఉంటుంది. చరణ్ లాంటి టాప్ హీరోకు మొదటి వీకెండ్ ఫుల్స్ పడటం పెద్ద విషయం కాదు. ఒకవేళ వీక్ డేస్ వచ్చాక కూడా ఆక్యుపెన్సీలు బలంగా ఉంటే పెద్ది చేతిలో సాలిడ్ బ్లాక్ బస్టర్ ఉన్నట్టే. ట్రేడ్ అయితే ఆ నమ్మకంతోనే ఉంది. స్క్రీన్ స్పేస్ వల్లనేమో ప్రమోషన్స్ లో జగపతిబాబు తప్ప వేరే ఏ ఇతర ఆర్టిస్టులు కనిపించలేదు కాబోలు.




## కొత్త నిప్పు రాజేసిన వీరభద్రుడు



ఎవరో జ్వాలలు రగిలించారు వేరెవరో దానికి బలి అయ్యారు అనే పాట ఊరికే పుట్టలేదు. గత నెల విడుదలై తమిళంలో మూడు వందల కోట్ల వైపు పరుగులు పెడుతున్న కరుప్పు అలియాస్ వీరభద్రుడు ఇప్పుడో కొత్త నిప్పు రాజేశాడు. ఇటీవలే దర్శకుడు ఆర్జె బాలాజీ తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ ని కలుసుకున్న సంగతి తెలిసిందే. అంతకు ముందు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ మొదట కరుప్పు విజయ్ కే వెళ్లిందని, ఆయన చివరి మూవీ ఇదైతే బాగుంటుందనే ఉద్దేశంతో కథ చెప్పానని అన్నాడు. ఇక్కడిదాకా బాగానే ఉంది ఎడిటర్ కలైవనన్ మరో సందర్భంలో మాట్లాడుతూ ఒకవేళ కరుప్పు విజయ్ కనక చేసి ఉంటే మరో స్థాయిలో ఉండేదని, బ్లాస్ట్ అయ్యేదన్న రేంజ్ లో ఎలివేషన్ ఇచ్చారు. ఇది కాస్తా సూర్య అభిమానులకు ఆగ్రహం కలిగించింది. కేవలం విజయ్ వద్దు అన్నందుకు వేరే ఆప్షన్ లేక సూర్యతో తీశారని, లేదంటే ఇంకా పెద్ద హిట్ అయ్యేదని అర్థం వచ్చేలా పైన రెండు స్టేట్ మెంట్లు ఉండటంతో సోషల్ మీడియా వేదికగా ఇదో కాంట్రావర్సీకి దారి తీసింది. ఇదంతా గమనించిన సూర్య నేరుగా కాకపోయినా ఇన్ డైరెక్ట్ గా ప్రేమతో ఉండండి అంటూ ఒక సాధారణ ట్వీట్ వేయడం ఇంకో చర్చకు దారి తీసింది. ఇది ఎక్కడికో వెళ్తుందని గుర్తించిన కలైవనన్ తన తప్పును సరిదిద్దుకుంటూ నేను అన్నది ఇంకో అర్థంలో వెళ్లిపోయిందని, మరోసారి ఇలా నోరు జారకుండా చూసుకుంటానని వివరణ ఇవ్వడం ఫైనల్ ట్విస్టు. ఆర్జె బాలాజీ సైతం సూర్య తనకు జీవితాన్ని ఇచ్చిన దేవుడిగా పలు సందర్భాల్లో వర్ణిస్తూ ఉంటారు. అయినా సినిమా ఇంత పెద్ద సక్సెస్ అయినప్పుడు హీరోని పొగుడుకోవాలే కానీ ఫలానా వాళ్ళు చేస్తే ఇంకా బాగుండేదని చెప్పడం ముమ్మాటికీ తప్పే. పైగా సూర్య కరుప్పుకి పూర్తి న్యాయం చేశాడు. క్లైమాక్స్ లో దేవుడిగా పూనకంతో చేసిన డాన్స్ అందరికీ నప్పేది కాదు. పైగా ఎంత విజయ్ అయినా ఆ స్థాయిలో చేయగలడా అంటే సమాధానం వెంటనే చెప్పలేం. తెలుగు రాష్ట్రాల్లో ముప్పై కోట్ల దాకా వసూలు చేసిన వీరభద్రుడు తాజాగా రిలీజైన పెద్ది వల్ల ఫైనల్ రన్ కు వచ్చేసింది.



# బిజినెస్ న్యూస్



## మరోసారి 300 మందికి ఉచిత వీసాలు




యూఏఈలో ఉపాధి పొందాలనుకునే వలస కార్మికులకు మరోసారి ఉచిత వీసాలను ఇప్పించేందుకోసం యూఏఈకి చెందిన ఏడీఎన్‌హెచ్, మన దేశానికి చెందిన జీటీఎం సంస్థలు రిక్రూట్‌మెంట్ మేళా నిర్వహణకు సన్నాహాలు చేస్తున్నాయి. క్లీనింగ్ విభాగంలో 300 మందికి ఉచిత వీసాలు ఇచ్చేందుకు ఈనెల 12న సిరిసిల్ల, జగిత్యాల, 13న నిజామాబాద్, ఆర్మూర్‌లలో ఇంటర్వ్యూలను నిర్వహించనున్నారు. 21 ఏళ్ల వయసు నిండి 40 సంవత్సరాలలోపు వారు ఈ ఇంటర్వ్యూలకు అర్హులు. ఎంపికైన వారికి ఉచితంగా వీసాలు ఇచ్చి, విమాన చార్జీలను సైతం కంపెనీయే భరించనుంది. భారత కరెన్సీలో నెలకు రూ.24 వేల వేతనం చెల్లిస్తూ.. నివాసం, భోజన సదుపాయాన్ని ఏడీఎన్‌హెచ్ కంపెనీ సమకూర్చనుంది. వివరాల కోసం సిరిసిల్ల 83320 17122, జగిత్యాల 83320 42299, నిజామాబాద్ 86868 60999, ఆర్మూర్ 83320 13999 నంబర్లలో సంప్రదించాలి. ఈ సందర్భంగా జీటీఎం సంస్థ చైర్మన్ సతీష్‌రావు 'సాక్షి'తో మాట్లాడుతూ ఉచితంగా వీసాలు జారీ చేసే అవకాశం తమ సంస్థకు రావడం ఎంతో విశేషం అన్నారు. వలస వెళ్లేవారిపై నయాపైసా భారం లేకుండా అన్ని వసతులు ఉచితంగా సమకూర్చడం తమ ప్రత్యేకత అని చెప్పారు. నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు!




శుక్రవారం ఉదయం లాభాల్లో ప్రారంభమైన దేశీయ స్టాక్ మార్కెట్లు.. ట్రేడింగ్ క్లోజ్ అయ్యే సమయానికి, నష్టాల్లో ముగిశాయి. సెన్సెక్స్ 116.66 పాయింట్లు లేదా 0.16 శాతం నష్టంతో 74,243.34 వద్ద, నిఫ్టీ 49.85 పాయింట్లు లేదా 0.21 శాతం నష్టంతో 23,366.70 వద్ద నిలిచాయి. అగ్రి-టెక్ (ఇండియా) లిమిటెడ్, ప్రిమో కెమికల్స్ లిమిటెడ్, రామ్‌కో సిస్టమ్స్ లిమిటెడ్, భగేరియా ఇండస్ట్రీస్ లిమిటెడ్, ఇండియా టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ వంటి కంపెనీలు టాప్ గెయినర్స్ జాబితాలో చేరాయి. జాగ్రన్ ప్రకాశన్ లిమిటెడ్, సువెన్ లైఫ్ సైన్సెస్ లిమిటెడ్, సన్‌ఫ్లాగ్ ఐరన్ & స్టీల్ కంపెనీ లిమిటెడ్, వింధ్య టెలిలింక్స్ లిమిటెడ్, రవీంద్ర ఎనర్జీ లిమిటెడ్ వంటి కంపెనీలు నష్టాల జాబితాలో చేరాయి. మార్కెట్ గురించి సాక్షి వెబ్‌సైట్‌లో నిపుణులు వెల్లడించే అభిప్రాయాలు వారి పరిశీలన, అంచనాలను బట్టి ఉంటాయి. ఇన్వెస్టర్లకు ఇది కేవలం విషయ అవగాహన మాత్రమే తప్ప..

## భారత్‌లో కొత్త టాక్సీ సర్వీస్ - ప్రత్యేకతలివే!




వియత్నాంకు చెందిన మొబిలిటీ సర్వీస్ ప్రొవైడర్.. గ్రీన్ ఎస్ఎమ్, భారతదేశంలో గ్రీన్ ఎస్ఎమ్ లిమో టాక్సీ సర్వీస్‌ను అధికారికంగా ప్రారంభించింది. ప్రస్తుతం ఈ సర్వీస్ కేవలం ఢిల్లీలో మాత్రమే అందుబాటులో ఉంది. తరువాత దశలవారీగా దేశం మొత్తం విస్తరించనుంది. గ్రీన్ ఎస్ఎమ్ కంపెనీ తన సేవలను వియత్నాం దేశంలో మాత్రమే కాకుండా.. లావోస్, ఫిలిప్పీన్స్, ఇండోనేషియాలలో కూడా విస్తరించింది. ఇప్పుడు భారతదేశంలో అడుగుపెట్టింది. సురక్షితమైన, నమ్మకమైన, అధిక నాణ్యత గల మొబిలిటీ ఎంపికను అందించడంతో పాటు.. డ్రైవర్లకు స్థానిక ఉపాధి అవకాశాలను కూడా కల్పించడమే తమ లక్ష్యమని కంపెనీ చెబుతోంది. గ్రీన్ ఎస్ఎమ్ లిమో అనేది.. ప్రయాణీకుల రవాణా కోసం అభివృద్ధి చేసిన ఏడు సీట్ల ఎలక్ట్రిక్ కారు. ఈ కార్లలో ప్రయాణికుల కోసం త్రాగు నీరు, వెట్ టిష్యూలు, ఇతర ప్రాథమిక సౌకర్యాలు అందుబాటులో ఉంటాయి. ప్రయాణికుల భద్రత కోసం సంస్థ.. తమ వాహనాలలో 'సెక్యూర్-టు-సేఫ్' భద్రతా వ్యవస్థను అమర్చినట్లు వెల్లడించింది. గ్రీన్ ఎస్ఎమ్ లిమోలో కెమెరాలు, ఏఐ బేస్డ్ ఫీచర్స్ మాత్రమే కాకుండా.. డ్రైవర్లు, ప్రయాణీకులిద్దరి కోసం ఎమర్జెన్సీ సపోర్ట్ బటన్స్ ఉంటాయి. కాగా.. కంపెనీ తమ డ్రైవర్లకు ఎలక్ట్రిక్ వాహన నిర్వహణ, రహదారి భద్రత, కస్టమర్ సర్వీస్‌లో శిక్షణ ఇస్తామని కూడా పేర్కొంది. భారతదేశంలోని వినియోగదారులు యాప్ స్టోర్, గూగుల్ ప్లే రెండింటిలోనూ లభించే గ్రీన్ ఎస్ఎమ్ యాప్ ద్వారా గ్రీన్ ఎస్ఎమ్ లిమో రైడ్‌ను బుక్ చేసుకోవచ్చు.

## ఐసీఐసీఐ బ్యాంకుకు సెబీ హెచ్చరిక




దేశీయ ప్రైవేట్ రంగ బ్యాంకింగ్ దిగ్గజం ఐసీఐసీఐ బ్యాంక్‌కు మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ షాక్ ఇచ్చింది. వాలంటరీ రిటెన్షన్ రూట్(వీఆర్ఆర్) కింద స్థానిక రుణ సెక్యూరిటీల్లో విదేశీ పెట్టుబడులకు సంబంధించిన నిబంధనలను ఉల్లంఘించినందుకు సెబీ హెచ్చరిక లేఖ జారీ చేసింది. ఈ మేరకు ఐసీఐసీఐ బ్యాంక్ స్టాక్ ఎక్స్ఛేంజీలకు దాఖలు చేసిన ఒక ఫైలింగ్‌లో అధికారికంగా వెల్లడించింది.

**అసలేం జరిగింది?**

సెక్యూరిటీ కస్టోడియన్ గా వ్యవహరిస్తున్న ఐసీఐసీఐ బ్యాంక్ ఒక ఫారిన్ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్ (ఎఫ్‌పీఐ)కు నిబంధనలకు విరుద్ధంగా లబ్ధి చేకూర్చినట్లు సెబీ గుర్తించింది. వీఆర్ఆర్ ప్రోగ్రామ్ కింద దేశీయ బాండ్లలో పెట్టుబడి పెట్టిన సదరు విదేశీ ఇన్వెస్టర్, లాక్-ఇన్ పీరియడ్ పూర్తి కాకముందే తన నిధులను స్వదేశానికి తిరిగి తీసుకెళ్లేందుకు ఐసీఐసీఐ బ్యాంక్ అనుమతించింది.

**సెబీ అభ్యంతరం**

నిబంధనల ప్రకారం గడువు ముగియకుండా నిధులను వెనక్కి పంపడం ఆర్‌బీఐ, సెబీ మార్గదర్శకాలను ఉల్లంఘించడమేనని స్పష్టం చేస్తూ సెబీ జూన్ 1న బ్యాంకుకు హెచ్చరిక లేఖ పంపింది. ఈ ఉల్లంఘనకు సంబంధించిన వివరాలను నిర్ణీత కాలపరిమితి లోగా ఎక్స్ఛేంజీలకు వెల్లడించడంలోనూ బ్యాంక్ విఫలమైంది. అనుకోకుండా జరిగిన ఆలస్యం వల్లే ఈ సమాచారాన్ని సకాలంలో సమర్పించలేకపోయామని బ్యాంక్ అంగీకరించింది.

**వీఆర్ఆర్ అంటే ఏమిటి? దాని ప్రాధాన్యత ఏంటి?**

భారతీయ ప్రభుత్వ, కార్పొరేట్ బాండ్ మార్కెట్లలో విదేశీ పెట్టుబడులను దీర్ఘకాలం పాటు నిలిపి ఉంచేలా ప్రోత్సహించడానికి ఆర్‌బీఐ 2019లో ఈ స్వచ్ఛంద నిలుపుదల మార్గాన్ని (వీఆర్ఆర్) ప్రవేశపెట్టింది. సాధారణ ఎఫ్‌పీఐ పెట్టుబడులపై ఉండే కఠినమైన నియంత్రణ అవసరాల నుంచి విదేశీ ఇన్వెస్టర్లకు ఈ మార్గం ద్వారా కొన్ని మినహాయింపులు లభిస్తాయి. అయితే, ఇందుకు ప్రతిగా సదరు విదేశీ ఇన్వెస్టర్ తమ పెట్టుబడుల్లో ఒక కనీస శాతాన్ని నిర్ణీత కాలం పాటు దేశంలోనే ఉంచేందుకు స్వచ్ఛందంగా కట్టుబడి ఉండాలి. కాగా, ఇటీవలే (ఫిబ్రవరిలో) కేంద్ర బ్యాంక్ ఈ ఎఫ్‌పీఐ పెట్టుబడుల కోసం వీఆర్ఆర్‌ను జనరల్ రూట్‌లో విలీనం చేస్తూ నిర్ణయం తీసుకుంది.

**ఐసీఐసీఐ బ్యాంక్ వివరణ**

సెబీ తీసుకున్న ఈ నియంత్రణ చర్యపై ఐసీఐసీఐ బ్యాంక్ స్పందించింది. ఈ హెచ్చరిక లేఖ కేవలం ఒక నిర్దిష్ట సమ్మతి లోపానికి సంబంధించినది మాత్రమేనని తెలిపింది. 'ఈ చర్య వల్ల బ్యాంకు ఆర్థిక స్థితిగతులపై ఎలాంటి ప్రభావం ఉండదు. బ్యాంకు దైనందిన కార్యకలాపాలు లేదా వ్యాపార నిర్వహణకు ఎలాంటి ఆటంకం కలగదు. భవిష్యత్తులో ఇలాంటి సాంకేతిక లోపాలు తలెత్తకుండా అంతర్గత నియంత్రణలను మరింత బలోపేతం చేస్తాం' అని చెప్పింది. బ్యాంకు మొత్తం పనితీరుపై గానీ, భద్రతపై గానీ దీని ప్రభావం ఏమాత్రం ఉండబోదని మేనేజ్‌మెంట్ ఇన్వెస్టర్లకు, ఖాతాదారులకు భరోసా ఇచ్చింది.

# జనసేన రాజ్యసభ అభ్యర్థిగా లింగమనేని రమేశ్

**అమరావతి, జూన్ 5 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** జనసేన రాజ్యసభ అభ్యర్థిగా పారిశ్రామిక వేత్త లింగమనేని రమేశ్ పేరు ఖరారైంది. రాజ్యసభ అభ్యర్థిత్వంపై పార్టీ అధినేత పవన్ కల్యాణ్ నిర్ణయం తీసుకున్నట్లు జనసేన ప్రకటించింది. ఈ మేరకు పవన్ రాజకీయ కార్యదర్శి హరిప్రసాద్ వెల్లడించారు. లింగమనేని రమేశ్‌కు 2015 నుంచి జనసేనతో అనుబంధం ఉంది. రాష్ట్రం అభివృద్ధి చెందాలనే పవన్ ఆలోచనలకు ఆయన ఆకర్షితులయ్యారు. శనివారం మధ్యాహ్నం రమేశ్ నామినేషన్ వేస్తారని హరిప్రసాద్ పేర్కొన్నారు. రాష్ట్రం నుంచి ఖాళీ అయిన నాలుగు రాజ్యసభ స్థానాల్లో మూడు తెదేపా, ఒకటి జనసేన తీసుకోవాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. బిజెపికి కూడా కేటాయించాలన్న విషయంలో టిడిపి ఎలాంటి స్పందనా వ్యక్తం చేయలేదు.


## ట్రూహోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
## (మునుపటి పేరు: శ్రీరామ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్)

Truhome FINANCE

రిజిస్టర్డ్ కార్యాలయం: శ్రీనివాస టవర్, 1వ అంతస్తు, డోర్ నం.5, పాత నం.11, 2వ లేన్, సెనోటాఫ్ రోడ్, ఆల్వార్పేట్, చెన్నై – 600018
హెడ్ ఆఫీస్: లెవెల్ 3, వోక్హార్డ్ టవర్స్, ఈస్ట్ వింగ్ C-2 బ్లాక్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (ఈస్ట్), ముంబై – 400051 వెబ్‌సైట్: WWW.TRUHOMEFINANCE.IN

### లాంఛనప్రాయ స్వాధీనత నోటీస్

ఈ క్రింద పేర్కొన్న ట్రూహూమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇదివరలో శ్రీరామ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్) అధీకృత అధికారి గారు సెక్యూరిటీకరణ మరియు ఆర్థిక ఆస్తులు పునర్నిర్మాణం మరియు భద్రతా వడ్డీ చట్టం, 2002 (పేర్కొన్న చట్టం) మరియు సదరు చట్టంలో ఇవ్వబడిన సెక్షన్ 13(12)లోని అధికారాలతో నియమం 3 సెక్యూరిటీవడ్డీ (ఎన్ఫోర్స్మెంట్) చట్టం 2002లో పేర్కొన్న నియమాలను అనుసరించి, ఈ క్రింద పట్టికలో ఉదహరించిన రుణగ్రహీతలకు రుణంతిరిగి చెల్లించుట కొరకు డిమాండ్ నోటీసు జారీ చేసినారు. ఆ తరువాత రుణగ్రహీతలు రుణం చెల్లించుటలో విఫలమైనారు, కావున రుణ గ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు తెలియచేయునది ఏమనగా సదరు (చట్టం) లోని సెక్షన్ 13(4) రూలు 8 పేర్కొన్న చట్టం ప్రకారము ఈ దిగువ ట్రూహోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇదివరలో శ్రీరామ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్) సంతకందారు తేది 03-06-2026న దిగువ వివరించిన తనఖా ఆస్తిని లాంఛనప్రాయంగా స్వాధీన పరచుకున్నారు.
ఈ నోటీసు ద్వారా రుణగ్రహీతలకు, సాధారణ ప్రజలకు తెలియచేయునది ఏమనగా ట్రూహోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇదివరలో శ్రీరామ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్) కంపెనీ వారు స్వాధీన పరుచుకున్న దిగువ పేర్కొన్న స్థిర ఆస్తిని యేవిధమైన లావాదేవీలు చేసిన యెడల కంపెనీకి కట్టవలసిన బాకీ మరియు వడ్డీకి లోబడి ఉండును.
చట్టం యొక్క సెక్షన్ 13 సబ్-సెక్షన్ (8) ప్రకారం సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేయడానికి నిర్ణీత సమయాన్ని రుణగ్రహీతల దృష్టికి తీసుకురావటమైనది.

**రుణగ్రహీత పేరు మరియు చిరునామా**

1.శ్రీ చాట్ల వాసు, తండ్రి పేరు నాగభూషణం
2.శ్రీమతి పెరవలి ప్రమీల, భర్త పేరు శ్రీ చాట్ల వాసు , ఇద్దరూ నివాసం ఉంటున్న చిరునామా: డోర్ నెం. 63-7-796, 5వ లేన్, బాలాజీ నగర్, హిందూ కాలేజ్ హై స్కూల్ పక్కన, ఓల్డ్ గుంటూరు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ – 522001.

**డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం**

డిమాండ్ నోటీసు తేదీ - 07-02-2026
డిమాండ్ నోటీసు లోన్ ఖాతా నెం. SHLHGUNT0000861 సూచన క్రింద 31-01-2026 నాటికి రూ. 3124029/- (ముప్పై ఒక్క లక్ష ఇరవై నాలుగు వేల ఇరవై తొమ్మిది మాత్రమే) మొత్తం

**తనఖా ఆస్థి వివరాలు**

ఎన్టీఆర్ జిల్లా, (పాత కృష్ణా జిల్లా), పటమట ఉప-జిల్లా, పెనమలూరు మండలం, పెద్దాపులిపాక గ్రామ పంచాయతీ ప్రాంతం, పెద్దాపులిపాక గ్రామం, సమీప ద్వారం నెం.2-58, సర్వే నెం.137/2A, 2287.715 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న "వి.ఆర్.హోమ్స్ అన్నపూర్ణ రెసిడెన్సీ" అపార్ట్‌మెంట్‌కు ఈ క్రింది సరిహద్దులు ఉన్నాయి: తూర్పు: కంచారియా నాగేశ్వరరావు గారి ఆస్తి; దక్షిణం: 60 అడుగుల వెడల్పు గల రోడ్డు; పడమర: 33 అడుగుల వెడల్పు గల రోడ్డు; ఉత్తరం: సుబ్రహ్మణ్యం గారి ఆస్తి;
ఈ సరిహద్దుల లోపల 2287.715 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఖాళీ స్థలం. 2287.715 చదరపు గజాల స్థలంలో, 49.285 చదరపు గజాల (41.207 చదరపు మీటర్లకు సమానమైన) అవిభక్త, అనిర్దిష్ట మరియు విడదీయరాని స్థల వాటా,
షెడ్యూల్-బి
"వి.ఆర్.హోమ్స్ అన్నపూర్ణ రెసిడెన్సీ"లో నాలుగవ అంతస్తులో ఉన్న ఫ్లాట్ నెం.401, 923 చదరపు అడుగుల ప్లింత్ ఏరియా, 146.11 చదరపు అడుగుల ఉమ్మడి ప్రాంతం మరియు +100 చదరపు అడుగుల కార్ పార్కింగ్ ప్రాంతంతో ఉంది. పైన పేర్కొన్న స్థల వాటాకు కేటాయించబడిన ఈ స్థలం ఈ క్రింది సరిహద్దులచే ఆవరించబడి ఉంది; తూర్పు: ఆరుబయట; దక్షిణం: ఉమ్మడి కారిడార్; పడమర: ఉమ్మడి కారిడార్, ఉత్తరం: ఆరుబయట:
ఈ సరిహద్దుల లోపల 923 చదరపు అడుగుల ప్లింత్ ఏరియా + 146.11 చదరపు అడుగుల ఉమ్మడి ప్రాంతం కలిగిన ఫ్లాట్ నెం.401 ఉంది. నాలుగవ అంతస్తులో అనగా "వి.ఆర్.హోమ్స్ అన్నపూర్ణ రెసిడెన్సీ"లో ఉన్న ఉమ్మడి ప్రాంతం మరియు +100 చదరపు అడుగుల కార్ పార్కింగ్ ప్రాంతం; అన్ని సౌకర్యాలతో పాటు, సులభతర హక్కులు, అనుబంధాలు మొదలైన వాటితో సహా దాని ఉమ్మడి మరియు సంయుక్త హక్కులతో పాటు.

**రుణగ్రహీత పేరు మరియు చిరునామా**

1.శ్రీమతి ఛత్రగడ్డ లక్ష్మి, భర్త పేరు శ్రీ పర్రె ప్రభాకరరావు
2.శ్రీ పర్రె సుమన్, తండ్రి పేరు శ్రీ పర్రె ప్రభాకరరావు
3.శ్రీ పర్రె ప్రభాకరరావు, తండ్రి పేరు శ్రీ రాఘవులు
చిరునామా: డోర్ నెం. 21-174/2, పిన్నమనేని నగర్, నందిగామ, ఎన్టీఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్ – 521185

**డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం**

డిమాండ్ నోటీసు తేదీ - 15-02-2026.
లోన్ ఖాతా నెం. SLPHVIWA0000589 రిఫరెన్స్ క్రింద 28-02-2026 నాటికి రూ. 2549375/- (ఇరవై ఐదు లక్షల నలభై తొమ్మిది వేల మూడు వందల డెబ్బై ఐదు మాత్రమే) మొత్తానికి డిమాండ్ నోటీసు.

**తనఖా ఆస్థి వివరాలు**

ఎన్.టి.ఆర్. జిల్లా, ఎస్.ఆర్.ఓ., నందిగామ. నందిగామ మండలం. నందిగామ నగర పంచాయతీ ఆర్.ఎస్.నెం. 669/1 విస్తీర్ణం 230.384 చ.గజాల స్థలం, 884 చ.అడుగుల ఆర్.సి.సి. కప్పుతో కూడిన ప్లింత్‌తో. డోర్ నెం. 21-174/బి, అసెస్మెంట్ నెం. 1145006659, గ్రౌండ్ ఫ్లోర్ భవనం, దీనికి సరిహద్దులుగా ఉన్నవి:
తూర్పు: బంగ్లా, దక్షిణం: బతేపూడి బాలస్వామి గారి ఆస్తి
పడమర: రోడ్డు, ఉత్తరం: డేవిడ్ గారి ఆస్తి
మధ్యలో మొత్తం 230.384 చ.గజాలు లేదా 191.98 చ.మీ. స్థలం, 884 చ.అడుగుల ఆర్.సి.సి. కప్పుతో కూడిన గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్‌తో, అన్ని సౌకర్యాలతో మరియు దాని అన్ని ఈజ్‌మెంట్ హక్కులతో సహా. తూర్పు: ఖాళీ స్థలం, దక్షిణం: ఆరుబయట, పడమర: కారిడార్ మరియు ఆరుబయట, ఉత్తరం: ఖాళీ స్థలం. మొత్తం: 1040 చదరపు అడుగుల ఆర్.సి.సి. ఫ్లాట్, కార్ పార్కింగ్‌తో సహా.

**రుణగ్రహీత పేరు మరియు చిరునామా**

1.శ్రీ కొర్నెపాటి నాగరాజు, తండ్రి పేరు శ్రీ ఎలీషా
2.శ్రీమతి కొర్నెపాటి సైదమ్మ, భర్త పేరు శ్రీ ఎలీషా
3.శ్రీమతి కొర్నెపాటి భారతి, భర్త పేరు శ్రీ కొర్నెపాటి నాగరాజు
చిరునామా: డోర్ నెం. 31-251-5, గుండయ్య తోట, లక్ష్మీ తిరుపతమ్మ ఆలయం సమీపంలో, చిలకలూరిపేట, ఆంధ్రప్రదేశ్ – 522616

**డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం**

డిమాండ్ నోటీసు తేదీ - 15-02-2026 డిమాండ్ నోటీసు మొత్తం రూ.
రూ.586260/- (ఐదు లక్షల ఎనభై ఆరు వేల రెండు వందల అరవై రూపాయలు మాత్రమే) 28-02-2026 నాటికి లోన్ ఖాతా నెం. SMLHGUNT0001328 రిఫరెన్స్ క్రింద

**తనఖా ఆస్థి వివరాలు**

పాలనాడు జిల్లా - చిలకురిపేట ఉప-జిల్లా, చిలకురిపేట మున్సిపల్ పరిధిలో, బ్లాక్ నెం. 31, డి. నెం. 800లో ఉన్న 145 చదరపు గజాల స్థలం (డి. నెం. 31/259 (సమీపంలో)) మరియు ఆర్.సి.సి. గ్రౌండ్ ఫ్లోర్ నివాస భవనం ఉన్న భూభాగం. దీనికి తూర్పున రెడ్డి స్థలం 27.6 అడుగులు, పశ్చిమాన 20 అడుగుల వెడల్పు గల బజార్ 27.6 అడుగులు, ఉత్తరాన కంచికాచర్ల ఈశ్వరమ్మ స్థలం 47.6 అడుగులు, దక్షిణాన బజార్ 47.6 అడుగులు సరిహద్దులుగా ఉన్నాయి. ఆ సరిహద్దుల లోపల 145 చదరపు గజాల విస్తీర్ణంలో, 314 చదరపు అడుగుల ఆర్.సి.సి. మరియు 365 చదరపు అడుగుల ఎ.సి.సి. గ్రౌండ్ ఫ్లోర్ నివాస భవనం ఉంది.

**రుణగ్రహీత పేరు మరియు చిరునామా**

1.శ్రీ గొల్ల రవికుమార్, తండ్రి పేరు పెద్ద రామస్వామి గొల్ల
2.శ్రీమతి గొల్ల ఉషా, భర్త పేరు శ్రీ గొల్ల రవికుమార్
చిరునామా: డోర్ నెం. 10-148/28, 10-120, సాయి నగర్, బాలా నగర్, తిరుమలగిరి, బాలాజీ దేవాలయం సమీపంలో, కె.వి. రంగారెడ్డి జిల్లా, తెలంగాణ – 500042

**డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం**

డిమాండ్ నోటీసు తేదీ-08-05-2025
డిమాండ్ నోటీసు మొత్తం రూ. 990809/- (తొమ్మిది లక్షల తొంభై వేల ఎనిమిది వందల తొమ్మిది రూపాయలు మాత్రమే) 31-05-2025 నాటికి లోన్ ఖాతా నెం. SELHGUNT0000683 సూచన క్రింద

**తనఖా ఆస్థి వివరాలు**

గుంటూరు జిల్లా, తెనాలి రిజిస్ట్రేషన్ జిల్లా, తెనాలి మున్సిపల్ టౌన్, వార్డ్ నెం.7, బ్లాక్ నెం. 5, టీఎస్ నెం.186, 3.21 సెంట్ల ఎకరాల విస్తీర్ణంలో, మరియు దానిలో తెనాలి టౌన్, ముట్టెంశెట్టిపాలెం తెరుపతమ్మ టెంపుల్ స్ట్రీట్ డోర్ నెం. 19-11-26, ఉత్తరపు వైపు డోర్ నెం.19-10-19 లో, 51.00 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఆర్.సి.సి పైకప్పు గల నివాస భవనానికి సరిహద్దులుగా ఉన్నవి: తూర్పు: ఈవియాస్ స్పేస్ 1 అడుగు: దగ్గుపాటి నారాయణకు చెందినది, 19.6 అడుగులు దక్షిణం: గొల్ల ప్రదీప్ కుమార్ గారికి చెందిన ఆస్తి 22.0 అడుగులు , పడమర: దారా హనుమంత్ రావు గారికి చెందిన ఆస్తి -22.3 అడుగులు ఉత్తరం: మున్సిపల్ బజార్ .22. ఈ సరిహద్దుల లోపల 51.00 చదరపు గజాలు లేదా 42.64 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న RCC భవనం, 475 చదరపు అడుగుల నివాస గృహం, అన్ని అనుబంధాలు మరియు సులభతర హక్కులతో సహా.

**రుణగ్రహీత పేరు మరియు చిరునామా**

1.శ్రీ కేతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, తండ్రి పేరు శ్రీ వెలుగొండ రెడ్డి
2.శ్రీమతి కేతిరెడ్డి సుబ్బులు, భర్త పేరు శ్రీ కేతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి
చిరునామా: ఇంటి నెం. 89-4-333, పోర్షన్-2, ఎన్‌జీఓస్ కాలనీ, 4వ లైన్, హౌసింగ్ బోర్డ్ కాలనీ, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ – 522004

**డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం**

డిమాండ్ నోటీసు తేదీ-13-01-2026
డిమాండ్ నోటీసు లోన్ ఖాతా నెం. SHLHGUNT0001293 సూచన క్రింద 31-01-2026 నాటికి రూ.1481110/- (పద్నాలుగు లక్షల ఎనభై ఒక్క వేల నూట పది మాత్రమే) మొత్తం.

**తనఖా ఆస్థి వివరాలు**

గుంటూరు జిల్లా, నల్లపాడు ఉప-జిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని (గుంటూరు నగరం టౌన్ సర్వే పరిధిలోకి రానిది), శ్రీ లక్ష్మి నగర్, అంకిరెడ్డిపాలెం గ్రామం, డి.నెం.163/A1, 3 ఎకరాల 95 సెంట్ల విస్తీర్ణంలో, మొత్తం 224-1/2 చదరపు గజాలలో, పశ్చిమ వైపున 99.22 చదరపు గజాల స్థలంలో డోర్ నెం.25-16-304/10/2 గల ఏసీసీ రూఫ్ హౌస్ నిర్మించబడింది (అసెస్మెంట్ నెం.1021148371) అనే ఆస్తికి సరిహద్దులు ఈ క్రింది విధంగా ఉన్నాయి:-
తూర్పు: కోపిల రవిచంద్ గారి ఆస్తి 47 అడుగులు, దక్షిణం: 12 అడుగుల వెడల్పు గల రోడ్డు: 19 అడుగులు.
పశ్చిమం: రవినూతల రాంబాబు గారి ఆస్తి 47 అడుగులు, ఉత్తరం: కోట్నాల సంబయ్య గారి ఆస్తి 19 అడుగులు. ఈ సరిహద్దుల లోపల 99.22 చదరపు గజాల స్థలం ఉంది. లేదా 82-95 చదరపు మీటర్ల స్థలంలో, కరెంట్ మీటర్ SC నెం.1113300354381, మున్సిపల్ నీటి కుళాయి కనెక్షన్ HSC నెం.1021085169 మరియు దానికి సంబంధించిన అన్ని ఫిక్స్చర్లు మరియు ఫిట్టింగులతో ACC రూఫ్ హౌస్ నిర్మించబడి ఉండాలి.

స్థలం: విజయవాడ, నందిగామ చిలకలూరిపేట, తెనాలి, గుంటూరు
తేదీ: 03-06-2026

సం/- అధికృత అధికారి – ట్రూహోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (మునుపటి పేరు శ్రిరామ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్)


# తిరుమలలో ఎఐ ఆధారిత సేవలు భేష్

## టిటిడిని అభినందించిన మంత్రి పీయూష్ గోయల్



**తిరుమల, జూన్ 5 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** తిరుమలలో భక్తుల సౌకర్యార్థం కృత్రిమ మేధ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్న తీరు ప్రశంసనీయమని కేంద్రమంత్రి పీయూష్ గోయల్ అన్నారు. శుక్రవారం ఆయన తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు ఆయనకు వేదాశీర్వచనం అందించగా, తితిదే ఈవో ఎం.రవిచంద్ర శ్రీవారి తీర్థప్రసాదాలు, చిత్రపటాన్ని అందజేశారు. అనంతరం ఆయన ఆలయం ఎదుట మీడియాతో మాట్లాడుతూ, వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ (ఐసీసీసీ) ద్వారా వసతి గదుల ఆక్యుపెన్సీ వివరాలు, భక్తుల రాకపోకలు, దర్శన క్యూ లైన్లు, లడ్డూ ప్రసాదాల పంపిణీ వంటి అంశాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. ఈ కేంద్రం ద్వారా గదుల లభ్యత, వివిధ కంపా÷-టం÷-మెంట్లలో వేచి ఉన్న భక్తుల సంఖ్య, గంటల వారీగా తిరుమలకు చేరుకుంటున్న భక్తుల వివరాలు, లడ్డూ ప్రసాదాల పంపిణీ సమాచారం తక్షణమే అందుబాటులోకి వస్తోందని తెలిపారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ సాంకేతికతను ప్రోత్సహిస్తూ రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ ప్రాజెక్టుకు సహకరించిన ప్రవాస భారతీయ భక్తులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, కేవలం 100 రోజుల్లోపే ఏఐ ఆధారిత వ్యవస్థను అందుబాటులోకి తీసుకువచ్చిన తితిదే అధికారులను అభినందించారు. అంతకుముందు ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని తిరుమలలో తన తల్లి పేరిట మొక్క నాటారు. ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తితిదే అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి, సీవీఎస్వో మురళీ కృష్ణ, ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం అధికారులు పాల్గొన్నారు

## యమునా పుష్కరాలకు కాకినాడ నుండి ప్రత్యేక బస్సులు

**కాకినాడ, జూన్ 05 (నేటి మనదేశమ్) :** రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కాకినాడ డిపో నుండి యమునా పుష్కరాలకు ప్రత్యేక బస్సు సర్వీసులు నడుపుతోందని డిపో మేనేజర్ ఎంయువి మనోహర్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 10వ తేదీన ఉదయం 11గంటలకు కాకినాడ డిపో నుండి స్టార్ లైనర్, సూపర్ లగ్జరి బస్సులు బయలుదేరతాయని అన్నారు. 11రోజుల పాటు జరిగే ఈ యాత్రలో సింహాచలం, భువనేశ్వర్, కోణార్క్, పూరి, అయోధ్య, కాశీ, ప్రయాగరాజ్, గయ, బుద్ధగయ, జాజ్ పూర్, ఆగ్రా, బృందావనం, మధుర (యమునా పుష్కర స్నానం) తదితర పుణ్యక్షేత్రాల పర్య టన ఉంటుందన్నారు. స్టార్ లైనర్ (నాన్ ఏసీ బెర్త్) టిక్కెట్ ధర రూ.17 వేలు, సూపర్ లగ్జరి (2o2సీటింగ్, పుష్ బ్యాక్, టీవీ సౌకర్యం) రూ.13,300 లుగా నిర్ణ యించామన్నారు. ప్రయాణం లో ఉదయం, రాత్రి అల్పా హారం, మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఇతర ఖర్చులు, దేవాలయా లలో పూజలు, దర్శనం టిక్కెట్లు ప్రయాణికులే భరించాలని మనోహర్ అన్నారు.

# జోన్లు విధానాన్ని రద్దు చేయాలి

## విజయవాడ హాకర్స్, తోపుడు బండ్లు యూనియన్ (సిఐటియు)

**విజయవాడ, జూన్ 05 నేటి మనదేశమ్ :** హాకర్ల ఉపాధిని దెబ్బతీసే జోన్లు విధానాన్ని వెంటనే రద్దు చేయాలని విజయవాడ హాకర్స్, తోపుడు బండ్లు యూనియన్ -(సిఐటియు) డిమాండ్ చేసింది. శుక్రవారం నగర సమావేశంలో హాకర్స్ యూనియన్ అధ్యక్షులు దొనేపూడి.కాశీనాథ్ మాట్లాడుతూ.... మున్సిపల్ కార్యాలయంలో గుర్తింపు కార్డుల కోసం నమోదు చేసిన తర్వాత అధికారులు ఇచ్చిన రసీదులను ఈ రోజు యూనియన్ కార్యాలయంలో పంపిణీ చేయడం జరిగిందన్నారు. జోన్లు విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ ఈ నెల 29 న జరిగే ఛలో మున్సిపల్ కార్యాలయం దగ్గర ఆందోళన కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో సిఐటియు సెంట్రల్ సిటి ప్రధాన కార్యదర్శి కె.దుర్గారావు, తూర్పు నగర ప్రధాన కార్యదర్శి ఎన్.నాగేశ్వరావు, నగర కార్యదర్శి ఎం.సోమేశ్వరరావు, హాకర్స్ యూనియన్ నగర అధ్యక్షులు భూలోకం, ప్రధాన కార్యదర్శి సి.హెచ్.మురళి, ఆర్గనైజింగ్ కార్యదర్శి బి.లక్ష్మణ్, కోశాధికారి ఉదయకుమార్, నగర ఉపాధ్యక్షులు, కార్యదర్శిలు మస్తాన్, పెద్దబాజీ, స్రవంతి, బి.లక్ష్మి, పి. శ్రీను, రామారావు, బుజంగారావు, చంద్రశేఖర్, ఈశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అవంతి కళాశాలలో పర్యావరణ దినోత్సవ కార్యక్రమం



**భీమునిపట్నం, జూన్ 05 (నేటి మనదేశమ్) :** తగరపువలస అవంతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో శుక్రవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని అవంతి జాతీయ సేవా పథకం ( ఎన్ సి సి) ఆధ్వర్యంలో మొక్కల నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ, హరితాభివృద్ధి మరియు ప్రకృతి సంరక్షణ యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడిన ముఖ్య అతిథులు పర్యావరణాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, విద్యార్థులు ప్రకృతి పరిరక్షణ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించడముతో పాటు భవిష్యత్ తరాలకు పరిశుభ్రమైన, పచ్చని కాలుష్య రహిత వాతావరణాన్ని అందించేందుకు అందరూ కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కళా శాల ప్రిన్సిపాల్ డా. బి. మురళీకృష్ణ , డైరెక్టర్స్ డా. ఎ. చంద్రశేఖర్, ఎస్. విశ్వ ప్రసాద్ , ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. షరీఫ్ , బేసిక్ సైన్స్ విభాగాదిపతి పట్నాయక్ , సంగీతా మిశ్రా, అధ్యాపకులు, ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ మరిడిమాంబ మొదటి వార్షికోత్సవం

## తల్లిని దర్శించుకున్న సిరమ్మ



**భీమునిపట్నం, జూన్ 05 నేటి మనదేశమ్ :** భీమిలి జోన్ జీవీఎంసీ 2వ వార్డు స్థానిక కర్రి నమ్మి వానిపేటలో కొలువై ఉన్న శ్రీ మరిడిమాంబ తల్లి మొదటి వార్షికోత్సవం శుక్రవారం అత్యంత భక్తి శ్రద్ధల నడుమ వైభవంగా జరిగింది. వైసీపీ నాయకులు నమ్మి మాధవరావు ఆహ్వానం మేరకు ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్, వైయస్సార్సీపి జిల్లా అధ్యక్షులు మరియు భీమిలి నియోజకవర్గం యసమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) కుమార్తె, చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ అమ్మవారిని దర్శించు కున్నారు. గ్రామస్తులు, భక్తుల కోలాహలం మధ్య ఆలయానికి చేరుకున్న వీరు ప్రత్యేక పూజలు నిర్వ హించి మొక్కులు చెల్లించు కున్నారు. శ్రీ మరిడి మాంబ తల్లి గ్రామ దేవత పండుగను కళ్లారా వీక్షించేందుకు చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు భారీ సంఖ్యలో తరలి వచ్చారు. భక్తులకు ఎటు వంటి ఇబ్బందులు కలగ కుండా గ్రామ పెద్దలు, ఉత్సవ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. అనంతరం ఉత్సవ కమిటీ వారు ఏర్పాటుచేసిన అన్నా ప్రసాదం కార్యక్రమంలో పాల్గొని అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అక్కరమాని రాము నాయుడు, జీవీఎంసీ 2వ వార్డ్ అధ్యక్షులు చిల్ల భాస్కర్ రెడ్డి,రాష్ట్ర ప్రచార కార్యదర్శి జీరు వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు ఎస్ కరుణాకర్ రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి బింగి హరికిరణ్ రెడ్డి, నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు డబ్బీరు ప్రశాంతి పట్నాయక్, బూత్ అధ్యక్షుడు ఎస్ వంశీ, పీతల వెంకట అప్పారావు, నమ్మి శ్రీరామ్,నమ్మి సింహాచలం లతో పాటు చిన్న శీను సోల్జర్స్ ఉపాధ్యక్షులు తోటవాసు, చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు, పాల్గొన్నారు

# జల హారతి పనుల్లో జాప్యం తగదు

## డీఎల్‌డీవో హేమసుందరరావు



**రాజాం, జూన్ 05 నేటి మనదేశమ్ :** మండలంలో చేపడుతున్న జలధార జల హారతి పనుల్లో తీవ్ర జాప్యం జరుగు తోందని.. ఇది తగదని డీఎల్‌డీవో హేమసుందరరావు హెచ్చరించారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. చెరువులు, పిల్ల కాలువల పనులు 209 మంజూరైతే.. ఇంతవరకు 131 పనులు ప్రారంభం కాగా, వాటిలో 35 పనులు పూర్తి కాగా, 96 పనులు మాత్రమే చేస్తు న్నారని.. మిగిలిన పనుల్లో ఎందుకు జాప్యం చేస్తున్నారని డీఎల్ డీవో ప్రశ్నించారు. పనులు సకాంలో పూర్తిచేస్తే ఇంకా అవసరమైన పనులకు అనుమతులు తెచ్చుకోవడానికి అవ కాశం ఉంటుందన్నారు. ఒక్కొక్కరి పరిధిలో ఎన్ని పంచాయతీలు ఉన్నాయి.. ఎన్ని పనులు పూర్తిచేశారు.. మిగిలిన పనులు చేయక పోవడానికి కారణం ఏమిటని ఇంజ నీరింగ్ అసిస్టెంట్లను ఆయన ప్రశ్నించారు. మంజూరు కాని పనులు ఉంటే న దృష్టికి తీసుకువస్తే కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి.. పనులు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆనందరావు, డిప్యూటీ ఎంపీడీవో వి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

**పలాస, జూన్ 05 (నేటి మనదేశమ్) :** పర్యావరణ పరిరక్షణను అందరూ బాధ్యతగా తీసుకోవాలని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. శుక్రవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పలాసలో పార్టీ కార్యాలయం నుంచి బైక్ ర్యాలీ నిర్వహించారు. పలాస ముత్యాలమ్మ కోనేరు వద్ద మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో మొక్కలు కీలక పాత్ర పోషిస్తాయని గుర్తు చేశారు. పర్యావరణాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు.? ఈ కార్యక్రమంలో కమిషనర్ ఈ.శ్రీనివాసులు, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ విటల్, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఎం. శ్రీనివాసరావు, తెదేపా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# రాజకీయాల్లో సంస్కారం, హుందాతనం పాటించాలి

## – మాజీ మంత్రి పేర్ని నానికి కూటమి నేతల హితవు



**గన్నవరం, జూన్ 5 (నేటి మనదేశమ్ ప్రతినిధి) :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కృష్ణా జిల్లా అధ్యక్షుడు పేర్ని నాని తనపై చేస్తున్న వ్యాఖ్యలను ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తీవ్రంగా ఖండించారు. శుక్రవారం విజయవాడలోని ఆయన కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ మచిలీపట్నంలో బూత్ లెవల్ ఏజెంట్లకు (బీఎల్ఏ) శిక్షణ ఇచ్చేందుకు నిర్వహించిన ఎస్ఐఆర్ సమావేశాలను వ్యక్తిగత విమర్శలకు వేదికగా మార్చడం దురదృష్టకరమని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వం చేసే తప్పులను ఎత్తిచూపడం, పార్టీని బలోపేతం చేయడం, కార్యకర్తలకు శిక్షణ ఇవ్వడం జిల్లా అధ్యక్షుడి బాధ్యత అని, అలాంటి వేదికలపై తన గురించి అసత్య ప్రచారం చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. బీఎల్ఏలకు శిక్షణ ఇవ్వాల్సిన సమావేశాల్లో వ్యక్తిగత విమర్శలు చేయడం వల్ల కార్యకర్తలకు ఎలాంటి ప్రయోజనం అని వ్యాఖ్యానించారు. పేర్ని నాని తన రాజకీయ వైఖరిని తరచూ మార్చుకుంటూ ఉంటారని యార్లగడ్డ విమర్శించారు. గతంలో ప్రధాని నరేంద్ర మోదీ, చంద్రబాబు నాయుడు, నారా లోకేష్‌లపై తీవ్ర విమర్శలు చేసి, తరువాత వారినే పొగిడిన సందర్భాలు ఉన్నాయని గుర్తు చేశారు. పవన్ కళ్యాణ్‌పై కూడా అనవసర విమర్శలు చేయడం సరికాదన్నారు. తాను దివాళా తీశానంటూ పేర్ని నాని చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ, ఎనిమిదేళ్ల క్రితం పేర్ని నానికే తాను అప్పు ఇచ్చానని యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. ఆ డబ్బులు ఎప్పుడు తిరిగి ఇస్తారో ప్రజల ముందే చెప్పాలని డిమాండ్ చేశారు. డబ్బుల పెట్టెల ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని, తాను ఎవరి వద్ద నుంచి చందాలు తీసుకోలేదని స్పష్టం చేశారు. ఆ విషయంపై నిజాలు తెలుసుకోవాలంటే జగన్ మోహన్ రెడ్డినే అడగాలని సూచించారు. అభివృద్ధి అంశాలపై బహిరంగ చర్చకు తాను సిద్ధమని, పేర్ని నాని మంత్రిగా ఉన్న సమయంలో గన్నవరం నియోజకవర్గానికి అదనంగా ఏమి చేశారో చెప్పాలని సవాల్ విసిరారు. తాను కేడీసీసీ బ్యాంకు చైర్మన్‌గా ఉన్నప్పుడు బ్యాంకును రూ.115 కోట్ల లాభాల్లోకి తీసుకువచ్చానని, 'రైతు నేస్తం' వంటి పథకాలను అమలు చేశానని గుర్తు చేశారు. గన్నవరంలో తాను ఎలాంటి మట్టి దందా చేయలేదని, రైతులు, పేదలకు ఉచితంగా మట్టి అందించానని స్పష్టం చేశారు. గతంలో పేర్ని నానికి మంత్రి పదవి వచ్చిన సమయంలో విజయసాయి రెడ్డి ఫోన్ కోసం తన భవనంలోనే రాత్రి 11:30 గంటల వరకు వేచి చూసిన విషయాన్ని యార్లగడ్డ గుర్తు చేశారు. కొడాలి నాని ద్వారానే తమకు పరిచయం ఏర్పడిందని, గత అనుబంధాలను మరిచి ఇప్పుడు వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదన్నారు. అలాగే వంగవీటి రాధాకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో టికెట్ ఇవ్వాలని జగన్ మోహన్ రెడ్డి సమక్షంలో తానే గట్టిగా వాదించానని, ఈ విషయాన్ని వంగవీటి రాధానే ధ్రువీకరించగలరని చెప్పారు. రాధాకు స్నేహితుడినని చెప్పుకునే పేర్ని నాని ఆ సమయంలో ఎందుకు మద్దతు ఇవ్వలేదని ప్రశ్నించారు. వైఎస్సీపీ ప్రభుత్వం నమోదు చేసిన అక్రమ కేసుల కారణంగా గత 19 నెలలుగా అమెరికా వెళ్లలేకపోయానని, ప్రస్తుతం కోర్టు అనుమతితో వ్యక్తిగత పనుల నిమిత్తం పది రోజుల పాటు అమెరికా పర్యటనకు వెళ్తున్నట్లు తెలిపారు. తాను లేని సమయంలో అసత్య ప్రచారాలు చేయవద్దని, తిరిగి వచ్చిన తర్వాత ఏ అంశంపైనైనా, ఏ వేదికలోనైనా బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. రాజకీయాల్లో వరుస పదజాలానికి తావు ఉండకూడదని, "లంబు, జంబు, చెంబు" వంటి పదజాలాన్ని ఉపయోగించడం మానుకుని ప్రజా సమస్యలు, అభివృద్ధి అంశాలపై పార్లమెంటరీ భాషలో చర్చించాలని పేర్ని నానికి సూచించారు. గన్నవరం నియోజకవర్గంలో 13 నెలల పాటు పాదయాత్ర చేసి ప్రతి గ్రామం, ప్రతి గడపకు వెళ్లానని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారమే తన లక్ష్యమని యార్లగడ్డ వెంకట్రావు పేర్కొన్నారు. కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వీరంకి వెంకట గురుమూర్తి మాట్లాడుతూ కృష్ణా జిల్లా అనేక మంది మహానుభావులు జన్మించిన గడ్డ అని, పుచ్చలపల్లి సుందరయ్య, నందమూరి తారక రామారావు వంటి ఎంతో మంది మహనీయులు ఈ జిల్లాకు, రాష్ట్రానికి గౌరవం తీసుకొచ్చారని అన్నారు. అలాంటి చరిత్ర కలిగిన జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తున్న పేర్ని నాని హుందాతనం మరిచి అనుచిత భాషలో మాట్లాడటం బాధాకరమని విమర్శించారు. రాజకీయాల్లోకి వచ్చే యువతకు ఇలాంటి వ్యాఖ్యల ద్వారా ఎలాంటి సందేశం ఇస్తున్నారో ఆలోచించుకోవాలని హితవు పలికారు. గుడివాడ, గన్నవరం నియోజకవర్గాల గురించి మాట్లాడే నైతిక హక్కు పేర్ని నానికి లేదని అన్నారు. గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు చేసిన వ్యాఖ్యలకు రాజకీయంగా సమాధానం చెప్పకుండా వ్యక్తిగత విమర్శలకు దిగడం పేర్ని నాని స్థాయిని తెలియజేస్తోందని విమర్శించారు. డీసీసీ నియామకాల విషయంలో కూడా ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ప్రస్తుత ప్రభుత్వం 16,347 ఉపాధ్యాయ పోస్టులను పారదర్శకంగా భర్తీ చేసిందని తెలిపారు. గన్నవరం నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి చలమలశెట్టి రమేష్ మాట్లాడుతూ పేర్ని నాని వ్యాఖ్యలు రాజకీయ హుందాతనానికి విరుద్ధంగా ఉన్నాయని అన్నారు. అభివృద్ధి, సంక్షేమం, ప్రజా సమస్యలపై చర్చించకుండా వ్యక్తిగత విమర్శలకు దిగడం సరైన రాజకీయ విధానం కాదన్నారు. గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ప్రజల మధ్య ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని, అలాంటి నాయకుడిపై ఆధారరహిత ఆరోపణలు చేయడం సరికాదని పేర్కొన్నారు. విమర్శలు చేయాలంటే అభివృద్ధి, పాలన, ప్రజా సమస్యలపై చేయాలని, వ్యక్తిగత విమర్శలు, పరుష పదజాలం మానుకుని హుందాగా రాజకీయాలు చేయాలని పేర్ని నానికి సూచించారు.

## రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం.. నిత్యం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు


### నిబంధనలు ఉల్లంఘించిన వాహనాలపై కేసులు నమోదు.



**మచిలీపట్నం జూన్ 5 (నేటి మనదేశమ్ ప్రతినిధి) :** కృష్ణా జిల్లాలో తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు, పెరుగుతున్న దొంగతనాల నేపథ్యంలో పోలీసులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారని చిలకలపూడి సబ్ ఇన్‌స్పెక్టర్ సిహెచ్ పద్మ తెలిపారు. జిల్లా విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు శుక్రవారం సాయంత్రం నగరంలోని బైపాస్ రోడ్డు సర్కిల్ వద్ద విస్తృత స్థాయిలో వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ద్విచక్ర వాహనాలను ఆపి వాహనాలకు సంబంధించిన పత్రాలు, రిజిస్ట్రేషన్ వివరాలు, బీమా, డ్రైవింగ్ లైసెన్స్ తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. రికార్డులు సక్రమంగా లేని వాహనాలపై కేసులు నమోదు చేసి, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకున్నారు. తనిఖీల సందర్భంగా ఎస్ఐ సిహెచ్ పద్మ మాట్లాడుతూ, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రతిరోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలతో పాటు పలు ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించడం, ప్రజల ప్రాణాలను కాపాడడం, దొంగతనాలు ఇతర నేరాలను అరికట్టడం ప్రధాన లక్ష్యంగా పోలీసులు పనిచేస్తున్నారని తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, అవసరమైన పత్రాలను వెంట ఉంచుకోవాలని సూచించారు. ప్రజల సహకారంతోనే శాంతిభద్రతలను మరింత బలోపేతం చేయగలమని పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో సబ్ ఇన్‌స్పెక్టర్ చంటి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలో నెట్ జీరో హెల్తీ క్యాంపస్.

### కార్యక్రమాన్ని ప్రారంభించిన సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్ లావణ్య వేణి.



**మచిలీపట్నం జూన్ 5 (నేటి మనదేశమ్ ప్రతినిధి) :** కృష్ణా జిల్లా గన్నవరం నియోజకవర్గంలోని గొల్లనపల్లి సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలో సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్ శ్రీమతి లావణ్య వేణి, నేడు "నెట్ జీరో హెల్తీ క్యాంపస్" కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె వసతి గృహ ప్రాంగణంలో చేపడుతున్న పనులను పరిశీలించి, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆ ర్ఈజీఎస్) సిబ్బంది, హార్ట్‌ఫుల్‌నెస్ బృంద సభ్యులతో కార్యక్రమ అమలుపై సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు ఇతర విద్యాసంస్థలను పర్యావరణహిత ప్రాంగణాలుగా తీర్చిదిద్దేందుకు "నెట్ జీరో హెల్తీ క్యాంపస్" కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 1,047 విద్యాసంస్థలను ఈ కార్యక్రమం కింద గుర్తించగా, కృష్ణా జిల్లాలో 19 విద్యాసంస్థలు ఎంపికైనట్లు పేర్కొన్నారు. గొల్లనపల్లి వసతి గృహాన్ని ఆదర్శ నమూనాగా అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొంటూ, "అనంత ఆరణ్య" (అల్ట్రా హైడెన్సిటీ ప్లాంటేషన్) విధానంలో సుమారు 0.25 ఎకరాల విస్తీర్ణంలో 1,650కు పైగా మొక్కలను నాటుతున్నట్లు తెలిపారు. మొక్కల పెంపకం, సంరక్షణ మరియు పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని, సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టి మొక్కల మనుగడను నిర్ధారించాలని ఆదేశించారు. నెట్ జీరో హెల్తీ క్యాంపస్ కార్యక్రమంలో భాగంగా సౌర విద్యుత్ వ్యవస్థల ఏర్పాటు, కంపోస్టింగ్ యూనిట్ల స్థాపన, వర్షపు నీటి సంరక్షణ గుంతల నిర్మాణం, అనంత అరణ్య నమూనాలో అధిక సాంద్రతతో మొక్కల పెంపకం వంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. ఈ చర్యల ద్వారా కార్బన్ ఉద్గారాలను తగ్గించడంతో పాటు పచ్చదనం పెంపొందించడం, జీవ వైవిధ్యాన్ని పరిరక్షించడం సుస్థిర అభివృద్ధి లక్ష్యాల (ఎస్ డి జి ఎస్) సాధనకు దోహదపడుతుందని తెలిపారు. భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన, పచ్చని మరియు పర్యావరణహిత విద్యా వాతావరణాన్ని అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని లావణ్య వేణి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ షేక్ షాహిద్ బాబు, పాఠశాల ప్రిన్సిపాల్ కె. జగదీశ్వరరావు, ఏఎస్‌డబ్ల్యూఓ, హెచ్‌డబ్ల్యూఓ, ఇతర సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు, పాఠశాల సిబ్బంది, ఎంజీఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది మరియు హార్ట్‌ఫుల్‌నెస్ బృంద సభ్యులు పాల్గొన్నారు.

## నూజివీడులో ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు



**నూజివీడు జూన్ 5 (నేటి మనదేశమ్ ప్రతినిధి) :** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని, భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు "అమ్మ కోసం ఒక మొక్క" కార్యక్రమంలో భాగంగా నూజివీడు మండలం బత్తులవారి గూడెంలో నగరవనంలో మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు చిగురుపాటి కుమార స్వామి మాట్లాడుతూ, ప్రకృతి మనిషి జీవనానికి మూలాధారమని, చెట్లు భూమికి ఆభరణాలని, ప్రతి ఒక్కరూ తమ తల్లి పేరుతో ఒక మొక్కను నాటి సంరక్షించడం ద్వారా ప్రకృతికి సేవ చేయాలని పిలుపునిచ్చారు.

## డా. వైయస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయంలో రైతు సదస్సు



**తాడేపల్లిగూడెం(ప.గో) జూన్ 5 (నేటి మనదేశమ్ ప్రతినిధి) :** వెంకట్రామన్నగూడెం లోని డా. వైయస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం ప్రాంగణంలో జూన్ 5వ తేదీన "రైతు సదస్సు" జరిగింది. సుస్థిర ఉద్యానవనం, సుభిక్ష ఫలసాయం లక్ష్యంగా ఆధునిక సాగు పద్ధతులు, సాంకేతిక పరిజ్ఞానంపై రైతులకు అవగాహన కల్పించారు. తాడేపల్లిగూడెం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ శ్రీ బొలిశెట్టి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పశ్చిమగోదావరి జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ శ్రీమతి గంటా పద్మశ్రీ, నీటి వినియోగదారుల సంఘాల ప్రతినిధులు గౌరవ అతిథులుగా పాల్గొన్నారు. రైతుల సందేహాలను నివృత్తి చేయడం ఈ సదస్సు ముఖ్య ఉద్దేశ్యం.

## చింతలపూడిలో 'అమ్మ పేరుతో మొక్క' కార్యక్రమం ప్రారంభం



**భీమవరం జూన్ 5 (నేటి మనదేశమ్ ప్రతినిధి) :** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రధాని మోడీ పిలుపు మేరకు, పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం మండలం చినఅమిరం అంగన్వాడి స్కూల్లో 'అమ్మ పేరుతో ఒక మొక్క' కార్యక్రమాన్ని జిల్లా కిషన్ మోర్చా అధ్యక్షులు గాదిరాజు వెంకటసూర్యనారాయణరాజు శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ కిషన్ మోర్చా కృష్ణంరాజు, శ్రీనివాసరాజు, బూస్ బెనర్జీ, కృష్ణ, కిసాన్ మోర్చా మీడియా కన్వీనర్ నారిన పుండరీకాక్షుడు పాల్గొన్నారు. అందరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు కృషి చేశారు.

## తణుకులో వ్యర్థాల నిర్వహణ ప్లాంట్ నిర్మాణానికి శంకుస్థాపన



**తణుకు జూన్ 5 (నేటి మనదేశమ్ ప్రతినిధి) :** తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ పశ్చిమ గోదావరి జిల్లా తణుకు పురపాలక సంఘం పరిధిలో రూ.5 కోట్లతో నిర్మించతలపెట్టిన తడి, పొడి వ్యర్థాల నిర్వహణ ప్లాంట్ నిర్మాణానికి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలు సహకరిస్తే త్వరలో తణుకు నగరం క్లీన్‌గా మారుతుందని తెలిపారు. తణుకు పురపాలక సంఘం పరిధిలో రోజుకు 50 టన్నుల చెత్త ఉత్పత్తి అవుతుందని, ఇది గత కొన్నేళ్లుగా డంపింగ్ యార్డులో పేరుకుపోతోందని ఆయన పేర్కొన్నారు.

## ఏలూరు జిల్లాలో పోగొట్టుకున్న ఫోన్లు ఇంటికెళ్లి అందజేత



**కైకలూరు జూన్ 5 (నేటి మనదేశమ్ ప్రతినిధి) :** ఏలూరు జిల్లాలో పోలీసులు శుక్రవారం పోగొట్టుకున్న 322 సెల్ ఫోన్లను వాటి యజమానులకు వారి ఇళ్ల వద్దకే వెళ్లి అందజేశారు. ఏలూరు, నూజివీడు, జంగారెడ్డిగూడెం, పోలవరం సబ్ డివిజన్లలోని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఈ ఫోన్లు పోగొట్టుకున్నట్లు గుర్తించి, బాధితుల వద్దకు నేరుగా వెళ్లి వాటిని అప్పగించారు. ఫోన్లు తిరిగి పొందిన బాధితులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## డిగ్రీ కళాశాలలో వాకర్ ట్రాక్ ప్రారంభం



**నరసన్నపేట జూన్ 5 (నేటి మనదేశమ్ ప్రతినిధి) :** నరసన్నపేట మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వాకర్ ట్రాక్ ను రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి బగ్గు అర్చన లాంచనంగా ప్రారంభించారు. శుక్రవారం స్థానిక వాకర్ ను ప్రారంభించిన ఆమె మాట్లాడుతూ 200 మీటర్ల చుట్టుకొలతతో ఎనిమిది లక్షల రూపాయలతో దీనిని ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. వై. యం. సి. ఏ జిల్లా కార్యదర్శి గొంతు చిట్టిబాబు మాట్లాడుతూ కల సహకారం అయిందన్నారు.

## మహిళా రక్షణ, సామాజిక అంశాలపై అవగాహన సదస్సు



**రాయచోటి జూన్ 5 (నేటి మనదేశమ్ ప్రతినిధి) :** రాయచోటిలోని మెప్మా కార్యాలయంలో శుక్రవారం మహిళలకు చట్టాలు, రక్షణ యాప్‌లపై ప్రత్యేక అవగాహన సదస్సు జరిగింది. మహిళా పోలీస్ స్టేషన్ సిఐ, రాయచోటి టౌన్ ఎస్ఐ ఈ కార్యక్రమంలో పాల్గొని, మహిళల రక్షణ కోసం రూపొందించిన 'శక్తి యాప్' ఉపయోగాలు, మహిళల పట్ల జరుగుతున్న నేరాల నివారణ, పోక్సో (గూజూగూ) చట్టాలపై అవగాహన కల్పించారు. అత్యవసర సమయాల్లో సంప్రదించాల్సిన హెల్ప్‌లైన్ నంబర్లు 112, 181, 1098, 1930 లపై కూడా వివరించారు.

## బాధిత హోంగార్డులకు చెక్కుల పంపిణీ చేసిన ఎస్పీ



**మదనపల్లి జూన్ 5 (నేటి మనదేశమ్ ప్రతినిధి) :** అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్, అకాల మరణం చెందిన హోంగార్డుల కుటుంబాలకు, విశ్రాంత హోంగార్డుకు శుక్రవారం మదనపల్లి పోలీస్ ప్రధాన కార్యాలయంలో సంక్షేమ చెక్కులు అందజేశారు. మరణించిన ఐదుగురు హోంగార్డుల కుటుంబాలకు సిడబ్ల్యూఎఫ్ నిధుల నుండి రూ. 15 వేలు, రూ. 20 వేల చెక్కులను పంపిణీ చేశారు. ఇటీవల రిటైరైన హోంగార్డు శ్రీనివాసులుకు తోటి సిబ్బంది సేకరించిన ఒకరోజు వేతనం రూ. 2, 23, 650 చెక్కును ఎస్పీ అందజేసి హోంగార్డుల ఉదారతను అభినందించారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత.. ప్రిన్సిపాల్



**రాజమండ్రి జూన్ 5 (నేటి మనదేశమ్ ప్రతినిధి) :** స్థానిక ప్రభుత్వ మహిళా కళాశాలలో అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవాన్ని బోటనీ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ పి. రాఘవ కుమారి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, కాలుష్యం, అడవుల నరికివేత, వాతావరణ మార్పుల ప్రభావాలపై అవగాహన కల్పిస్తూ మొక్కలు నాటడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం అవసరమని పేర్కొన్నారు. అనంతరం అధ్యాపకులు, విద్యార్థులు కలిసి కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు.

Edited, Printed, Published and Owned by K.S. Rangasayi and published from D.No: 1-3/21-16, Kamakotinagar, Vidyadharapuram, Vijayawada-520 012. (A.P.) and
Printed at SKYLINE PRESS, D.No: 1-3/21-16, Kamakotinagar, Vidyadharapuram, Vijayawada-520 012. (A.P.), Associate Editor : K. Neeraja, Ph: 0866-2411299. E-mail: netimanadesam.vja@gmail.com